జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 2 ఆగస్టు 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక

- ఉపరాష్ట్రపతి పదవిని భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల
- పదవి ఖాళీ అయితే వెంటనే భర్తీ చేయాలన్న నిబంధన ఉండటంతో ఉపరాష్ట్రపతి రాజీనామా అధికారికంగా ఆమోదం పొందిన వెంటనే సన్నాహాలు
- లోక్ సభ, రాజ్యసభల్లో సభ్యులంతా ఓటు హక్కు కలిగి ఉంటారు
- రాష్ట్రపతి ఎన్నికల్లో అయితే ఎమ్మెల్యేలు కూడా ఓటర్లుగా కూడా ఉంటారు.

## చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ..
# నిలబెట్టడమే కష్టం

- ఆటోలో ప్రయాణించి.. ఔరా అనిపించి
- పింఛన్ల పంపిణీ అనంతరం ఆటోలో ప్రజావేదిక వద్దకు
- మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్
- కడప స్టీల్‌ప్లాంట్ లో 2029 నాటికి ఉత్పత్తి ప్రారంభం
- మహిళను బూతులు తిడితే మందలించాల్సిన జగన్ ఇంకా తిట్టమని ప్రోత్సహిస్తున్నాడు
- జమ్మలమడుగు ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**జమ్మలమడుగు**

ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లుగానే మారిపోయాడు. ఔరా అనిపించేలా ఆటోలో ప్రయాణించి అందరినీ ఆశ్చర్య పరిచారు. శుక్రవారం కడప జిల్లా జమ్మలమడుగు నియోజవర్గం చెరువు ఊరు గ్రామంలో పింఛన్లు పంపిణీ చేశారు. అక్కడి నుంచి ప్రజావేదిక ఏర్పాటు చేసిన జమ్మలమడుగు వరకు ఆయన వాహనంలో కాకుండా అక్కడి నుంచి జగదీష్ కు చెందిన ఆటోలో ప్రజావేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవర్ లూమ్స్ ఉన్నవారికి 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్ ఉన్నవారికి 200 యూనిట్ల మేర విద్యుత్‌ను ఉచితంగా అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈనెల 7వ తేదీన అంతర్జాతీయ చేనేత దినోత్సవం - మిగతా3లో



## జనాలు మీ తోకలు కట్ చేయకుండా చూసుకోండి

- 164 సీట్లు తెచ్చుకుని మంచి పాలన చేయాల్సిన మీరు.. ఇంకా జగన్ నామ జపం చేస్తున్నారు.
- చిట్టినాయుడు దెబ్బకు చంద్రబాబు బుర్ర కూడా పోయింది
- జగన్ వస్తే విపరీతంగా జనం వస్తున్నారని మీరే ప్రచారం చేస్తున్నారు..
- జగన్ విషయాలు మాట్లాడటం, ఆయన్ను తిట్టడం మాత్రమే చేస్తుంది
- చంద్రబాబుకు అంబటి రాంబాబు కౌంటర్

**విజయవాడ**

జగన్‌ను ఆపడం చంద్రబాబు, చిట్టినాయుడు తరం కాదని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. 164 సీట్లు తెచ్చుకుని మంచి పాలన చేయాల్సిన మీరు.. ఇంకా జగన్ నామ జపం చేస్తున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీల సంగతి మరిచిపోయి - మిగతా3లో

## మా దగ్గర ఆటంబాంబు లాంటి ఆధారాలున్నాయి



- ఈసీని విడిచిపెట్టే ప్రసక్తే లేదు..!
- అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఈసీ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టింది
- ఆ విషయాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయి
- లోక్‌సభ లో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ



## రష్యాతో భారత్ చమురు బంధమే..

- తమకు చికాకు తెప్పించే అంశం
- అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో
- 'రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లే ఉక్రెయిన్‌లో మాస్కో యుద్ధ ప్రయత్నాలను నిలబెట్టడానికి సాయపడుతోంది.



## అనిల్ అంబానీకి కొత్త కష్టాలు

- రిలయన్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ
- ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం, ఆగస్టు 5న ఢిల్లీలోని తన ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని సమన్లు
- గత వారం, మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఢిల్లీ నుంచి ముంబై వరకు రిలయన్స్ గ్రూప్‌కు సంబంధించిన దాదాపు 35 ప్రదేశాలపై దాడులు
- ఈ దాడుల సమయంలో, అనేక పత్రాలు, ఆర్థిక లావాదేవీలు, డిజిటల్ రికార్డులు, ఇతర ఆధారాలు స్వాధీనం

## ఎఫ్ 35 విమానాల కొనుగోళ్లకు బ్రేక్

- బ్రిక్స్‌లో భాగమైనందుకు, రష్యా ఆయిల్ కొంటున్నందుకు, తమ వస్తువులపై ఎక్కువ పన్నులు వేస్తున్నందుకు ఇలా అనేక విషయాలను మనసులో పెట్టుకుని ట్రంప్ భారత్‌పై పిడుగులాంటి టారిఫ్‌ను సంధించారు.
- భారత్‌లో పొలిటికల్ దుమారం కూడా చెలరేగింది
- ఈ క్రమంలోనే వాణిజ్య ఒప్పందం గురించి భారత్-అమెరికా మధ్య చర్చలు



## ఏపీలో కక్ష సాధింపు సంస్కృతి తెచ్చిందే జగన్

- చంద్రబాబు సంయమనం వల్లే జగన్ ఇంకా రోడ్లపై తిరుగుతున్నారు
- వైకాపా కక్ష సాధింపు జాబితా పంపుతానని, జగన్ చదువుకోవాలని ఎద్దేవా
- ఆయన కేవలం రాష్ట్రం మంచి కోసమే ఆలోచిస్తున్నారు. జగన్ రాకముందు రాష్ట్రంలో కక్షసాధింపులు లేవు.



## గుంటూరు జిల్లా అభివృద్ధిపై కేంద్రమంత్రి పెమ్మసాని స్పెషల్ ఫోకస్

- రూ.40 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన
- రాఘవేంద్రప్రసాద్, కల్యాణి దంపతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం రూ.4 కోట్లు విరాళం ఇవ్వడం అభినందనీయం
- దాతల విరాళంలోని రూ.40 లక్షలతో బీసీల కమ్యూనిటీ భవన నిర్మానానికి శంకుస్థాపన
- ఎనిమిది నెలల్లో నంది వెలుగు బ్రిడ్జి పూర్తి చేస్తాం



**గుంటూరు**

గుంటూరు జిల్లా అభివృద్ధిపై కేంద్రమంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇవాళ(శుక్రవారం) పొన్నూరు మండలం మామిళ్ళపల్లిలో రూ.40 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ధూలిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మీడియాతో మాట్లాడారు. రాఘవేంద్రప్రసాద్, కల్యాణి దంపతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం రూ.4 కోట్లు విరాళం ఇవ్వడం అభినందనీయమని ప్రశంసించారు. దాతల విరాళంలోని రూ.40 లక్షలతో బీసీల కమ్యూనిటీ భవన నిర్మానానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. బీసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఈ భవన నిర్మాణ శంకుస్థాపన చేపట్టిందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. అంతకు ముందు.. గుంటూరు నగరాభివృద్ధిపై నగర కార్పొరేషన్ లో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. గుంటూరు నగరంలోని సమస్యలపై - మిగతా3లో

# లిక్కర్ స్కాంలో రోజుకో పిట్ట కథ

- 'కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే ఘోరంగా విఫలమైంది
- ప్రజల తిరస్కరణకు గురైన కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతుంది
- లిక్కర్ స్కాం పేరుతో ప్రజల దృష్టిని మరల్చాలని భావిస్తుంది
- అడ్డగోలుగా కేసులు పెడుతున్నారు.
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల



**విజయవాడ**

ఏపీలో లిక్కర్ స్కాంలో కూటమి నేతలు రోజుకో పిట్ట కథ చెబుతున్నారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి. ప్రజల దృష్టిని మరల్చడానికి లిక్కర్ స్కాంను తెర మీదకు తెచ్చారని వ్యాఖ్యలు చేశారు. పెద్ద పెద్ద లిక్కర్ బ్రాండ్లు తీసుకువస్తే లిక్కర్ రెవెన్యూ పెరగాలి కదా? అని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. 'కూటమి ప్రభుత్వం - మిగతా3లో

# సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక



**న్యూఢిల్లీ :** ఉపరాష్ట్రపతి పదవిని భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. పదవి ఖాళీ అయితే వెంటనే భర్తీ చేయాలన్న నిబంధన ఉండటంతో ఉపరాష్ట్రపతి రాజీనామా అధికారికంగా ఆమోదం పొందిన వెంటనే సన్నాహాలు ప్రారంభించింది. ఓటర్ల జాబితాను రెడీచేసింది. లోక్ సభ, రాజ్యసభల్లో సభ్యులంతా ఓటు హక్కు కలిగి ఉంటారు. రాష్ట్రపతి ఎన్నికల్లో అయితే ఎమ్మెల్యేలు కూడా ఓటర్లుగా కూడా ఉంటారు.కానీ ఉపరాష్ట్రపతి పదవికి మాత్రం పార్లమెంట్ సభ్యులు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకుంటారు. ఏడో తేదీ నుంచి నామిషన్లు ప్రారంభమవుతాయి. 21వ తేదీ వరకూ నామినేషన్లు స్వీకరిస్తారు. పోలింగ్ అవసరం అయితే వచ్చే నెల తొమ్మిదో తేదీన నిర్వహిస్తారు. అదే రోజు కౌంటింగ్ నిర్వహిస్తారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎవరు అన్నదానిపై అధికార ఎన్డీఏలో ఇంకా క్లారిటీ లేదు. బీహార్ సీఎం నితీష్ కుమార్ తో సహా చాలా మంది పేర్లు ప్రచారంలోకి వస్తున్నాయి. నామినేషన్లకు చివరి తేదీ ఆగస్టు 21వ తేదీ కాబట్టి.. చివరి వరకూ నిర్ణయం తీసుకునే అవకాశం ఉండదని భావిస్తున్నారు. నామినేషన్ల గడువుకు రెండు రోజుల ముందు బీజేపీ హైకమాండ్ పేరును ఖరారు చేసే అవకాశం ఉంది. ఎవరూ ఊహించని అభ్యర్థులను రంగంలోకి తీసుకు వచ్చే చాన్సులు ఉన్నాయి. బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఉపరాష్ట్రపతిని ఎంపిక చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. మిత్రపక్షాలకు ఇచ్చే అవకాశం లేదని.. బీజేపీ నుంచి మాత్రమే ఉపరాష్ట్రపతి ఉంటారని బీజేపీ వర్గాలు భావిస్తున్నాయి. మరో వైపు ఇండియా కూటమి అభ్యర్థిని నిలబెట్టకపోతే ఏకగ్రీవం అవుతుంది. పోటీకి అభ్యర్థిని పెట్టాలని ఇండియా కూటమి భావిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే ఓటింగ్ ఖాయం. ఓటింగ్ జరగాల్సి వస్తే సెప్టెంబర్ 9న నిర్వహిస్తారు. కౌంటింగ్ కూడా అదే రోజు జరుగుతుంది. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ సభలకు ఎన్నికైన, నామినేటెడ్ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటుంది. ఎన్నిక ఒకే బదిలీ ఓటు ద్వారా జరుగుతుంది. గెలుపొందడానికి అభ్యర్థికి సభలోని మొత్తం ఓట్లలో సగం కంటే ఎక్కువ అంటే సాధారణ మెజారిటీ అవసరం. అభ్యర్థి నామినేషన్‌ను దాఖలు చేయడానికి కనీసం 20 మంది ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ప్రతిపాదకులుగా, 20 మంది బలపరిచేవారిగా సంతకం చేయాలి. ఉపరాష్ట్రపతి పదవీకాలం 5 సంవత్సరాలు. 2025 జులై 21న ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ ఆరోగ్య కారణాలతో రాజీనామా చేశారు. దీంతో కొత్త ఉపరాష్ట్రపతి ఎన్నిక కోసం ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ప్రస్తుతం జరిగేది ఉపఎన్నిక కాదు. అందుకే ఎన్నికయ్యే వారు ఐదేళ్లు పదవిలో ఉంటారు. ఉపరాష్ట్రపతి రాజ్యసభ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు . రాష్ట్రపతి పదవి ఖాళీ అయినప్పుడు తాత్కాలిక రాష్ట్రపతిగా విధులు నిర్వహిస్తారు .

# బయటపడుతున్న ధర్మస్థలి పాపాలు



**బెంగళూరు :** ఒక్కడు. ఎస్ ఒకే ఒక్కడు. పాపభీతితో నోరువిప్పాడు. ప్రాణభయంతోనే ఆ పనిచేశానంటున్నాడు. లెక్కలేనన్ని శవాలను అతనే పూడ్చేశాడు. అనాథశవాలు కాదు. రాబందుల్లాంటి మనుషులు రాక్షసంగా పీక్కుతిన్న శవాలు. స్కూలుకెళ్లే పిల్లలు, ఒంటరి మహిళలు, నోరెత్తలేని పేదలు.. ఇలా వందలమంది శవాలు. ఒంటిమీద నూలుపోగులేని మృతదేహాలు. ధర్మస్థల మట్టిలో వాటి అవశేషాలకోసం అన్వేషణ మొదలైంది. నా చేతులతోనే వందలశవాలను ధర్మస్థలలో చాలాచోట్ల పూడ్చేశానంటూ వాంగ్మూలమిచ్చాడో వ్యక్తి. 1995 నుంచి 2014 డిసెంబరు వరకూ ధర్మస్థలలోని దేవాలయంలో పనిచేసిన ఒకప్పటి పారిశుధ్య కార్మికుడి వాంగ్మూలం ఇప్పుడు కర్నాటకని షేక్‌చేస్తోంది. సంచలనం కోసం చెప్పలేదతను. ఆధారాలు చూపిస్తానంటున్నాడు. ఎవరు చేశారో చెబుతానంటున్నాడు. ఎవరూ నమ్మరేమోనని తాను పూడ్చిన ఓ శవం ఎముకలను ఫొటోలు తీసి చూపించాడు. తనను ఎవరైనా చంపేసినా నిజం బయటికి రావాలని తనకు తెలిసిందంతా సీల్డ్ కవర్‌లో పెట్టి సుప్రీంకోర్టు న్యాయవాదికి ఇచ్చాడు. లైడిటెక్టర్ పరీక్షకైనా రెడీ అంటున్నాడు. తాను పూడ్చేసిన మృతదేహాల్లో 12నుంచి 15ఏళ్ల అమ్మాయిలతో పాటు మహిళలు, మగవారు కూడా ఉన్నారని ఆనవాళ్లు చెబుతున్నాడు. తీవ్ర గాయాలు, యాసిడ్‌తో కాల్చేసిన మృతదేహాలను అతను పూడ్చేవాడు. లేదంటే చంపేస్తామని పని పురమాయించినవారు బెదిరించే వారు. తమ మాట వినకుంటే కుటుంబాన్ని చంపేస్తామని బెదిరించారంటున్నాడు ఆ సాక్షి.మృతదేహాలు పూడ్చేసి సాక్ష్యాలు లేకుండా చేయడంలో నిందితులకు సహకరించిన ఆ పారిశుధ్య కార్మికుడే ఇప్పుడీ కేసులో కీలక సాక్షి. 2014లో అతని కుటుంబానికి చెందిన ఒక అమ్మాయిని కూడా కొందరు వేధించటంతో కుటుంబంతో సహా రాత్రికిరాత్రి వేరేచోటికి పారిపోయాడు. పాపభీతి వెంటాడిందో ఏమో.. ఆ మృతదేహాలు గుర్తుకొచ్చి నిద్రలేని రాత్రులెన్నో గడిపాడేమో. మౌనంగా ఉండటానికి మనసు ఒప్పుకోవడం లేదంటూ బయటికొచ్చాడు. దిక్కులేని శవాల్లో పూడ్చేసిన ఆ మృతదేహాలకు అంత్యక్రియలు జరిగితే తన అపరాధ భావం కాస్తయినా తగ్గి వారి ఆత్మకు శాంతి కలుగుతుందని భావిస్తున్నాడు. నిందితులెంతో పలుకుబడి ఉన్నవారని, వ్యతిరేకించేవారిని చంపేస్తారని సంచలన స్టేట్మెంట్ ఇస్తున్నాడు. ఈ సంచలనాన్ని బయటపెట్టిన వ్యక్తి వివరాలను రహస్యంగా ఉంచారు. ఇప్పుడంతా అతన్ని భీమా అని పిలుచుకుంటున్నారు. రహస్య ప్రదేశంలో ఉంచి, పేరు, రూపం ఇతర వివరాలు బయటికి రాకుండా చూసుకుం టున్నారు. విచారణ కోసం నలుగురు ఐపీఎస్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది కర్ణాటక ప్రభుత్వం. సిట్ ఐదుగంటలపాటు భీమాను విచారించింది. అతను చెప్పిన 13 ప్రదేశాలలో అధికారయంత్రాంగం తవ్వకాలు మొదలుపెట్టింది. కూలీలు, చిన్న యంత్రాలు, జాగిలాల సాయంతో ధర్మస్థల పరిసరాల్లో మృతదేహాల కోసం తవ్వకాలు ప్రారంభమయ్యాయి. భారీ భద్రత మధ్య నాలుగురోజులుగా తవ్వకాలు కొనసాగుతున్నాయి. మొదట తవ్విన ఐదుచోట్ల ఎలాంటి అవశేషాలు లభించలేదు. కానీ ఆరో ప్రదేశంలో 15 మానవ ఎముకలు, కొన్ని లోదుస్తులు లభ్యమయ్యాయి. అవి ఇద్దరు మహిళలవని ప్రాథమికంగా అంచనావేస్తున్నారు. ఫోరెన్సిక్ పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపించారు

# ఎఫ్ 35 విమానాల కొనుగోళ్లకు బ్రేక్




**న్యూఢిల్లీ :** భారత్‌పై అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పిడుగు వేశారు. పాతిక శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించారు. దీనికి అనేక కారణాలు చెబుతున్నా.. అక్కసుతోనే ఈ టారిఫ్‌లు వేశారన్నది సుస్పష్టం. బ్రిక్స్‌లో భాగమైనందుకు, రష్యా ఆయిల్ కొంటున్నందుకు, తమ వస్తువులపై ఎక్కువ పన్నులు వేస్తున్నందుకు ఇలా అనేక విషయాలను మనసులో పెట్టుకుని ట్రంప్ భారత్‌పై పిడుగులాంటి టారిఫ్‌ను సంధించారు. ఇది ప్యూర్ మైండ్‌గేమ్‌తో తీసుకున్న డెసిషన్. దీంతో భారత్‌లో పొలిటికల్ దుమారం కూడా చెలరేగింది.ఈ క్రమంలోనే వాణిజ్య ఒప్పందం గురించి భారత్-అమెరికా మధ్య చర్చలు జరుగుతున్నాయి. అయితే, ఈలోగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఆగస్టు 7 నుండి ఈ సుంకాలు అమలులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలోనే భారతదేశం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నివేదిక ప్రకారం, అమెరికాకు ఈ-35 యుద్ధ విమానాలను కొనుగోలు చేయడానికి భారత్ నిరాకరించింది. అమెరికన్ ఉత్పత్తుల కొనుగోలును వేగవంతం చేయాలని భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నప్పటికీ, అమెరికా నుండి అదనపు రక్షణ ఉత్పత్తులను కొనుగోలు చేసే అవకాశం లేదని అధికారులను ఉటంకిస్తూ బ్లూమ్‌బెర్గ్ తన కథనంలో పేర్కొంది. బ్లూమ్‌బెర్గ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, ఈ-35 స్టీల్త్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ కొనుగోలుపై ఆసక్తి లేదని భారత్ అమెరికాకు తెలియజేసిందని పేర్కొంది.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 2025లో అమెరికాను సందర్శించారు. వైట్ హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలిశారు. ఈ సందర్భంగా, ట్రంప్ భారతదేశానికి ఈ-35 యుద్ధ విమానాలను విక్రయించడానికి ముందుకొచ్చారు. అయితే దేశీయంగా రక్షణ పరికరాల ఉమ్మడి రూపకల్పన, తయారీపై దృష్టి సారించిన భాగస్వామ్యాలపై భారత ప్రభుత్వం ఎక్కువ ఆసక్తి చూపుతుందని అధికారులు తెలిపారు. దీనిపై భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఇంకా స్పందించలేదు.ఆగస్టు 1 నుండి భారతదేశం నుండి దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం సుంకాన్ని ప్రకటించారు. రష్యా నుండి దిగుమతులకు శిక్షాత్మక చర్యగా భారతదేశంపై జరిమానాను కూడా విధించారు. ఇది 25 శాతం సుంకం నుండి వేరుగా ఉంటుంది. భారతదేశం సుంకాలు చాలా ఎక్కువగా ఉన్నందున అమెరికా భారతదేశంతో సాపేక్షంగా తక్కువ వాణిజ్యం చేసిందని ట్రంప్ భావిస్తున్నారు. భారతదేశంపై డొనాల్డ్ ట్రంప్ సుంకాలు విధించిన తర్వాత, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ పార్లమెంటులో ఒక ప్రకటన చేశారు. సుంకాల ప్రభావాలను అంచనా వేస్తున్నామని, జాతీయ ప్రయోజనాలను పరిరక్షించడానికి, ముందుకు తీసుకెళ్లడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పియూష్ గోయల్ అన్నారు. రైతులు, కార్మికులు, వ్యవస్థాపకులు, ఎగుమతిదారులు, ఓఎంఇలు, పరిశ్రమలోని అన్ని వాటాదారుల రక్షణ, ప్రోత్సాహానికి మోదీ ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యతనిస్తుందని పియూష్ గోయల్ పార్లమెంటులో స్పష్టం చేశారు.

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తప్పుపట్టిన కాంగ్రెస్ ఎంపీలు

**న్యూఢిల్లీ :** భారత్, రష్యా సంబంధాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమర్థించడాన్ని సొంత పార్టీకి చెందిన ఎంపీ శశిథరూర్ తప్పుబట్టారు. రాహుల్ వ్యాఖ్యలతో తాను విభేదిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.వాణిజ్య ఒప్పందాల గురించి మాట్లాడుతూ, భారత్-రష్యా ఆర్థిక వ్యవస్థలు ఇప్పటికే పతనమయ్యాయని, వాటిని మరింత దిగజార్చుకోవద్దని ట్రంప్ వ్యాఖ్యనించారు. భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందంటూ ట్రంప్ వాస్తవం చెప్పారంటూ రాహుల్ గాంధీ సమర్థించారు. రాహుల్ గాంధీ తీరుపై అధికార పక్షం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పుడు సొంత పార్టీ నేతల నుంచి ఆయన విమర్శలు ఎదుర్కొంటున్నారు.ట్రంప్‌ను రాహుల్ గాంధీ సమర్థించడంపై పార్లమెంటు వెలుపల మీడియా ప్రశ్నించగా, థరూర్ కొట్టిపారేశారు. భారత ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందో అందరికీ తెలుసని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో ఎంపీ కార్తి చిదంబరం కూడా రాహుల్ గాంధీ వ్యాఖ్యలతో విభేదించారు. ట్రంప్ సంప్రదాయేతర రాజకీయ నాయకుడంటూ చురకలు అంటించారు.

## అనిల్ అంబానీకి కొత్త కష్టాలు

**ముంబై :** రూ.17,000 కోట్ల బ్యాంకు రుణ మోసం కేసులో రిలయన్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసింది. ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం, ఆగస్టు 5న ఢిల్లీలోని తన ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఇడి ఆయనను ఆదేశించింది. గత వారం, మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఢిల్లీ నుంచి ముంబై వరకు రిలయన్స్ గ్రూప్‌కు సంబంధించిన దాదాపు 35 ప్రదేశాలపై ఇడి దాడులు చేసింది. ఈ దాడుల సమయంలో, అనేక పత్రాలు, ఆర్థిక లావాదేవీలు, డిజిటల్ రికార్డులు, ఇతర ఆధారాలు స్వాధీనం చేసుకున్నాయి.రూ.10,000 కోట్ల నిధుల మళ్లింపునకు సంబంధించి సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా తన దర్యాప్తు నివేదికను ఇడి, ఇతర రెండు కేంద్ర దర్యాప్తు సంస్థలకు సమర్పించింది. రుణ మొత్తాన్ని ఇతర కంపెనీలకు మళ్లించి, మనీలాండరింగ్ పరిధిలోకి వచ్చే నిర్దేశించిన ప్రయోజనం కాకుండా ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించారని అందులో స్పష్టంగా వివరించింది. రిలయన్స్ గ్రూప్‌కు చెందిన అనేక కంపెనీలు యెస్ బ్యాంక్ నుంచి తగిన హామీ లేకుండా పెద్ద మొత్తంలో రుణాలు తీసుకున్నాయని, షెల్ కంపెనీల ద్వారా ఇతర పనులకు డబ్బు ఖర్చు చేశారని కేంద్ర దర్యాప్తు సంస్థ ఆరోపించింది. ఈ కేసులో సీబీఐ గతంలో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసింది, ఆ తర్వాత ఇడి దర్యాప్తు ప్రారంభించింది.66 ఏళ్ల అంబానీని ఏజెన్సీ ఢిల్లీ ప్రధాన కార్యాలయంలో హాజరు కావాలని కోరినట్లు అధికారిక వర్గాలను ఉటంకిస్తూ ఖుఎ నివేదించింది. గత వారం ఇడి అంబానీ వ్యాపార సామ్రాజ్యానికి సంబంధించిన కార్యాలయాల్లో నిర్వహించిన వరుస హై-ప్రొఫైల్ సోదాల తర్వాత ఈ చర్య తీసుకున్నారు. ఆర్థిక అవకతవకలు, వివిధ రిలయన్స్ గ్రూప్ సంస్థలకు పంపిణీ చేసిన రుణాలను పెద్ద ఎత్తున మళ్లించడం వంటి ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తు సంస్థ జులై 24న విస్తృతమైన దాడులు చేసింది. ఇది ముంబైలోని 35 కంటే ఎక్కువ ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని వరుసగా మూడు రోజులుపాటు కొనసాగింది. రిపోర్ట్స్ ప్రకారం, ఈ సోదాలు 50కి పైగా కంపెనీలు, 25 మంది వ్యక్తులకు సంబంధించిన ప్రాంగణాలలో సాగినట్టు తెలుస్తోంది. వీటిలో అనిల్ అంబానీ కార్పొరేట్ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్న అనేక మంది కార్యనిర్వాహకులు ఉన్నారు.2017 -2019 మధ్య యెస్ బ్యాంక్ అంబానీ కంపెనీలకు అక్రమంగా రుణాలను మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా యెస్ బ్యాంక్ అంబానీ కంపెనీలకు పంపిణీ చేసిన సుమారు రూ. 3,000 కోట్లతో ముడిపడి ఉంది. లంచాలు, అక్రమ రుణ ఆమోదాలు జరిగినట్టుదర్యాప్తు సంస్థ అధికారులు గుర్తించారు. ఇక్కడ యెస్ బ్యాంక్ ప్రమోటర్లు రుణాలు మంజూరు చేయడానికి ముందు వారి వేర్వేరు సంస్థల ద్వారా నిధులు పొందారని ఆరోపణలు ఉన్నాయి. ఈ లావాదేవీలలో నకిలీ లేదా ఓల్డ్ డాక్యుమెంట్స్ ఉన్నాయా, వాటిలో సందేహాస్పద క్రెడిట్ ఆమోదం మెమోలు ఉన్నాయా అని ఇడి ఇప్పుడు పరిశీలిస్తోంది. కొన్ని పెట్టుబడులు బేసిక్ రెస్పాన్సిబులిటీ లేకుండా లేదా బ్యాంకు అంతర్గత క్రెడిట్ విధానాలకు కట్టుబడి ఉండకుండా జరిగినట్టు అధికారులు ఆరోపిస్తున్నారు, ఇది వ్యవస్థాగత ఉల్లంఘనలకు పాల్పడటమేనని భావిస్తున్నారు. గ్రూప్‌లోని రెండు లిస్టెడ్ సంస్థలు, రిలయన్స్ పవర్ ,రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇడి చర్యలను అంగీకరిస్తూ ప్రకటనలు జారీ చేశాయి. కొనసాగుతున్న దర్యాప్తు వారి కార్యకలాపాలు, ఆర్థిక వ్యవహారాలపు, వాటాదారులపై "ఎటువంటి ప్రభావం చూపలేదని" నొక్కి చెప్పాయి. రిలయన్స్ కమ్యూనికేషన్స్ రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ దశాబ్ద కాలం నాటి గత లావాదేవీలపై మీడియా రిపోర్ట్‌లపై మాత్రం కంపెనీలు స్పందించలేదు.కేసు లోతుల్లోకి వెళ్తున్న కొద్దీ, దారి మళ్లించిన నిధులు, మళ్లించడానికి ఉపయోగించిన షెల్ కంపెనీల పాత్ర దేశంలో కార్పొరేట్ పాలన, బ్యాంకింగ్ పారదర్శకతపై అనేక అనుమానాలు కలుగుతున్నాయి.

## రష్యాతో భారత్ చమురు బంధమే..

**న్యూ ఢిల్లీ :** రష్యాతో భారత్ చమురు బంధమే.. న్యూఢిల్లీతో చర్చల్లో తమకు చికాకు తెప్పించే అంశమని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో అన్నారు. .. 'రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లే ఉక్రెయిన్‌లో మాస్కో యుద్ధ ప్రయత్నాలను నిలబెట్టడానికి సాయపడుతోంది. భారత్ కొంటున్న చమురుతోనే పుతిన్.. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని కొనసాగిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇదే మతను ఇబ్బందిపెట్టే అంశమని స్పష్టం చేశారు.ఫాక్స్ రేడియోకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మార్కో రూబియో మాట్లాడుతూభారత్‌కు భారీగా ఇంధన అవసరాలున్నాయి. అన్ని దేశాల్లాగే ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు చమురు, బొగ్గు, గ్యాస్ కొనగలిగే శక్తి భారత్‌కు ఉంది. అయితే, రష్యాపై పలు దేశాల ఆంక్షల వల్ల అక్కడ భారత్‌కు చమురు చౌకగా లభిస్తోంది. దీంతో న్యూఢిల్లీ తమ అవసరాల దృష్ట్యా రష్యా నుంచి చమురును తక్కువ ధరకు కొనుగోలు చేస్తోంది. దురదృష్టవశాత్తూ భారత్ చమురు కొనుగోలు వల్లే రష్యాకు నిధులు సమకూరుతున్నాయి. వాటిని మాస్కో.. ఉక్రెయిన్‌లో యుద్ధం కోసం వాడుకుంటోంది. ఇదే భారత్‌తో చర్చల్లో అమెరికాకు చికాకు తెప్పించే అంశం. ప్రపంచ వాణిజ్యంలో భారత్ వాటాదారు. వ్యూహాత్మక భాగస్వామి. అన్ని అంశాల్లో మాదిరిగా విదేశాంగ విధానంలోని ప్రతి విషయంలోనూ 100 శాతం సమయాన్ని కేటాయించడం సాధ్యంకాదు. అని అన్నారు.

## మా దగ్గర ఆటంబాంబు లాంటి ఆధారాలున్నాయి



భారత ఎన్నికల సంఘంపై లోక్‌సభ లో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి విరుచుకుపడ్డారు. బీజేపీ కోసం ఎన్నికల సంఘం ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. ఆ విషయాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని చెప్పారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఈసీ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టింది. దానికి సంబంధించి ఇవాళ ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసింది. అయితే ఈ సవరణను ముందు నుంచీ వ్యతిరేకిస్తున్న రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రస్థాయి నుంచి ఓట్ల చౌర్యం జరుగుతోందని తాము ఎప్పటినుంచో అనుమానిస్తున్నామన్నారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రతోపాటు లోక్‌సభ ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయని రాహుల్‌గాంధీ విమర్శించారు. ఓటరు సవరణ చేపట్టి కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారని, దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేస్తే ఈసీ వ్యవహారం బయటపడిందని చెప్పారు. ఆరు నెలలపాటు తాము సొంతంగా దర్యాప్తు జరిపి ఆటమ్ బాంబు లాంటి ఆధారాలను సాధించామన్నారు. ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి కూడా అవకాశమే ఉండదని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. బీజేపీ కోసమే ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని, ఇది దేశద్రోహం కంటే తక్కువేం కాదని మండిపడ్డారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్కరినీ తాము వదిలిపెట్టబోమని హెచ్చరించారు. అధికారులు రిటైర్ అయినా, ఎక్కడ దాక్కున్నా కనిపెడతామని వార్నింగ్ ఇచ్చారు.

# చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ.. నిలబెట్టడమే కష్టం

-మొదటిపేజీ తరువాయి

రోజు నుంచి ఈ పథకం అమల్లోకి రానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించడంతో పాటు పెట్టుబడుల కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తన సింగపూర్ పర్యటన విశేషాలను చెప్పారు. "రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు, రాష్ట్ర బ్రాండ్ పెంచేందుకు సింగపూర్ వెళ్లొచ్చాను. నేను ఎక్కడ ఉన్నా ఒకటో తేదీన పేదల సేవలో పాల్గొనేలా చూసుకుంటున్నాను. అవసరమైతే నా కార్యక్రమాలు వాయిదా వేసుకుంటాను. ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏదో మొక్కుబడిగా కాకుండా ఒక బాధ్యతగా చేస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి రూ.33 వేలకోట్లు వెచ్చిస్తున్నాం. దేశవ్యాప్తంగా పెన్షన్ల కోసం ఇంతపెద్ద మొత్తంలో ఖర్చు చేసేది ఏపీనే. మన రాష్ట్రం తర్వాత తెలంగాణ రూ. 8,170 కోట్లు, కేరళ రూ. 7,295 కోట్లు, హర్యానా రూ.7,194 కోట్లు, వెస్ట్ బెంగాల్, 5,460 కోట్లు, రాజస్థాన్, రూ.5,160 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నారు. 1,08,499 మందికి కొత్తగా వితంతు పెన్షన్లు ఇచ్చేందుకు రూ.43.40 కోట్లు విడుదల చేశాం. రెండు నెలల పాటు పింఛన్లు తీసుకోకపోయినా మూడు నెలలో కలిపి ఒకేసారి ఇస్తున్నాం. ఆస్పత్రుల్లో ఉన్న 14,703 మందికి, వృద్ధాశ్రమాల్లో ఉన్న 20,587 మందికి, ఒక సచివాలయ పరిధి నుంచి మరో సచివాలయ పరిధికి వెళ్లిన 31,496 మందికి, హాస్టళ్లలో ఉంటున్న దివ్యాంగ విద్యార్థులకు 3,683 మందికి ఇస్తున్నాం. ఇవి కాకుండా ఈ నెల నుంచి కొత్తగా 1.09 లక్షల మందికి స్పౌజ్ ఫించన్లు అందిస్తున్నాం. దీనికోసం రూ.520 కోట్లు ఖర్చు పెడుతున్నాం' అని సీఎం వివరించారు. కడప స్టీల్ ప్లాంట్ పనులు మొదలు పెడతామని చెప్పాం. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు జిందాల్ సంస్థ ముందుకొచ్చింది. రూ.4,500 కోట్లతో తొలి దశ, రూ.11,850 కోట్లతో రెండో దశ పనులు చేపడుతుంది. 2029 కల్లా ఉత్పత్తి ప్రారంభిస్తుంది. ఈ ప్రాజెక్టు వస్తే జమ్మలమడుగుతో పాటు పరిసర ప్రాంతాలు అభివృద్ధి



చెందుతాయి. గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాం. సాస్కి పథకం కింద రూ.80 కోట్లతో కేంద్ర పర్యాటకశాఖ పనులు చేపడుతోంది. అందమైన లోయలున్న గండికోటను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతాం. 100 అడుగుల ఎత్తులో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం ఏర్పాటు చేస్తాం. ఓవైపు గండికోట, మరోవైపు ఒంటిమిట్ట మధ్యలో కడప దుర్గా...ఈ మూడింటిని అనుసంధానం చేస్తే పర్యాటకంగా సీమ అభివృద్ధి చెందుతుంది' అని సీఎం వివరించారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తా మని చెప్పిన మాటను నిలబెట్టుకుంటున్నాం. నాడు హంద్రీనీవా, గాలేరి నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. తెలుగుగంగ ద్వారా సీమకు నీళ్లిచ్చాకే చెన్నైకి వెళతాయని చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్. హంద్రీనీవా పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందించే ఈ ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాం. హంద్రీనీవా ప్రాజెక్టుకు ఒక్క ఏడాదినే రూ.3,890 కోట్లు ఖర్చు చేశాం. జూలైలోనే మల్యాల ఎత్తిపోతల నుంచి సీమ జిల్లాలకు నీరు విడుదల చేశాం. ఫేజ్ 2 పనులు త్వరలో పూర్తిచేసి కడప జిల్లాలో 37,500 ఎకరాలకు సాగునీరు అందిస్తాం. గండికోట ప్రాజెక్టు ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తి చేశాను.' అని ముఖ్యమంత్రి అన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘరానా మోసగాడు. సొంత పత్రిక, టీవీని అడ్డంపెట్టుకుని తప్పుడు ప్రచారాలతో ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. సాక్షి మీడియాను అనుసరిస్తే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్టే. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడిన మందలించాల్సిందిపోయి...ఇంకా నోటికొచ్చినట్టు మాట్లాడాలని ప్రోత్సహించడాన్ని ఏమనాలి.? పార్టీ అధినేతగా ఉన్న వ్యక్తి తన పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలను క్రమశిక్షణలో ఉంచాలి. వైసీపీ వాళ్లు దుష్ప్రచారం చేస్తుంటారు. ఆనాడు వివేకానందరెడ్డికి గుండెపోటు అని సాక్షిలో వేశారు. తర్వాత గొడ్డలిపోటు అని తేలింది. నా చేతిలో కత్తిపెట్టి నేను చంపించానని రాశారు. బంగారుపాళ్యం పర్యటన దృశ్యాలను నెల్లూరు పర్యటన దృశ్యాలతో కలిపి భారీగా జనం వచ్చినట్లు చూపించారు. జిమ్మిక్కులతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు. ప్రజలను మభ్య పెట్టి, మోసం చేసి అసౌర్యం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోం' అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

చెప్పినట్టే శనివారం అన్నదాత సుఖీభవ కింద రైతులందరికీ డబ్బు జమ చేస్తాం. కేంద్రం ఇచ్చే రూ.2 వేలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కో రైతుకు రూ.5 వేలు చొప్పున బ్యాంకు ఖాతాలో జమ చేస్తాం. గత ప్రభుత్వం రూ.12,500 ఇస్తామని రూ.7,500 ఇచ్చింది. మన ప్రభుత్వం దాన్ని రూ. 14,000 వేలకు పెంచింది. ఏది రైతు ప్రభుత్వమో, ఏది రైతు వ్యతిరేక ప్రభుత్వమో ప్రజలే నిర్ణయించుకోవాలి. అలాగే 90 శాతం సబ్సీడీతో డ్రిప్ ఇరిగేషన్ ఇస్తే గత ఐదేళ్లలో దాన్ని నిలిపేశారు. ఈనెల 15వ తేదీ నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం' అని సీఎం ప్రకటించారు.

# జనాలు మీ తోకలు కట్ చేయకుండా చూసుకోండి

-మొదటిపేజీ తరువాయి

జగన్ కట్టడి కోసం పనిచేస్తున్నారని అన్నారు. చిట్టినాయుడు దెబ్బకు చంద్రబాబు బుర్ర కూడా పోయిందని ఎద్దేవా చేశారు. జగన్ వస్తే విపరీతంగా జనం వస్తున్నారని మీరే ప్రచారం చేస్తున్నారు.. ఆ అండ్ ఆర్డర్ చూసుకోవాల్సిన హోంమంత్రి వంగలపూడి అనిత ఆ పని మాత్రం చేయడం లేదని అన్నారు. జగన్ విషయాలు మాట్లాడటం, ఆయన్ను తిట్టడం మాత్రమే చేస్తుందని మండిపడ్డారు. వంగలపూడి అనిత జగన్‌ను తిట్టడమే పనిగా పెట్టుకుందని అంబటి రాంబాబు అన్నారు. జగన్‌ను తిడితేనే మంత్రి పదవి ఉంటుందని ఆమె భావిస్తున్నారని విమర్శించారు. తల్లి, చెల్లె వాటాల గురించి హోంమంత్రి చెబుతుంది.. మీ కుటుంబాల గురించి మాకు తెలియదా అని సంచలన వ్యాఖ్యలు చేశారు. చెక్ కేసులో మీరు కోర్టులకు వెళ్లలేదా అని నిలదీశారు. వైసీపీ హయాంలో మంత్రివర్గంలో పనిచేసిన వారిని జైలుకు పంపుతున్నారని అంబటి రాంబాబు అన్నారు. అయితే ఏమవుతుంది.. రేపు మేం అధికారంలోకి వచ్చాక మావాళ్లు కూడా ఇదే చేయమంటారు కదా అని వ్యాఖ్యానించారు. తప్పుడు కేసులు పెడుతూ చంద్రబాబు మోచేతి నీళ్లు తాగే కొందరు ఐపీఎస్ అధికారులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. మీరేమీ అతీతులు కాదని.. రాజకీయంగా మమ్మల్ని అణగదొక్కాలని చూస్తే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. నిబంధనల ప్రకారం పనిచేయాలని సూచించారు. నారా లోకేశ్ ఇప్పుడు హైక్మాండ్‌గా మారిపోయారని అంబటి రాంబాబు విమర్శించారు. అధికారం మూణ్నాళ్ల ముచ్చట అని గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఒక మహిళను ఇష్టానుసారంగా మాట్లాడారని కేసులుపెట్టారు కదా.. మళ్లీ ఆయనపై ఎందుకు దాడి చేస్తున్నారని ప్రశ్నించారు. మా నాయకుడిని మేం పరామర్శిస్తే తప్పేంటని నిలదీశారు. వాళ్లు నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులే తప్ప నేరస్తులు కాదని స్పష్టం చేశారు. ఆ లెక్కకు వస్తే చంద్రబాబు కూడా జైల్లో ఉన్నారు.. చిట్టినాయుడు పిట్ట కథలు గతంలో పర్యటనల సందర్భంగా చాలానే విన్నామని ఎద్దేవా చేశారు. జగన్ పర్యటనల సమయంలో జనం వచ్చిన విజువల్స్ చూపించాల్సిన అవసరం లేదని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. విజువల్స్ మార్ఫింగ్ చేయాల్సిన దుస్థితి తమకు పట్టలేదని అన్నారు. జనం రాకపోతే అసలు లాఠీచార్జ్ ఎందుకు చేశారో హోం మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వాళ్లు ఎంత కట్టడి చేస్తే అంత జనం వస్తున్నారని తెలిపారు. చంద్రబాబు మా తోకలు కట్ చేయడం కాదు.. మా తోకలు జనం కట్ చేశారు.. మీ తోకలు కట్ చేయకుండా చూసుకోండి అని సెటైర్లు. మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినా జగన్ మీద ఎన్ని మాటలు చెప్పినా జనాలు నమ్మరని స్పష్టం చేశారు.

# కమలం వైపు ..వైసీపీ నేతలు

**విజయవాడ :** రాజకీయం చేయగలం. లేకుంటే చాలా కష్టం. అయితే అధికారంలో ఉన్నప్పుడు చాలా బ్యాలెన్స్ గా వెళ్లాలి. లేకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు పట్టిన గతే పడుతుంది. అధికారం ఉన్నప్పుడు కన్ను మిన్ను కానరాకుండా.. ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంటారు. తీరా అధికారం కోల్పోయాక రాజకీయ ప్రత్యర్థులకు టార్గెట్ అవుతారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జరుగుతోంది అదే. అధినేత జగన్మోహన్ రెడ్డి మనమే అధికారంలోకి వస్తాం.. అందరి పని తేల్చుదాం అంటూ చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. గ్రౌండ్ రియాలిటీ షోలో తాజా మాజీలు ఉన్నారు. తాము చేసిన తప్పులు వారికి తెలుసు. అందుకే చట్టం తమ ఇంటి వరకు వస్తుందని ఎక్కువమంది భయపడుతున్నారు. సేఫ్ జోన్ లోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు రెడ్ బుక్ వెంటాడుతోంది. ఎంతలా అంటే అదే బుక్ పై విమర్శలు చేస్తున్న వారు సైతం భయపడే అంత. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి లాంటివారికే దిక్కులేదు. మన పరిస్థితి ఏంటన్న వారు ఉన్నారు. అనవసరంగా అప్పట్లో దూకుడుగా వ్యవహరించి ఇబ్బందులు తెచ్చుకున్నామన్నవారు ఉన్నారు. వాస్తవానికి లోకేష్ రెడ్ బుక్ ను చాలా తేలిగ్గా తీసుకున్నారు. కానీ ఇప్పుడిప్పుడే ఒక్కొక్కరికి సీన్ అర్థం అవుతోంది. అప్పట్లో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ధీటుగా సమాధానం చెప్పేందుకు.. కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకు లోకేష్ రెడ్ బుక్ రాస్తున్నట్లు ప్రకటించారు. అయితే అప్పట్లో లోకేష్ సైతం బాధితులే. ఒక మాజీ ముఖ్యమంత్రి కుమారుడిగా, మాజీ మంత్రిగా పాదయాత్ర చేస్తుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లరి మూకలు ఆయనకే ఇబ్బంది పెట్టాలంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అప్పుడే రెడ్ బుక్ రాసుకున్నారు లోకేష్. ఆ పుస్తకం పని ప్రారంభం కావడంతో తమ వరకు వస్తుందని ఎక్కువమంది నేతలు భయపడిపోతున్నారుప్రస్తుతం ఈ కేసుల



నుంచి తప్పించుకోవాలంటే కూటమి పార్టీల్లో చేరడం ఉత్తమమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఒక నిర్ణయానికి వస్తున్నారు. ఇందులో తాజా మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా ఉన్నారు. అవసరం వరకు జనసేనతో పాటు టిడిపి వైసిపి నేతలను ఆకర్షించింది. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మిగిలిపోయిన నేతలంతా ఒకప్పటి దూకుడు నేతలే. వారికి తెలుగుదేశంతో పాటు జనసేనలో ఆప్షన్ లేదు. తమ ముందు కనిపిస్తోంది భారతీయ జనతా పార్టీ. పైగా ఏపీలో బలహీనంగా ఉంది. పార్టీలోకి వస్తామంటే వద్దనడం లేదు. అందుకే మూకుమ్మడిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు బిజెపిలో చేరేందుకు రెడీ అయిపోతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కేసులు తప్పవని భావిస్తున్న నేతలంతా బిజెపిలోకి క్యూ కడుతున్నట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీలో ఉన్న తమ పాత స్నేహితుల ద్వారా ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోందిప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. జగన్ చుట్టూ ఉన్న నేతలతో పాటు అప్పటి అధికారులు, సలహాదారులంతా జైలుకు వెళ్లారు. మరికొందరు వెళ్లేందుకు సిద్ధపడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఒక 16 మంది పెద్ద తలకాయలు బిజెపిలోకి( వెళ్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం వారంతా సేఫ్ జోన్ వెతుక్కుంటూ బిజెపిలోకి వెళ్తున్నారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇది పెద్ద ఎదురుదెబ్బ. ఆ పార్టీ శ్రేణులు సైతం ఆత్మస్థైర్యాన్ని కోల్పోయే అవకాశం ఉంది. అందుకే బిజెపిలోకి వైసిపి నేతల చేరికకు చంద్రబాబు సైతం ఒకే చెప్పినట్లు తెలుస్తోంది. మొత్తానికి అయితే ఏపీలో ఒకేసారి రాజకీయ ప్రకంపన రేగే అవకాశం కనిపిస్తోంది.

## లిక్కర్ స్కాంలో రోజుకో పిట్ట కథ'

-మొదటిపేజీ తరువాయి

ఏడాదిలోనే ఘోరంగా విఫలమైంది. ప్రజల తిరస్కరణకు గురైన కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతుంది. లిక్కర్ స్కాం పేరుతో ప్రజల దృష్టిని మరల్చాలని భావిస్తుంది. అడ్డగోలుగా కేసులు పెడుతున్నారు. స్కాం ఎక్కడో ఇప్పటికీ తెలియడం లేదు. లిక్కర్ స్కాం డబ్బులు గల్ఫ్ అంటారు.. ఆఫ్రికా అంటారు.. ఎన్నికల్లో ఖర్చు పెట్టారు అన్నారు. రోజూ ఏదో ఒక పిట్టకథ చెప్తున్నారు. లేని.. జరగని ఒక స్టోరీ చెప్పి అక్రమ కేసులు పెడుతున్నారు. లిక్కర్ స్కాం పేరుతో ఎల్లో మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కేసుల పేరు చెప్పు ఇచ్చిన హామీల నుంచి తప్పించుకుంటున్నారు. ప్రజల్లోకి వైఎస్ జగన్ వెళ్లకుండా అడ్డుకోవడానికి ఏదో ఒక డైవర్షన్ చేస్తున్నారు ఏపీలో ఒక %జుజువీ% ఇద్దరు %ఆజువీ% లు ఉన్నారు. ఇద్దరు %ఆజువీ%లలో ఒకరు డిప్యూటీ సీఎం అయితే, మరొకరు డీఫ్యాక్టో సీఎం. వీరు ప్రజా సమస్యల గురించి పట్టించుకోవడం లేదు. లిక్కర్ కేసులో అరెస్టులు ఎందుకు చేస్తున్నారు.. స్కాం ఎక్కడ జరిగిందో చెప్పాలి కదా. లిక్కర్ స్కాంలో అసలు దొంగ చంద్రబాబే. 2019-2024 మధ్యం స్కాం జరగలేదు. 2014-2019 మధ్య జరిగింది అసలైన లిక్కర్ స్కాం. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి చంద్రబాబు గండి కొట్టారు.

లిక్కర్ స్కాంలో రోజుకో పిట్ట కథ చెప్తున్నారు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తెచ్చిన లిక్కర్ పాలసీలో ప్రభుత్వ ఆదాయం పెరిగింది. కూటమి ప్రభుత్వం తెచ్చిన లిక్కర్ పాలసీలో ప్రభుత్వ ఆదాయం పెరిగిందా?. లిక్కర్ డోర్ డెలివరీ చేసి బలవంతం తాగించడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. 11 కోట్లు సీజ్ చేశారు.. అవి ఎవరివి?. అతని స్టేట్మెంట్ ఏమైనా రికార్డ్ చేశారా?. కేసిరెడ్డి ఎన్నికల ముందు డబ్బు దాస్తే ఇంతకాలం అలాగే అక్కడే ఉంటుందా?. లిక్కర్ స్కాం జరగలేదు మిథున్ రెడ్డి ఎక్కడా ఇన్వాల్వ్ కాలేదు. నెల్లూరు ఏమైనా కంచుకోట.. కంచె వేసి అడ్డుకోవడం ఏమిటి?. మెయిల్స్ చేసి అడ్డుకోవాల్సిన అవసరం మాకు లేదు. మీ మాదిరి దిగజారి వ్యవహరించాల్సిన అవసరం లేదు. చంద్రబాబు మేనేజ్ మెంట్ స్కిల్స్ ముందు మేం సరితూగం' అని కామెంట్స్ చేశారు.

## గుంటూరు జిల్లా అభివృద్ధిపై కేంద్రమంత్రి పెమ్మసాని స్పెషల్ ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

ప్రతి మూడు నాలుగు వారాలకు సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. శంకర్ విలాస్ బ్రిడ్జ్ పనులు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. శంకర్ విలాస్ బ్రిడ్జ్ పనుల్లో నష్టపోయిన 74 మందికి నష్టపరిహారం అందించామని గుర్తుచేశారు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్. ఎనిమిది నెలల్లో నంది వెలుగు బ్రిడ్జ్ పూర్తి చేస్తామని సంబంధిత పనుల కాంట్రాక్టర్ చెప్పారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. సెప్టెంబర్‌లో ఇన్నర్ రింగ్ రోడ్డు థర్డ్ ఫేజ్ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పీవీకే నాయుడు మార్కెట్ స్థానంలో రూపొందించిన డిజైన్ నచ్చలేదని చెప్పారు. ఆ డిజైన్ మార్చాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. గుంటూరు నగరంలో శానిటేషన్ బాగా ఇంప్రూవ్ అయిందని తెలిపారు. నగర సుందరీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టామని ఉద్ఘాటించారు. మూడు వంతెనల వద్ద నీరు నిల్వకుండా చేయాలంటే 200 ఆక్రమణలను తొలగించాల్సి ఉంటుందని చెప్పారు. దీర్ఘకాలిక ప్రక్రియలో భాగంగా ఆక్రమణలను తొలగిస్తామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

**బీసీల ఆత్మగౌరవం నిలబెట్టడానికే తమ ప్రభుత్వం పనిచేస్తోంది: ఎమ్మెల్యే ధూళిపాళ్ల**

ఏపీ అభివృద్ధికి విరాళం ప్రకటించిన దాతల సహకారం అభినందనీయమని తెలుగుదేశం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. బీసీల ఆత్మగౌరవం నిలబెట్టడానికే తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. ఈ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యను కేంద్ర మంత్రి పెమ్మసాని ద్వారా పరిష్కరించడం అభినందనీయమని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రశంసించారు.

## ఏపీలో కక్ష సాధింపు సంస్కృతి తెచ్చిందే జగన్



**అమరావతి:** జగన్‌పై భాజపా ఎంపీ సీఎం రమేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుది జగన్ లాంటి కక్ష సాధింపు వ్యక్తిత్వం కాదని అన్నారు. ఏపీలో కక్ష సాధింపు సంస్కృతి తెచ్చిందే జగన్ అని విమర్శించారు. వైకాపా కక్ష సాధింపు జాబితా పంపుతానని, జగన్ చదువుకోవాలని ఎద్దేవా చేశారు. "చంద్రబాబు సంయమనం వల్లే జగన్ ఇంకా రోడ్లపై తిరుగుతున్నారు. పెద్దిరెడ్డిపై సీఎంకు కక్షసాధింపు ఉంటే ఎప్పుడో చర్యలుండేవి. ఆయన కేవలం రాష్ట్రం మంచి కోసమే ఆలోచిస్తున్నారు. జగన్ రాకముందు రాష్ట్రంలో కక్షసాధింపులు లేవు. వైకాపా పాలనలో కూటమి నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెట్టారు. చంద్రబాబు, పవన్‌ను బయటకు రాకుండా అడ్డుకున్నారు. వైకాపా నాయకులు స్వేచ్ఛగా తిరుగుతున్నారంటే సీఎం పిలుపే కారణం. వైకాపా హయాంలో జరిగిన ప్రతి అవినీతిపై సీఎం చంద్రబాబు విచారణ జరిపించాలి. రాష్ట్రంలో పోలీసు సిబ్బంది సరిపోవట్లేదంటే సీబీఐ, ఈడీ సహకారం కోరతాం. జగన్ అవినీతి కేసుల విచారణ వేగవంతానికి కృషి చేస్తాం. పులివెందుల జడ్పీటీసీ ఎన్నిక జరగబోతోంది. బీటెక్ రవి భార్య పోటీ చేస్తున్నారు.. తప్పకుండా ఆమె గెలుస్తారు. వైకాపా మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. రాష్ట్రం అభివృద్ధి చెందడం జగన్‌కు ఇష్టం లేదు. కేవలం ఆయన కుటుంబం అభివృద్ధి చెందితే చాలు" అని సీఎం రమేశ్ అన్నారు.

## నో బిజినెస్ అంటున్న వేమిరెడ్డి

**నెల్లూరు :** ఆయన నాన్ కాంట్రవర్సీ లీడర్. మంచి బిజినెస్ మెన్ కూడా. 2018 వరకు ఆయనకు ఎలాంటి రాజకీయ వాసనలు లేవు. అందరి వారిగా ఉంటూ వచ్చిన వారు. కానీ ఆల్ ఆఫ్ సడెన్‌గా 2019లో వైసీపీ నుంచి ఎంపీ అయ్యారు. ఆ తర్వాత జగన్‌తో విభేదించి టీడీపీ గూటికి చేరి 2024లోనూ ఎంపీగా గెలిచారు. ఒకప్పుడు వైసీపీలో ఆయన ప్రత్యర్థులుగా ఉన్నవారు..ఇప్పుడు వేమిరెడ్డి టీడీపీ ఉండటంతో డైరెక్ట్ అటాక్‌కు దిగుతూ అలిగేషన్స్ చేస్తున్నారు ఎంపీ గారు నొచ్చుకుంటున్నారు. నెల్లూరు జిల్లాలో అంగబలం, అర్థబలం రెండూ జతకలసి టీడీపీకి అంది వచ్చిన అస్త్రంగా మారిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసీపీకీ టార్గెట్ అయ్యారు. వైసీపీలో ఒకనాటి ప్రత్యర్థులంతా ఇప్పుడు ఆయనకు ఎదురు నిలిచి సవాల్ చేస్తుండటంతో ఎందుకొచ్చిన తలనొప్పి అంటూ ఎంపీగారు..పెద్ద డెసిషన్ తీసుకున్నారు.అలిగేషన్స్ ఎక్కువైపోవడంతో నెల్లూరు టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. 400 కోట్ల రూపాయలతో ఫ్యాక్టరీ పెట్టాలనుకున్న ఆలోచనను విరమించుకున్నట్లు ప్రకటించారు. 400 కోట్ల రూపాయల పెట్టుబడితో క్వార్ట్జ్ ఫ్యాక్టరీ పెట్టి వెయ్యి మందికి ఉపాధి కల్పించాలని అనుకున్నానని, ప్రభుత్వాన్ని అనుమతులు అడిగానని చెప్పుకొచ్చారు. అక్రమ మైనింగ్ లేకుండా న్యాయబద్ధంగా క్వార్ట్జ్ పరిశ్రమ నెలకొల్పాలని అనుకున్నట్లు చెప్పున్నారు.సొంత డబ్బుతో సేవ చేస్తుంటే తనపైనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన వాపోయారు. తనకు అవినీతి చేయాల్సిన అవసరం లేదంటున్న ఆయన..ఎవరన్నా ఆసక్తి ఉన్న వాళ్ళు ఫ్యాక్టరీ పెట్టాలని వస్తే వారికి సహకరిస్తానంటున్నారు. అంతేకాదు క్వార్ట్జ్ అంశంలోకి తనను లాగితే వాళ్ళ ఖర్మకే వదిలేస్తున్నా అని స్టేట్‌మెంట్ ఇచ్చేశారు. మాటలు పడలేకే క్వార్ట్జ్ బిజినెస్‌ను ఆపేస్తున్నట్లు ప్రకటించేశారు. వేమిరెడ్డి ఒక్కసారి గరం గరమై...నో బిజినెస్ అంటూ చేసిన వ్యాఖ్యలు సెన్సేషన్ అవుతున్నాయి. ఆయన స్వపక్షంలోని ఎదుటి పక్షంలోని ప్రత్యర్థులు అందరికీ ఒకే మాటతో జవాబు చెప్పారా అన్న చర్చ సాగుతోంది


## సంపాదకీయం

# భక్తి కవిత్వానికి సజీవ రూపం

శ్రావణ శుక్ల నవమి... తెలుగు ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతిలో ఒక పవిత్రమైన గుర్తింపును కలిగిన రోజు. ఈ రోజు, తెలుగు సాహిత్యపు భక్తి కవిత్వానికి శ్రీరామరక్ష వలె నిలిచిన తరిగొండ వెంగమాంబ (20 ఏప్రిల్ 1730 – 21 ఆగష్టు 1817), శ్రావణ శుద్ధ నవమి వర్ధంతి సందర్భంగా, ఆమె సాహిత్య సేవను, ఆధ్యాత్మిక తపోబలాన్ని, సామాజిక ధైర్యాన్ని స్మరించుకోవడం అనివార్యం. ఆమె జీవిత ధారలు భక్తి, ధర్మం, సాహిత్యం అనే మూడు నదుల సంగమంగా కళకళ లాడింది. ఆమె తన రచనలతోనే కాదు, తన జీవన శైలితోనూ సమాజానికి ఒక మార్గదర్శిని అయ్యారు. 1730లో చిత్తూరు జిల్లాలోని తరిగొండ గ్రామంలో జన్మించిన వెంగమాంబ చిన్ననాటి నుంచే ఆధ్యాత్మికత పట్ల ఆకర్షణ కలిగి ఉండేవారు. సంపన్న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినా, లౌకిక జీవితాన్ని విస్మరించి, పరమాత్మపై అఖండ నమ్మకంతో జీవించారు. బాల్యంలోనే వివాహం జరిగినప్పటికీ, ఆమె భర్తపై మమకారం కన్నా వేంకటేశ్వరుని మీదే ఆమె మనస్సు నిలిచింది. భర్త మృతి చెందిన తరువాత తన జీవితాన్ని పూర్తిగా స్వామివారి సేవకు అంకితం చేశారు. అప్పటి సమాజం ఆమె ధర్మ నిష్ఠ, దైవ సేవా ప్రవృత్తికి అడ్డంకులు సృష్టించినా, ఆమె నిబద్ధత పట్ల మాత్రం అడ్డంకి కలగ లేదు. సమాజపు విమర్శల మధ్య దైవాను బంధంతో ముందుకు సాగిన ఆమె జీవితం ఒక శక్తివంతమైన స్ఫూర్తి. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారు ఆమె భక్తిని అంగీకరించి కలలో ప్రత్యక్షమై స్వయంగా తిరుమలకు రావాలని ఆదేశించినట్లు పురాణ కథనాలు పేర్కొంటాయి. స్వామివారి ఆజ్ఞను శిరసావహించి, ఆమె తిరుమల కొండపై అడుగుపెట్టి, స్వామి దర్శనానికై తన జీవితాన్ని అంకితం చేశారు. ఆలయ అధికారులు మొదట ఆమెకు నిరాకరించినా, ఆమె తపస్సుతో కూడిన భక్తి తేజం ముందు వారు మోకరిల్లారు. ఆలయ వెలుపల ఒక గుహలో నిరాడంబరంగా జీవిస్తూ, నిత్య సేవలు, అన్నదానాలు, సంగీత కీర్తనలతో తన జీవనాన్ని అంకితం చేసిన ఆమె, తిరుమల నిత్య వాసిగా మారారు. ఆమెపై శ్రీవారి అనుగ్రహం ఎంత దూరం వ్యాపించిందంటే, ఆలయంలో రాత్రివేళ ఏకాంతసేవ అనంతరం వెంగమాంబకు తాంబూల ప్రదానం చేసే సంప్రదాయం కూడా ఆవిర్భవించింది. ఇది నేటికీ కొనసాగుతున్న పూజానుష్ఠానం. వెంగమాంబ రచనలు భక్తి కవిత్వానికి గాఢతను, గాంభీర్యాన్ని చేకూర్చాయి. భగవద్భక్తి, శ్రీవారి వైభవం, ఆత్మవిశ్వాసం, నమ్మకం అనే భావాలన్నింటిని అత్యంత హృద్యంగా వ్యక్తీకరించిన ఆమె రచనలు ఆధ్యాత్మికతకు మాత్రమే కాకుండా, సాహిత్య చరిత్రకూ విలువైన సంపదగా నిలిచాయి. ఆమె రచనలలో యక్షగానాలు, ఆధ్యాత్మిక గేయాలు, పద్య కృతులు, పద్య కావ్యాలు, ద్విపద కావ్యాలు, తాత్విక కావ్యాలు వంటి వివిధ సాహితీ ప్రక్రియలు దర్శనమిస్తాయి. తాత్విక కావ్యాలలో రాజయోగా మృతసారం గొప్పగా పేరు పొందింది. నృసింహ విలాసము, విష్ణు పారిజాతము, చెంచు నాటకం, శ్రీ రుక్మిణీ నాటకం, బాలకృష్ణ నాటకం, జల క్రీడా విలాసం, ముక్తి కాంత విలాసం మొదలయిన యక్ష గానాలను అద్భుతంగా లిఖించారు. వాసిష్ఠ రామాయణం, రమా పరిణయం, ద్విపద భాగవతం వంటి కావ్యాలను దేశీ ఛందస్సు రూపమయిన 'ద్విపద'లో వ్రాశారు. 'శ్రీకృష్ణ మంజరి' స్తుతి కావ్యాన్ని 'భక్త సంజీవని' పత్రికలో 1929 జనవరిలో ముద్రించారు. నృసింహ శతకంలో 103 పద్యాలను . 'దరికొండ నృసింహ దయా పయోనిధీ' అనే మకుటంతో రాసారు. ఆమె రచనలు, ఆమె లోకోత్తర ఆధ్యాత్మిక భావావేశానికి ప్రత్యక్ష సాక్ష్యాలు. వెంగమాంబ రచనల శైలిలోని ప్రత్యేకత ఏమిటంటే, అవి శైలీ బద్ధంగా ప్రాసలతో, అలంకారాలతో నిండి ఉన్నప్పటికీ సామాన్య భక్తుడికి అర్థమయ్యేలా ఉంటాయి. ఆమె పద్యంలో ప్రవహించే అనుభూతి, వినిపించే సంగీతం వలె మధురంగా ఉండేది. అంతేకాక, ఆమె రచనల్లో భక్తి శృంగారంతో సమన్వయమై, భక్తుని భగవంతునిపై ప్రేమను, పరాకాష్ఠ లోని పూర్ణ సమర్పణను ఉదాత్తంగా ప్రతిబింబిస్తుంది. ఆమెపై సాంప్రదాయవాదుల విమర్శలు ఎదురైనా, ఆమె వాటిని ధైర్యంగా ఎదుర్కొని, తిరుపతి దేవస్థాన సంప్రదాయాలలో తాను ఏర్పరచిన ముద్రను శాశ్వతంగా నిలిపారు. తిరుమలలో ఆమె పేరు మీద ఏర్పాటు చేసిన వెంగమాంబ మఠం, ఆమెకు కలిగిన గౌరవానికి ప్రతీక. ప్రతి సంవత్సరం శ్రావణ శుక్ల నవమి రోజున తిరుమలలో ఆమెకు ఘనంగా నిర్వహించే వర్ధంతి ఉత్సవాలు, ఆమె సాహిత్య పట్ల, ఆధ్యాత్మికత పట్ల సమాజం కలిగిన గౌరవాన్ని ప్రతిబింబిస్తాయి. వెంగమాంబ జీవితం మనకు చెప్పే ముఖ్యమైన సందేశం ఏమిటంటే, ఒక మహిళకు సామాజిక ఆంక్షలు ఎంతెంత ఉన్నా, ఆత్మ బలంతో, దైవ నిష్ఠతో, సాహిత్య నైపుణ్యంతో ఆమె ఎలా శాశ్వత స్థానం సంపాదించగలదో ఆమె ఉదాహరణ. ఆమె జీవితం ఒక మార్గదర్శిని మాత్రమే కాకుండా, మన జీవన విధానంలో భక్తికి ప్రాధాన్యం కల్పించాలన్న బోధన. ఈ శ్రావణ శుక్ల నవమి సందర్భంగా తరిగొండ వెంగమాంబను స్మరించుకోవడం అంటే కేవలం ఒక మహనీయురాలిని గుర్తించడమే కాదుబీ ఆమె సాహిత్యాన్ని చదవడం, ఆధ్యాత్మిక భావనలను మన జీవనంలో అనుసరించడం, సమాజానికి ఏవిధంగా నిష్కామ సేవ చేయాలో గ్రహించడం. ఆమె వెలిగించిన భక్తి దీపం, తెలుగు భాషా పూజారులకు మార్గదర్శిగా శాశ్వతంగా వెలుగులీనుతూ ఉంటుంది.

# నటనకు భాష్యం చెప్పిన బళ్ళారి రాఘవ

తెలుగు నాటక రంగ చరిత్రతో మహా నటుడు బళ్ళారి రాఘవ కు విడదీయరాని బంధం సంబంధం అనుబంధం ఉన్నాయి. తెలుగు నాటకరంగంలో తొలి నాటకకర్త, తొలి దర్శకుడు, తొలి ప్రదర్శనకారుడైన కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినమైన తెలుగు నాటక రంగ దినోత్సవ దినమే బళ్ళారి రాఘవ వర్ధంతి దినం కావడం యాదృచ్ఛికం. రాఘవ 1880 ఆగస్టు 2న అనంతపురం జిల్లా, తాడిపత్రిలో శేషమ్మ, నరసింహాచార్యులు అనే పుణ్య దంపతకులకు శ్రీ వైష్ణవ కుటుంబంలో జన్మించారు. వీరి ఇంటి పేరు తాడిపత్రి, కానీ బళ్లారిలో స్థిరనివాసం ఏర్పరచుకోవటం వలన బళ్ళారి రాఘవగా ప్రసిద్ధులయ్యారు. రాఘవకు తల్లిదండ్రులు పెట్టిన పేరు బసప్ప. వైష్ణవ మతాచారం ప్రకారం పేరు చివర ఆచార్యులుంటుంది. ఆయనను అందరూ ప్రేమగా రాఘవ అని పిలిచేవారు. అలా ఆయన కాలక్రమేణా బళ్ళారి రాఘవాచార్యులుగా ప్రఖ్యాతి గాంచారు. బళ్ళారి లో ప్రాథమిక మాధ్యమిక విద్య ను పూర్తిచేసి, మద్రాసులోని క్రిష్టియన్ కళాశాల నుండి పట్టభద్రులయ్యారు. తర్వాత న్యాయశాస్త్రాన్ని కూడా అభ్యసించారు. మద్రాసులోనే న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. అచిరకాలంలో నేక్రిమినల్ లాయర్ గా పేరు ప్రఖ్యాతులు, విశేష ధనాన్ని కూడా ఆర్జించారు. ఆ రోజుల్లో ఉన్న ఆంగ్ల ప్రభుత్వం, వీరి ప్రజ్ఞా పాటవాలను గుర్తించి పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించటమే కాకుండా 'రావు బహదూర్' అనే బిరుదుతో సత్కరించారు. చిన్నతనం నుండి నటన పట్ల అభిరుచి కలిగి, తన పన్నెండవ ఏటనుండే నటనను ప్రారంభించారు. చిన్నతనంలోనే, బళ్లారిలో వీరు షేక్స్పియర్ అనే సంస్థను స్థాపించి, ఆంగ్ల నాటక ప్రదర్శనలను జనరంజకంగా ప్రదర్శించారు. ఆ రోజుల్లో శ్రీ కోలాచలం శ్రీనివాసరావు గారికి బళ్లారిలో 'సుమనోరమ'అనే నాటక సంస్థ ఉండేది. మొదట్లో, శ్రీ రాఘవ ఆ సంస్థలోనే నాటక ప్రదర్శనలు ఇచ్చేవారు. ఆ సంస్థ తరపున రాఘవ నటించిన మొదటి నాటకం "సునందినీ పరిణయం" దానిలో రాఘవది 70 ఏళ్ల వృద్ధుని పాత్ర. అప్పటికి రాఘవ వయస్సు 27 ఏళ్లు మాత్రమే. ఆ ముదుసలి పాత్రలో చక్కగా నటించి ప్రేక్షకుల ప్రశంసలు పొందారు హరిశ్చంద్ర, బృహన్నల, పాదుకా పట్టాభిషేకం, సావిత్రి, రామరాజు చరిత్ర, రామదాసు, తప్పెవరిదీ?, సరిపడని సంగతులు మొదలైన వీరి నాటకాలను ప్రజలు ఇష్టపడి చూసేవారు. ప్రతినాయక పాత్రలైన హిరణ్యకశిప, దుర్యోధన, మాయలఫకీర్ మున్నగు పాత్రలను అత్యద్భుతంగా పోషించేవారు. నవరసాలనూ ఒకేసారి ముఖంలో చూపించగల దిట్టగా పేరొందారు. ఒకసారి దర్శకుడు పి. పుల్లయ్య చదువుకుంటున్న రోజుల్లో మద్రాసులో ఓ లండన్ థియేటర్ వారితో కలసి రాఘవ గారు




షేక్స్పియర్ డ్రామాలో నటించారట. అప్పటికి విద్యార్థిగా ఉన్న పుల్లయ్య ఆ నాటకాన్ని చూసారట. సగం నాటకం పూర్తికాగానే గ్రీన్ రూంలోకి వెళ్లి, తనను తాను పరిచయం చేసుకొని, ఈ నాటకం నిండా బ్రిటిష్ నటుల హవాయే కనిపిస్తోంది , మీ పాత్ర తేలిపోతోందేమిటి?' అని రాఘవ గారిని అడిగారట. అప్పుడు రాఘవ గారు ' ఆఖరి సీన్ చూసి అప్పుడు రా!' అన్నారట. చివరి సీన్ పూర్తయింది. తెరపడింది. పుల్లయ్య గారు నేరుగా పోయి రాఘవాచార్యుల వారి పాదాలకు నమస్కరించారట!

నాటకంకు వినోదమే ప్రధాన లక్ష్యం కాకూడదని, సంఘ దురాచారాలు, సంఘ సంస్కరణలను ప్రజలకు తెలియచేయటానికి, సామాజిక చైతన్యానికి ఉపయోగపడే ఒక గొప్ప ప్రక్రియగా నాటకాలను ప్రదర్శించాలని ఆయన చెపుతుండేవారు. శ్రీ లంక, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, స్విట్జర్ లాండ్ లాంటి పలు విదేశాలను దర్శించి ఆయా దేశాల్లో భారతీయ రంగస్థల వైభవాన్ని గురించి పెక్కు ప్రసంగాలను చేసారు. 1928లో రాఘవ గారి ఇంగ్లాండ్ పర్యటనలో ఆయనకు జార్జిబెర్నార్డ్ షాతో పరిచయమైంది. రాఘవ ప్రతిభను కొనియాడుతూ బెర్నార్డ్ షా అన్న మాటలు, "మీరు భారత దేశంలో పుట్టారు, ఇంగ్లాండు లో పుట్టివుంటే షేక్స్ పియర్ అంత గొప్ప కీర్తిని పొందేవారు" అని ప్రశంసించారట. 1919లో బెంగుళూరులో రాఘవ నటించిన 'పఠాన్ రుస్తుం' నాటకాన్ని రవీంద్రనాధ్ ఠాగూర్ చూసి తన్మయత్వం చెంది, రాఘవ నటనా ప్రతిభను కొనియాడారు. 1927లో జ మహాత్మా గాంధీ... రాఘవ నటించిన నాటకాన్ని చూసి, ఆనందాన్ని పట్టలేక 'రాఘవ మహరాజ్ కి జై' అని పొగిరారట. బళ్ళారి రాఘవ నటుడిగా తెలుగులో ఎంత ఖ్యాతి గడించారో, కన్నడంలో కూడా అంత ప్రఖ్యాతిని గడించారు. రాఘవ నటించిన ఇంగ్లీషు నాటకాలను చూసినవారు ఆయన తెలుగు నటుడంటే ఎవరూ నమ్మలేరు. భాషలపై, భావ ప్రకటనలపై, హావభావాలలో ఆయనకున్న పట్టు అటువంటిది. ఆ రోజుల్లో స్త్రీలు రంగస్థల ప్రదర్శనలు ఇవ్వటానికి జంకేవారు. కారణాలు అనేకం ఉన్నాయి. వీరు స్త్రీలను రంగస్థలంపైన అభినయించటానికి ప్రోత్సహించారు. కొప్పరపు సరోజినీ, కొమ్మూరి పద్మావతి, కాకినాడ అన్నపూర్ణ లాంటి పలువురు స్త్రీ ప్రముఖులను రంగస్థలానికి పరిచయం చేసిన ఘనత బళ్ళారికే దక్కింది.

బళ్ళారి చేత పరిచయం చేయబడిన కే. యస్. వాసుదేవరావు, బసవరాజు అప్పారావు, బందా కనకలింగేశ్వర రావు లాంటి గొప్ప వారు ప్రఖ్యాత నటులుగా పేరు తెచ్చుకున్నారు. 1936 లో శ్రీ హెచ్. యమ్. రెడ్డి గారి దర్శకత్వంలో వచ్చిన 'ద్రౌపదీ మాన సంరక్షణం' అనే సినిమాలో దుర్యోధన పాత్రను పోషించారు. ఆ పాత్రను అద్భుతంగా పోషించి ప్రజా బాహుళ్యంలో ఖ్యాతి గడించు కున్నారు. రైతుబిడ్డ, చండిక మొదలైన కొన్ని సాంఘీక చిత్రాలలో కూడా నటించారు. తరువాత కాలంలో మాస్టర్ తారానాథ్ అనే ఆధ్యాత్మిక గురువు ప్రభావం చేత, తుంగభద్రా నదీ తీరంలో తారానాథ్ గారు నిర్మించిన ఒక ఆశ్రమానికి భూరిగా విరాళం ఇవ్వటమే కాకుండా, ఆయన శిష్యరికంలో, ఆధ్యాత్మిక జీవనం సాగించారు. మహాకవి శ్రీశ్రీకి బళ్లారిలో సాన్నిహిత్యం ఉండేది. రాఘవ చివరి రోజుల్లో అనారోగ్యం చేత చిక్కి శల్యమై పోయారు. ఆయనను కలిసి, పరామర్శించ టానికి ప్రత్యేకంగా శ్రీశ్రీ బళ్ళారి వెళ్ళారు. ఆ సమయంలో, రాఘవ శ్రీశ్రీని, "ఇంత దూరం వచ్చారు కదా! హంపీ శిధిలాలు కూడా చూసిపోవచ్చు కదా!"అని అన్నారట. అందుకు శ్రీశ్రీ. మిమల్ని చూశాం కదా! ఇంక వాటిని ప్రత్యేకంగా చూడనవసరం లేదు అంటే వారు కడుపుబ్బ నవ్వు కున్నారట. రాఘవ సేవలకు గుర్తింపుగా ఆంధ్ర కళాప్రపూర్ణ బిరుదుతో ప్రజలు, సంస్థలు ఆయనను సత్క రించాయి. బళ్లారి రాఘవ జీవిత చరమాంకం వరకూ నటించి, అనారోగ్య కారణాలతో 1946 ఏప్రిల్ 16న తెలుగు కళామతల్లి ఒడిలో శాశ్వత నిద్రలోకి జారు కున్నారు.

# జాతీయ పతాక రూపకర్త

భారతీయులు సగర్వంగా, సగౌరవంగా తలెత్తి వందనం చేసే, భారత సార్వభౌమా ధికారానికి ప్రతీక అయిన త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య. స్వాతంత్ర్య సమరయోధునిగా, వ్యవసాయ, భూగర్భ ఖనిజ శాస్త్రవేత్తగా, జపనీస్ భాషా బోధకునిగా, చిత్రకారునిగా, వివిధ దేశాల పర్యాటకునిగా, బహుముఖ ప్రజ్ఞ కలిగిన వెంకయ్యను భారతీయులంతా గుర్తు చేసుకోవాల్సిన సందర్భం అనివార్యం. 1878 ఆగస్టు 2న కృష్ణాజిల్లా పెద్ద కళ్ళేపల్లెలో, జన్మించిన వెంకయ్య, భట్లపెనుమర్రిలో విద్యాభ్యాసం ముగించుకొని, తన 19 వ ఏట ముంబై వెళ్లి సైన్యంలో చేరారు. మద్రాసులో ప్లేగు ఇనస్పెక్టరు శిక్షణ పూర్తి చేసి, కొంతకాలం బళ్లారిలో ప్లేగ్ ఇనస్పెక్టరుగా పనిచేసారు. అతని జ్ఞాన దాహం అంతులేనికి. శ్రీలంక వెళ్ళి కొలంబోలోని సిటీ కాలేజీలో పొలిటికల్ ఎకనమిక్స్ ప్రత్యేక విషయంగా చదివి కేంబ్రిడ్జ్ సీనియర్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యారు. కొంతకాలం రైల్వేలో గార్డుగా పనిచేసాడు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి లాహోర్ లోని డి.ఎ.వి. కాలేజీలో చేరి, సంస్కృతం, ఉర్దూ, జపాన్ భాషల్లో మంచి పాండిత్యం సంపాదించారు. జపాన్ భాషలో అనర్గళంగా మాట్లాడే వెంకయ్య గారిని "జపాన్ వెంకయ్య" అని పిలిచేవారు. 1899 – 1902 మధ్య డచ్ సైన్యానికి వ్యతిరేకంగా, దక్షిణాఫ్రికాలో బోయర్ యుద్ధంలో పాల్గొన్నారు. అక్కడే ఆయనకు స్వాతంత్రోద్యమ నిర్దేశకులు, భావిభారత జాతిపిత మహాత్మా గాంధీతో పరిచయం ఏర్పడింది. దక్షిణాఫ్రికాలో ఉండగా మహాత్మా గాంధీని కలిశారు. గాంధీతో వెంకయ్యకు ఏర్పడిన ఈ సాన్నిహిత్యం అర్ధశతాబ్దం పాటు నిలిచింది. భూగర్భ ఖనిజ శాస్త్రవేత్తగా మైకా, వజ్రాలపై ఆయన విస్తృత పరిశోధనలు జరిపారు. స్వదేశం వస్తూ అరేబియా, ఆఫ్ఘనిస్థాన్ లు చూచి వచ్చారు. గాంధీజీ పరిచయం అయిన నాటి నుండి జాతీయ జెండా ఎలా ఉండాలనే సమస్యనే తన అభిమాన విషయంగా పెట్టుకొని, దాని గురించి దేశంలో ప్రచారం ప్రారంభించారు. 1913 నుండి ప్రతి కాంగ్రెస్ సమావేశానికి హాజరై, నాయకులందరితోనూ జాతీయ పతాక రూపకల్పన గురించి చర్చలు జరిపారి. 1916లో "భారత దేశానికి ఒక జాతీయ పతాకం" అనే ఆంగ్ల గ్రంథాన్ని రచించారు.

1916 లో "నీడ్ ఫర్ నేషనల్ ఫ్లాగ్" పేరున 30 నమూనాలతో జాతీయ పుస్తక రచన గావించారు. ఈ గ్రంథానికి అప్పటి వైస్రాయ్ కార్యనిర్వాహక సభ్యుడైన కేంద్రమంత్రి సర్ బి.ఎన్.శర్మ ఉత్తేజకరమైన పీఠిక రాశారు. 1916లో లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో వెంకయ్య తయారు చేసిన జాతీయ జెండానే ఎగుర వేశారు. 1919లో జలంధర్ వాస్తవ్యులైన "లాలా హన్స్ రాజ్" మన జాతీయ పతాకంపై రాట్నం చిహ్నముంటే బాగుంటుందని సూచించగా గాంధీజీ దాన్ని అంగీకరించారు. 1921లో అఖిల భారత కాంగ్రెస్ సమావేశాలు బెజవాడలో జరిగాయి. గాంధీజీ వెంకయ్యను ఆ సమావేశానికి పిలిపించి కాషాయం, ఆకుపచ్చ రంగులు కలిగి, మధ్య రాట్నంగల ఒక జెండాను చిత్రించమని కోరారు. మహాత్ముడు సూచించిన ప్రకారంగానే, ఒక జెండాను సమకూర్చాడు వెంకయ్య.



అనంతరం వచ్చిన ఆలోచనల మేరకు, సత్యం, అహింసలకు ప్రత్యక్ష నిదర్శనమైన, తెలుపు రంగు కూడా ఉండాలని గాంధీజీ అభిప్రాయ పడగా, వెంకయ్య ఆ జెండాలో అదనంగా తెలుపు రంగును చేర్చి, నేటి త్రివర్ణ పతాకాన్ని దేశానికి ప్రసాదించారు. "మదత పెడితే పిడికెడే కానీ, కోటానుకోట్ల భారతీయుల ప్రియ వస్త్రం"గా "గాంధీజీ"చే, వెంకయ్య రూపకల్పన చేసిన జాతీయ పతాకం ప్రశంసా పాత్రమైంది.

1947, జూలై 22 వ తేదీన భారత రాజ్యాంగ సభలో నెహ్రూ జాతీయ జెండా గురించి ఒక తీర్మానం చేస్తూ, మునుపటి త్రివర్ణ జెండాలోని రాట్నాన్ని తీసేసి, దాని స్థానంలో అశోకుని ధర్మచక్రాన్ని చిహ్నంగా ఇమిడ్చారు. చిహ్నం మార్పు తప్పితే పింగళి వెంకయ్య రూపొందించిన జెండాకు నేటి జెండాకు తేడా ఏమీ లేదు. అశోకుని ధర్మచక్రం మన పూర్వ సంస్కృతికి సంకేతం. పింగళి వెంకయ్య 1906 నుంచి 1922 వరకు భారత జాతీయోద్యమం లోని వివిధ ఘట్టాలలో పాల్గొన్నారు. వందేమాతరం, హోమ్‌రూల్ ఉద్యమం, ఆంధ్రోద్యమంలాంటి ప్రసిద్ధ ఉద్యమాలలో ప్రధాన పాత్రధారిగా ఉన్నారు. భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత ఆయన బెంగుళూరు, మద్రాసు లలో "రైల్వే గార్డు"గా పనిచేశారు. ఆ తరువాత కొంత కాలము బళ్లారిలో "ప్లేగు అధికారి"గా ప్రభుత్వ ఉద్యోగము చేశారు. వెంకయ్యలో ఉన్న దేశభక్తి ఆయనను ఎంతో కాలము ఉద్యోగము చేయనివ్వలేదు. 1906 నుండి 1922 వరకు జాతీయోద్యమాలతో పాటు మునగాల పరగణా నడిగూడెంలో జమీందారు రాజా బహదూర్ నాయని రంగారావు కోరిక మేరకు, నడిగూడెంలో నివాసముండి, పత్తి మొక్కలలోని మేలు రకముల పరిశోధనలో వినియోగించారు. నడిగూడెంలో వ్యవసాయ క్షేత్రాన్ని నిర్మించాడు. ఈ పరిశోధనలలో "కంబోడియా పత్తి" అను ఒక ప్రత్యేక రకమైన పత్తి మీద విశేష కృషి చేశారు.

అయితే వెంకయ్య జీవిత చరమాంకం దయనీయ స్థితిలో ముగిసింది. 1960 లో భారత ప్రభుత్వం భూగర్భ ఖనిజాలు సంస్థ సలహాదారునిగా వెంకయ్యకు ఇచ్చే గౌరవ వేతనాన్ని సైతం నిలిపి వేసింది. వృద్ధాప్యంలో ఆర్థిక బాధలు ఆయనను చుట్టు ముట్టాయి. మిలటరీలో పని చేసినందుకు విజయవాడ చిట్టినగరులో ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో, ఆయన గుడిసె వేసుకొని దారిద్ర్య జీవితాన్ని గడపవలసి వచ్చింది. జీవితాంతం దేశం కొరకు, స్వాతంత్ర్యం కొరకు పోరాడిన వెంకయ్య చివరి రోజుల్లో తిండికి కూడా మొహం వాచి, నానా అగచాట్లు పడినట్లు ' త్రివేణి ' సంపాదకులు డా. భావరాజు నరసింహారావు పేర్కొన్నారు. అంతిమదశలో విజయవాడలో డా. కె.ఎల్.రావు, డా.టి.వి.ఎస్.చలపతిరావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు మున్నగు పెద్దలు 1963 జనవరి 15న వెంకయ్యను సత్కరించి, కొంత నిధిని అందించారు. కన్నుమూసే ముందు ఆయన చివరి కోరికను వెల్లడిస్తూ " నా అంత్య దశ సమీపించింది. నేను చనిపోయిన తర్వాత త్రివర్ణ పతాకాన్ని నా భౌతిక కాయంపై కప్పండి. శ్మశానానికి చేరిన తర్వాత ఆ పతాకం తీసి అక్కడ ఉన్న రావి చెట్టుకు కట్టండి. ఇది నా తుది కోరిక " అన్నారు. ఆత్మాభిమానానికి మారుపేరైన వెంకయ్య, కడు పేదరికాన్ని అనుభవిస్తూ, 1963 జూలై 4న విజయవాడలో తుది శ్వాస వదిలారు. 1964 లో జూలైలో నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, వెంకయ్య చిత్రపటాన్ని ఆవిష్కరించినా, విజయవాడ గాంధీ హాల్ నందు విగ్రహావిష్కరణ జరిగినా, భారతీయులు ఆచంద్ర తారార్కం గుర్తుంచు కోవలసిన పింగళి వెంకయ్యకు... రావలసిన గౌరవం రాకపోవడం నిజంగా బాధాకరం. గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదులో ట్యాంక్ బండ్ పై ఆయన కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేసి ఆయన దర్శన భాగ్యం ప్రజలకు లభింపజేసి, కొంతలో కొంతైనా ప్రజలకు గుర్తుండేలా చేసింది.

# పండుటాకులకు భరోసా డాక్టర్.ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజులు ఖాదర్ భాష

**రాయచోటి ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ ఎన్టీఆర్ భరోసా పింఛన్ లు పండుటాకులకు, వితంతువులకు వికలాంగులకు కొండంత భరోసానిస్తున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ భాష పేర్కొన్నారు. శుక్రవారం నాడు అయన గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశానుసారం గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని మార్కెట్ వీధిలో వృద్ధులకు,వితంతువులకు,వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను 3000 నుండి ఒక్కసారిగా 4000 వేలకు పెంచి ఇవ్వడమే కాకుండా ప్రతినెలా ఒకటవ తేదీన వారికి అందిస్తున్నారని వికలాంగులకు 6000 దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు 15వేల రూపాయలు ఇస్తున్నారని చెప్పారు.అలాగే గత వైసిపి ప్రభుత్వంలో ధ్వంసమైన అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని కొనియాడారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళు తున్నారని తెలిపారు.అలాగే గత వైసిపి. ప్రభుత్వంలో ఆగిపోయిన. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పరుగులు పెట్టించడమే కాకుండా రాజధాని అమరావతిని అంచలంచెలుగా అభివృద్ధి చేసేందుకు అన్ని రకాల చర్యలు వేగంగా జరుగుతున్నాయన్నారు. దీనికి తోడు నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా పలు రంగాలలో శిక్షణ ఇవ్వడమే కాకుండా జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా నిలుస్తోందన్నారు.అలాగే మైనార్టీలకు కొండంత అండగా నిలుస్తూ మసీదుల్లో పనిచేసే ఇమామ్ లు,మౌజన్ లకు జీతాలు ఇవ్వడమే కాకుండా అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు.ఇలా చెప్పుకుంటూ పోతే గత వైసిపి ప్రభుత్వంలో ధ్వంసమైన అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతూ అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారని చెప్పారు. అత్యధిక మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కుటుంబం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు



తీసుకెళ్తుంటే అది చూసి ఓర్వలేని వైసిపి నేతలు ప్రజల్లో ఉనికి కోసం ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా కూటమి ప్రభుత్వం పోలవరాన్ని పూర్తి చేయడం,రాజధాని అమరావతిని నిర్మించడం,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ 2029 లో తిరిగి అధికారంలోకి రావడం తద్యమన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఆంజనేయులు తెలుగుదేశం పార్టీ నాయకులు సికిందర్ బేగ్. గయాస్ మహబూబా అలీ ఖాన్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ ధర్మ పరిషత్ సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా, హిందువుగా మారిన బోధ శివ భద్ర రావు కు సత్కారం

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగ్గంపేట గ్రామానికి చెందిన బోధ శివ భద్ర రావు తన తప్పును తెలుసుకొని పరివర్తన చెంది క్రిస్టియన్ మతం వీడి తిరిగి సొంత ఇంటికి హిందూ ధర్మంలోకి సనాతన ధర్మం విలువలు సాంప్రదాయాలు తెలుసుకొని, మనం మన పూర్వీకులు హిందూ ధర్మంలోని పుట్టాము మన దేశం హిందువు దేశం హిందువుగా ఉంటేనే ఆ భగవంతుని యొక్క ఆశీస్సులు అలాగే ధర్మ మార్గంలో నడుస్తాము మంచి ఆలోచనలు మంచి ప్రవర్తన మంచి బుద్ధి కలుగుతుందని తెలుసుకొని కుటుంబ సమేతంగా హిందూ ధర్మం లోకి రావడం జరిగింది ,వారిని భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ముందుగా సోమాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద వారికి ప్రత్యేక పూజలు చేయించి, భారతీయ ధర్మ పరిషత్ ఆఫీస్ దగ్గర, వారిని సత్కరించి వారు ధర్మ మార్గంలో సనాతన ధర్మం వైపు నడవాలని మానవ జీవితాలను మార్చగలిగే శక్తివంతమైన భగవద్గీత పుస్తకం వారికి ఇచ్చి వారిని ధర్మ మార్గంలో ధర్మ రక్షణకై సనాతన ధర్మం కోసం పాటుపడాలని కోరుతూ వారిని అభినందించి శివ కుమార్ మాతోపాటు హిందూ ధర్మ మార్గంలో సనాతన ధర్మం వైపు నడవాలని కోరుతూ వారినినాగేంద్రచౌదరిఅభినందించారు. ముందుగా దేశంలోని వివిధ హిందూ దేవాలయాలు దర్శించుకున్నామని అనేక ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచిన నాగేంద్ర చౌదరి చేస్తున్న సేవలను ఈ సందర్భంగా అభినందించిన శివ భద్ర రావు. ఈ కార్యక్రమంలో బద్ది సురేష్, రెడ్డి సాయి,



ప్రసాద్, ముచ్చుపల్లి వీర్రాజు, సాయికుమార్, స్వామి పలువురు భక్తులు పాల్గొన్నారు.

# ఏ వన్ ఫిల్టర్ వాటర్, వాటర్ సర్వీసింగ్ సెంటర్ ల ను ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ







**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట శివారు జాతీయ రహదారి వద్ద ఐ వీరబాబు, నూతనంగా ఏర్పాటు చేసిన ఏ వన్ ఫిల్టర్ వాటర్, వాటర్ సర్వీసింగ్ సెంటర్ లను జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వశక్తితో పైకి రావాలని ఉద్దేశంతో వీరబాబు నూతనంగా ఏర్పాటు చేసిన ఏ వన్ శుద్ధి చేసిన మంచినీరు పంపిణీ కేంద్రంతోపాటు వాటర్ సర్వీసింగ్ సెంటర్ ని కూడా పెట్టి తను జీవిస్తూనే మరికొందరికి జీవనోపాధి కల్పించడం చాలా అభినందించదగ్గ విషయమని వీరబాబు ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి పొందే విధంగా అడుగులు వేయాలని దానికి ప్రభుత్వం నుంచి కూడా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. వీరి నూతన వ్యాపారం దినదిన అభివృద్ధి చెంది మరి అంత ఉన్నత స్థితికి వెళ్లాలని దీవించారు. మరో అతిథి కందుల చిట్టిబాబు మాట్లాడుతూ తన కాళ్ళపై తాను నిలబడాలని ఉద్దేశంతో చేస్తున్న ఈ యొక్క చిరు ప్రయత్నం విజయవంతమై పలువురికి ఉపాధి కల్పించే స్థాయికి వీరబాబు వెళ్లాలని ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో రాగంపేట సొసైటీ చైర్మన్ కందుల కొండయ్య చౌదరి (బాబ్జి) రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, మురారి ఉప సర్పంచ్, క్లస్టర్ ఇంచార్జ్ జాస్తి వసంత్, ఉప్పలపాడు సర్పంచ్ అడబాల ఆంజనేయులు, టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి నీలాద్రి రావు పేట గ్రామ టిడిపి అధ్యక్షు కురుకూరి వీర వెంకట చౌదరి, కంటే సురేంద్ర, కందుల వినయ్, ఉండవల్లి వరప్రసాద్. మండపాక అప్పన్న దొర,పైడిమళ్ల సురేంద్ర, యం యోబు లాజరస్, వెలిశెట్టి రాంబాబు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ తిరుపతి జిల్లా ద్వితీయ మహాసభను జయప్రదం చెయ్యండి

గోడపత్రిక ఆవిష్కరణలో వైఎస్ మణి

**ఆగస్ట్ 1 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి (** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శతవసంతాల వేడుకల్లో భాగంగా సీపీఐ తిరుపతి జిల్లా ద్వితీయ మహాసభ ఈ నెల 3,4 తేదీలల్లో సూళ్లూరుపేట లో జరగనున్నదని సీపీఐ రేణిగుంట మండల కార్యదర్శి వై ఎస్ మణి తెలిపారు. ఈ మేరకు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీడీపీ కూటమి ప్రభుత్వాలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ పరిపాలన సాగిస్తున్నాయని విమర్శించారు. నాటి వైసీపీ ప్రభుత్వంలో స్మార్ట్ విద్యుత్ మీటర్లు అమార్చడాన్ని ఖండించిన నాటి ప్రతిపక్ష నేటి అధికార పార్టీ నేడు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడాన్ని ఏ విదంగా అర్థం చేసుకోవాలో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలపట్ల అమితప్రేమ కనబర్చి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారంలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని అన్నారు. ఈ మహాసభలో స్థానిక సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని, సంఘటిత, అసంఘటిత



కార్మికులు, ప్రజా సంఘాల నేతలు అధిక సంఖ్యలో పాల్గొని 3న జరిగే ప్రజా ప్రదర్శనను, బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. హాజరుకానున్న అగ్రనాయకత్వం మహాసభ సందర్భంగా సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు జల్లి విల్సన్, కత్తి నరసింహారెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ రామానాయుడు, వి విజయలక్ష్మి తదితరులు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత మురళి రేణిగుంట ఏఐటియుసి మండల కార్యదర్శి వి కార్తీక్ , సుబ్బరాజు,చంద్రకళ ,సెల్మా రమణ, భాను,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

జిల్లా వ్యాప్తంగా 218285 ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

ఈ నెల నుండి నూతనంగా మంజూరైన 3987 వితంతు పింఛన్లు

రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖల మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

అన్నమయ్య జిల్లా, రాయచోటిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రివర్యులు



**రాయచోటి, ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖల మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం ఉదయం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సంక్షేమానికి ఆద్యుడు నారా చంద్రబాబు నాయుడు గారిని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా నేడు 218285 పింఛన్లను అందిస్తున్నామన్నారు. అన్నమయ్య జిల్లాలో ఈ నెల నుండి 3987 నూతన వితంతు పింఛన్లు మంజూరు చేశామని గత నెల వరకు 2,14,298 పింఛన్లు అందజేయబడేవని ఈ నెల నుండి వీటికి అదనంగా వితంతు పింఛన్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,18,285 పింఛన్లను ఆగస్టు ఒకటో తారీఖున లబ్ధిదారుల ఇంటి వద్దనే అందజేయబడుతున్నాయన్నారు.ద

## మదనపల్లెలో జోరుగా వాహనాల తనిఖీలు



**మదనపల్లె ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో శుక్రవారం ఉదయం డిఎస్పి మహేంద్ర నేతృత్వంలో పోలీసులు జోరుగా వాహనాల తనిఖీలు చేపట్టారు. అసాంఘిక కార్యకలాపాల కు అడ్డుకట్ట వ్యాయాలన్న ఉద్దేశంతో మదనపల్లిలో ప్రతిరోజు ప్రధాన కోడలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు డిఎస్పి తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానిక బీసెంట్ సర్కిల్ వద్ద ట్రాఫిక్ సిఐ మోహన్ కుమార్, 1టౌన్, 2టౌన్ సిఐ రామచంద్ర, ఎస్సై లతో కలిసి తనిఖీలుచేశారు

## నేటినుంచి స్పౌజ్ (నూతన వితంతు) పింఛన్లు...



**ఆగస్ట్ 1 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** కూటమి ప్రభుత్వం నూతన వితంతువు (స్పౌజ్ )పింఛన్లు మంజూరులకు చర్యలు తీసుకుంది. తెలుగుదేశం ప్రభుత్వం కొలువుతీరిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం మేరకు శుక్రవారం నుంచి జిల్లాలో నూతన వితంతు పింఛన్లు అందుకున్నారు. ఇందులో భాగంగా రేణిగుంట మండలంలో 200కు పైగా నూతన వితంతు పింఛలను రేణిగుంట పట్టణంలోనే 25 నూతన పింఛన్లను అందజేసినట్లు రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా మరియు అధికారులు తెలిపారు. శుక్రవారం ఉదయాన్నే పింఛన్దారులకు అధికారులు నాయకుల ఆధ్వర్యంలో నగదును అందజేశారు. ఈ సందర్భంగా రేణిగుంట తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా మాట్లాడుతూ సామాజిక పింఛన్లు తీసుకునే వ్యక్తి మరణిస్తే ఆయనపై ఆధారపడే భార్యకు ఆ మొత్తం ఇచ్చే గత వైకాపా ప్రభుత్వం మొండి చేయి చూపించింది అన్నారు ఇప్పటివరకు భర్త చనిపోయిన తర్వాత పెన్షన్ రాక ఎదురుచూపులు చూస్తున్న వితంతువుల కష్టాలు తీరాయి అన్నారు వారి పెన్షన్ ల పై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని భర్త చనిపోయిన భార్యకు ఇకపై ఈ నెల నుండి అదే పెన్షన్ కొనసాగుతుందని దీనిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పౌజ్ కేటగిరీ పేరుతో కీలక నిర్ణయం తీసుకోవడంపై పెన్షన్ దారులు ఇది మంచి ప్రభుత్వం అంటూ పెన్షన్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇన్చార్జ్ ప్రభురావు, పంచాయతీ ఈవో మాధవి లత, సానిటరీ ఇన్స్పెక్టర్ రవి, కన్నా రెడ్డి, హామీద,తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు' సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి..



**సారవకోట ఆగస్టు 01 ప్రజా జ్యోతి న్యూస్** నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం కొత్తూరు, కోతడ్డపనస, గడ్డిపేట మరియు చీడిపూడి తదితర ప్రాంతాల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉన్నామని, ఈ దిశగా ఎన్టీఆర్ పెన్షన్ నగదు పెంచి,కొత్త పెన్షన్ మంజూరు మరియు పంపిణీ కార్యక్రమం, తల్లికి వందనం ద్వారా 78 లక్షల మంది విద్యార్థుల తల్లి అకౌంట్ కి నగదు పంపిణీ, ఆగస్టు 15 మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, ఆగస్టు రెండో తేదీన అన్నదాత సుఖీభవ ద్వారా 46,85,838 మంది రైతులు కు మొదటి విడత జమ , ప్రజలను భయభ్రాంతులను చేసే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు నాయుడు శ్రమిస్తున్నారని సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అన్నారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి మై టీడీపీ యాప్ లో స్వయంగా రిజిస్ట్రేషన్ చేసి పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోర ధర్మారావు, వరుదు గోవిందరావు, బోర త్రినాధ్,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు



**కొత్తూరు ఆగస్టు 01, ప్రజా జ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు సూచనలు మేరకు పాతపట్నం నియోజకవర్గం సీనియర్ నాయకులు లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు కొత్తూరు మండల కేంద్రంలో కొత్తగా మంజూరు అయిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం లో పౌజ్ పెన్షన్స్ పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లోతుగెడ్డ లక్ష్మీ నారాయణ నాయుడు ,కోయిలాపు సంజీవరావు, ఎంపిటిసి చీకటి వీర్రాజు, చల్ల ధర్మారావు, తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు పంచాయతీ అధికారులు పాల్గొనడం జరిగింది.

# అవినీతిలో కింగ్ జగన్మోహన్ రెడ్డి..

ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా జగన్ కు ఇంకా బుద్ధి రాలేదు..
జగన్ తప్పు తెలుసుకోకపోతే ఓట్లు కాదు కదా ప్రజలు రోడ్లమీద కూడా తిరగనివ్వరు..
జగన్ అవినీతి పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్ళింది..
పక్క ఆధారాలతోనే లిక్కర్ స్కామ్ లో చెవిరెడ్డి అరెస్టు..
భారతదేశంలో నెంబర్ వన్ ముఖ్యమంత్రి చంద్రబాబు..
టెక్నాలజీ, అభివృద్ధికి కేరాఫ్ అడ్రెస్ సి ఎం చంద్రబాబు..
తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.

**ఆగస్ట్ 1 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి అవినీతి పాలనను చిత్కారించుకుని 151 ఎమ్మెల్యే సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేసినా ఇంకను జగన్మోహన్ రెడ్డికి బుద్ధి రాలేదని, జగన్మోహన్ రెడ్డి తన వ్యవహార శైలిని మార్చుకోకపోతే ప్రజలు ఓట్లు కాదు కదా కనీసం రోడ్లమీద కూడా తిరగనివ్వరని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం తన స్వగృహంలో తుడా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై నిప్పులు చెరిగారు. అవినీతి పరులను, దొంగలను, సంస్కారం లేని వ్యక్తులను వెనకేసుకొచ్చే జగన్మోహన్ రెడ్డికి ముఖ్యంత్రి చంద్రబాబును, కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదన్నారు. ఒక మహిళ శాసనసభ్యురాలని అసభ్యకరంగా మాట్లాడి, వ్యక్తిగతంగా దూషించిన ప్రసన్నకుమార్ రెడ్డిని, ఒక తల్లిని అనరాని మాటలను అని వ్యక్తిగత దూషణలు చేసిన వల్లభనేని వంశీ లను పరామర్శించడానికి జగన్మోహన్ రెడ్డి రావడం విడ్డూరంగా ఉందన్నారు. వాళ్ళు ఏమన్నా గాంధీలు నెహ్రూలా అని ఏద్దేవా చేశారు. తన కారు కింద పడి మృతి చెందిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించలేని జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ అయిన గంజాయి ముఠా నాయకులను, రౌడీ షీటర్ లను,మదమెక్కి స్త్రీలను అగౌరవంగా మాట్లాడుతున్న సంస్కారం లేని నాయకులను పరామర్శించడం ఏంటని ప్రశ్నించారు. టీ దుకాణాలు మొదలు మల్టీ నేషనల్ కంపెనీల నుంచి వైసీపీ హయాంలో ఆ పార్టీ నాయకులు కలెక్షన్లు వసూలు చేశారని ఇవ్వని కంపెనీలను బెదిరించి రాష్ట్రం వదిలి వెళ్ళే విధంగా చేశారని వారి అవినీతిలో జగన్మోహన్ రెడ్డికి కూడా వాటా వెళ్లిందని ఆరోపించారు. 2019 నుంచి 2024 వరకు ప్యాలెస్ లో కూర్చొని పరిపాలన సాగించిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని దోచుకుని దాచుకున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేక బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి తో పాటు ఆ పార్టీ నాయకులకు కూడా తన వ్యవహార శైలిని మార్చుకోకుండా తాము మళ్లీ అధికారంలోకి వస్తే ఎవరిని వదలం, కేసులు పెడతామంటూ బెదిరించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని వారికి ఓట్లు వేసే పరిస్థితి ఉండకపోగా రోడ్ల పైన కూడా తిరగనివ్వరని హెచ్చరించారు. దేశంలోని అతిపెద్ద కుంభకోణాలలో ఒకటైన రాష్ట్రంలో జరిగిన లిక్కర్ స్కాం కుంభకోణంలో ప్రజాధనాన్ని వాటాలు వేసుకొని వైసిపి నాయకులు పంచుకున్నారని విమర్శించారు. ప్రతినెలా 500 కోట్లు దోచేశారన్నారు. ఈ లిక్కర్ స్కామ్ లో చంద్రగిరి మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని పక్క ఆధారాలతోనే అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఆయన పీఏ లు, గన్ మ్యాన్ లు ఎక్కడెక్కడ డబ్బులు తీసుకొచ్చారు ఎక్కడ దాచిపెట్టారు ఎవరెవరికి ఇచ్చారు వారి వాహనాలు ఎక్కడ తిరిగాయి సాటిలైట్ ఆధారాలు సైతం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర



ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి లోకేష్ లు అహర్నిశలు ప్రజా సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధిని కోరుకుంటూ దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడులను తీసుకువస్తున్నారని కొనియాడారు. 2014లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేణిగుంట సమీపంలో తీసుకువచ్చిన అనేక కంపెనీలు నేటికీ వేలాదిమందికి ఉపాధి కల్పిస్తున్నాయని గుర్తు చేశారు. భారతదేశంలో నెంబర్ వన్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు సేవలను అందిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో మహిళలు, పౌరులు వ్యాపారవేత్తలు అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని అయితే జగన్మోహన్ రెడ్డి తన ఉనికి కోసం పరామర్శల పేరుతో తిరుగుతూ రాష్ట్రంలో అలజడి సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్మోహన్ రెడ్డి ఇలానే వ్యవహరిస్తే ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# తిరుపతి జిల్లాలో ఆయుష్ సేవలను మరింత బలోపేతం చేయాలి

## ఎంపి గురుమూర్తి

**ఆగస్ట్ 1 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ఆయుష్ వ్యవస్థల అభివృద్ధి, ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాల గురించి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి శుక్రవారం పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వాన్ని వివరాలు కోరారు. ఇందుకు కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ సమాధానం ఇచ్చారు. ప్రజా ఆరోగ్యం రాష్ట్రాల పరిధిలోకి వస్తుందని, ఆయుష్ రంగంలో అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాల్సిన అవసరం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ ఆయుష్ మిషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల తీసుకునే చర్యలకు అన్ని విధాలుగా సహాయం అందిస్తోందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి వచ్చిన ప్రతిపాదనల ఆధారంగా గత ఐదు సంవత్సరాల్లో రూ.28.82 కోట్ల మేర కేంద్ర నిధులు విడుదలైనట్టు మంత్రి తెలిపారు. ఈ నిధులతో కాకినాడ, విశాఖపట్నంలో రెండు 50 పడకల సమీకృత ఆయుష్ ఆసుపత్రుల ఏర్పాటుకు ఆమోదం లభించిందని, మరో నాలుగు ఆయుష్ ఆసుపత్రుల మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం మద్దతు ఇచ్చినట్టు చెప్పారు. అదే సమయంలో ఐదు ఆయుష్ ప్రజా ఆరోగ్య కార్యక్రమాలకు కూడా సహకారం అందించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 126 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, 92 కో-లొకేటెడ్ ఆయుష్ కేంద్రాల్లో ప్రతి సంవత్సరం ముఖ్యమైన ఆయుష్ మందుల సరఫరాకు కేంద్రం ద్వారా మద్దతు లభించిందని మంత్రి వివరించారు. అంతేకాక, ఒక కొత్త ఆయుష్ విద్యాసంస్థ ఏర్పాటుతో పాటు, రెండు పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి సహాయం అందించామని తెలిపారు. తిరుపతి జిల్లాలోని చెంగనగుంట రూ.9.08 లక్షలు, కురుగొండ రూ.8.62 లక్షలు, మోమిడి రూ.8.01 లక్షలు, మంగళం ప్రాజెక్టుకు రూ.8.29 లక్షల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు. ఈ నాలుగు కేంద్రాల ద్వారా ఏప్రిల్ 2024 నుండి జూన్ 2025 వరకు మొత్తం 25,173 మంది లబ్ధిదారులు ఆయుష్ సేవలు పొందారని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు ద్వారా ఇటీవల తిరుపతి జిల్లాలోని రాస్-కృషి విజ్ఞాన కేంద్రంలో "నన్నారి సాగు, కోత తర్వాత నిర్వహణ, మార్కెటింగ్ అవకాశాలు" అనే




అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడిందని, దాని ద్వారా సుమారు 60 మంది రైతులు లబ్ధి పొందారని తెలిపారు. అలాగే తిరుపతి జిల్లాలో ఒక హెర్బల్ గార్డెన్ ఏర్పాటుకు రూ.10.80 లక్షలు, అశ్వగంధ మొక్కల ప్రచారానికి రూ.18.90 లక్షలు ఆర్థిక సహాయం అందించబడిందని కేంద్ర మంత్రి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ మద్దిల గురుమూర్తి ఆయుష్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి విస్తృతమన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మరింత విస్తృత సేవలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కోరారు.

# త్రాగునీరు ఇవ్వకుండా కాలక్షేపము చేసి ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదు .





**పాతపట్నం ఆగస్టు 01, ప్రజా జ్యోతి న్యూస్..** త్రాగునీరు సమస్య పరిష్కరించాలని సుదీర్ఘ కాలము నుండి శ్రమిస్తున్న నా శ్రమకు ఫలితంగా బోరుబావును తవ్వి ఇంతకాలం అవుతున్నా రకరకాలైన కారణాలతో కాలక్షేపం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని వీలైనంత తొందరలోనే త్రాగునీరుని ఇవ్వాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సమాజసేవకుడు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు బి.నారాయణమూర్తి సంబంధిత అధికారులను కోరారు పాతపట్నం మేజర్ పంచాయతీ లో ఉన్న బాలాజీ నగర్ రెండవ వీధిలో త్రాగునీటి సరఫరా ఉన్నప్పుడు కూడా ఆ వీధిలోనే ఉన్న ఎత్తయిన ప్రాంతంలో త్రాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్య పరిష్కరించాలని పంచాయతీ ఈవో ని కోరడం జరిగింది అందుకు ప్రస్తుతం ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున ఈ సమస్య పరిష్కారం సాధ్యం కాదని ఎన్నికల తరువాత పరిష్కరించడం జరుగుతుందని వారు హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న పైపులు ద్వారానే నీరు ఇవ్వడం ఎన్నికల నిబంధన ల లోనికి రావని ఆ పైపుల ద్వారా అయినా లేదా వాహనాల ద్వారా అయినా నీరు ఇవ్వాలని కోరిన అందుకు వారు అంగీకరించనందున ఇదే విషయాన్ని స్థానిక సంబంధిత అధికారుల నుండి జిల్లా పంచాయతీ కార్యాలయ సూపరిండెంట్ వరకు ఉన్న అధికారులకు వారి వారి కార్యాలయాలకు వెళ్లి కోరడం జరిగింది అందుకు వారు నా అభిప్రాయంతో ఏకీభవిస్తూ త్రాగునీరు ఇవ్వవలసిన బాధ్యత మనదని ఏదో ఒక విధముగా ఇవ్వాలని ఆదేశించిన పంచాయతీ ఈవో వారి ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోనందున ఆ ప్రాంత మహిళలతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారికి ఫిర్యాదు చేయడం జరిగింది వారి ఆదేశాల మేరకు కొద్ది రోజులు మాత్రమే వాహనాల ద్వారా నీరు ఇచ్చి నిలిపివేయడం జరిగింది ఇదే విషయమై తహసిల్దారి వారి కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మరల ఫిర్యాదు చేయడం జరిగింది అందుకు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఈ సమస్య పరిష్కారం కోసం ఆ ప్రాంతంలోనే బోరుబావిన తవ్వి నీరు ఇవ్వడం కోసం ఐదు లక్షల రూపాయల వ్యయ అంచనాల నివేదికను తయారుచేసి పంచాయతీ ఈవో కి ఎండిఓ కి ఇస్తే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చినప్పటికీ వారు ఎవ్వరు మాకు సంబంధం లేదు అన్నట్టు వ్యవహరిస్తున్నారు ఉండడంతో జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఐఏఎస్ ని పలు దఫాలు ఫిర్యాదులు చేయడం జరిగింది అందుకు ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని వారి ఆదేశాల మేరకు ఆ వీధికి ఆనుకొని ఉన్న ప్రాంతంలోనే బోరుబావిని తవ్వి అత్యంత శక్తివంతమైన మోటారు పంపును అమర్చి ఆ వీధిలో ఉన్న ఎత్తైన ప్రాంతాలకు మీరు ఇవ్వడం జరుగుతుందని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు హామీ ఇచ్చి బోరు బావిని తవ్వి నాణ్యతలేని మోటారు పంపును అమర్చి ఇంత కాలం అవుతున్నా ఆ ప్రాంత ప్రజలకు మీరు ఇవ్వక పోవడానికి గల కారణాలను అడగడం జరిగిందని అందుకు ప్రస్తుతం బోరుబావికి అమర్చిన మోటారు పంపు సామర్థ్యం సరిపోనందున ఆ ఎత్తైన ప్రాంతాలకు నీరు వెళ్లడం లేదని అతి త్వరలో శక్తివంతమైన మోటారు పంపు ను అమర్చి ఆ ప్రాంతాలకు నీటి సరఫరా చేయడం జరుగుతుంది అని ఆర్డబ్ల్యు అధికారులు హామీ ఇచ్చారని అన్నారు. అందుకు ఆనాడే ఈ సమస్య పరిష్కారానికి మీరంతా హామీ ఇచ్చిన ఈనాటి వరకు కూడా ఆ సమస్య పరిష్కరించకుండా ఈ విధంగా కాలయాపన చేస్తూ ప్రజలకు ఇబ్బందులు పెట్టడం సరికాదని వీలైనంత తొందరలోనే ఈ సమస్య పరిష్కరించాలని కోరడం జరిగిందని అందుకు వారు సానుకూలంగా స్పందించారు అని బి నారాయణమూర్తి అన్నారు.

## గురుకులంలో మిగులు సీట్ల భర్తీకి ఆహ్వానం..




**పాతపట్నం ఆగస్టు 01 ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి నేరుగా ప్రవేశాలు కల్పించినట్లు ప్రిన్సిపల్ పి.పద్మావతి శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. 5,6,7, 10, తరగతితో పాటు ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఎస్సీ కేటగిరీలో సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఐదో తరగతిలో 34 ఆరో తరగతిలో 13 ఏడో తరగతిలో 18 పదవ తరగతిలో 4 ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసిలో 1 ఎంపీసీలో 12 ఖాళీగా ఉన్నాయని అర్హులైన విద్యార్థులు నేరుగా ప్రిన్సిపాల్ ను సంప్రదించి ప్రవేశాలు పొందవచ్చు అని తెలిపారు. వివరాలకు 8374523273, 9573705525 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## సుపరిపాలనకు తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం



**రాయచోటి ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** తెలుగుదేశం తోనే గ్రామ అభివృద్ధి - టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కసినేని మహేంద్ర నాయుడు, బూత్ ఇంచార్జ్ శివ ప్రసాద్ నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారి మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ( యువగళం రథసారథి) నారా లోకేష్ గారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారి సూచనల మేరకు మాధవరం గ్రామం కంచర పల్లి, వెంకటపురం లో బూత్ ఇంచార్జ్ శివ కుమార్ పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను,చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, ఏడాదికాలంగా నెరవేర్చిన హామీలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు . ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాయల మనోహర, శ్రీను, నరసింహులు, రామలింగ రెడ్డి, తెలుగుదేశం పార్టీ గ్రామకార్యకర్తలు పాల్గొన్నారు.ద

## గుంజవరం గ్రామంలో లబ్దిదారులకు పెన్షన్లు అందజేసిన...

**ప్రగడపల్లి సర్పంచ్ కలుం బాపిరాజు**



**పోలవరం ప్రజ జ్యోతి న్యూస్ ఆగష్టు 1** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ సామాజిక భరోసా నెలవారి పింఛన్ల పథకంలో భాగంగా శుక్రవారం ప్రగడపల్లి సర్పంచ్ కలుం బాపిరాజు గుంజవరం గ్రామంలో లబ్దిదారులకు పింఛన్లు అందజేశారు. ప్రతి నెల సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు లబ్దిదారుల ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, వార్డు నెంబర్లు, సచివాలయ సిబ్బంది, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## స్పౌజ్ పెన్షన్లను పంపిణీ చేసిన...

**ఏపీ ట్రైకర్ చైర్మన్, బోరగం శ్రీనివాసులు కూటమి నాయకులు**



**పోలవరం ప్రజ జ్యోతి న్యూస్ ఆగష్టు 1** పోలవరం మండలంలో కొత్తగా మంజూరు అయిన స్పౌజ్ పెన్షన్లను ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస్ బాబు, ఆధ్వర్యంలో పోలవరం మండలం నందు అన్ని గ్రామాలలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, సర్పంచ్ పొడుం. పుష్ప, పాల్గొన్నారు. అనంతరం వారి చేతుల మీదుగా స్పౌజ్ పెన్షన్లను శుక్రవారం నాడు పెన్షన్ దారులకు ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని, సీనియర్ నాయకులు కొణతాల. ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు పాదం. ప్రసాద్, నల్ల. రాంబాబు, మంగిన. కొండ,బీజేపీ నాయకురాలు బోరగం. వెంకట లక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్,కూటమి నాయకులు, సర్పంచులు మరియు వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో నిత్య అన్నదానానికి విరాళం అందించిన ఆర్టీసీ ఇన్చార్జి కంట్రోలర్ మురళీకృష్ణ



**గుంతకల్లు ఆగస్టు 1 (ప్రజా జ్యోతి):**శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవాలయం సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు తిరునామం ఆకారంలో నిర్మాణం జరగడం అద్భుతమని పట్టణానికి చెందిన ఆర్టీసీ ఇన్చార్జి కంట్రోలర్ మురళీకృష్ణ కృష్ణవేణి దంపతులు కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయాన్ని వారు కుటుంబ సమేతంగా దర్శించుకున్నామ న్నారు. ఈ సందర్భంగా వారు దేవాలయ సన్నిధిలో జరిగే నిత్య అన్న ప్రసాద వితరణకు వారి వంతుగా రూ. 5116 ను దేవాలయ సహ వ్యవస్థాపకు లు తలారి తేజకు అందజేశా రు.కవి రత్న దాదన చిన్నయ్య స్మారకార్థం విరాళాన్ని అందజే శామన్నారు. కొనియాడారు. మురళీకృష్ణ దంపతులను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. అర్చకులు కేశవ వారికి ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి సుధాకర్ ఓంశాంతి ప్రసాద్ మల్లికార్జున స్వామి మురళి శివ వర్ధన్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల సాధనే లక్ష్యంగా పని చేస్తున్నాం

పత్రికా ప్రకటన

**ఏ.పీ. సర్వతో ముఖాభివృద్ధికి కేంద్రం సహకరిస్తున్న తీరు అభినందనీయం..**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**ఆగస్ట్ 1 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి(** ఆంధ్రప్రదేశ్ హక్కులు, ప్రయోజనాల సాధనే లక్ష్యంగా.. ఏపీ కూటమి ఎంపీల బృందం పనిచేస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలియజేశారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీ పార్లమెంటు సమావేశాలు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..., ఏ.పీ. సర్వతో ముఖాభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం.., శాఖల వారీగా.., అందిస్తున్న తోడ్పాటు అభినందినీయమని ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో కొనియాడారు. ఇదే మోడీ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు.., ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో చిత్తూరు పార్లమెంట్ ను ప్రగతి పథం వైపు అడుగులేయించాలన్నదే తన సంకల్పమన్నారు. ఈ నేపథ్యంలోనే లోకసభలో ఏపీ కూటమి ఎంపీల బృందం తమ వాణిని వినిపిస్తోందన్నారు. రోస్పేస్ ఇండస్ట్రీ, స్పేస్ సిటీ, పోలవరం-బనకచర్ల, హంద్రీనీవాకు సంబంధించిన అంశాలను పార్లమెంటులో లేవనెత్తి.., కార్యరూపం దాల్చేవ్విధంగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. అదేవిధంగా రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు, అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు వంటి విషయాలను ఎన్డీఏ సర్కార్ ముందుంచి, ఫలితాలను రాబట్టే దిశగా ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు. అమరావతి అభివృద్ధికి సహకారం..,, మామిడిరైతుల సమస్యకు పరిష్కారమైన మార్గమైన మ్యాంగో బోర్డును ఏర్పాటు చేయాలనే డిమాండ్ ను కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, మామిడి రైతుల సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు, వారి కలను సాకారం చేసే దిశగా కృషి చేస్తున్నట్లు చిత్తూరు ఎంపీ వివరించారు.



# శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయములో ఆప్కో మెగా ఎగ్జిబిషన్ డిస్కౌంట్ సేల్స్





**ఆగస్ట్ 1 తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** ఆప్కో మెగా ఎగ్జిబిషన్ డిస్కౌంట్ సేల్స్ ను శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం లోని ఇందిరా ప్రియదర్శిని సిల్వర్ జూబ్లీ ఆడిటోరియంలో తేదీ 01.08.2025న వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమ వెన్నం చేతుల మీదుగా వేడుకగా ప్రారంభమైనది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజని సెరికల్చరల్ భాగాధిపతి ప్రొఫెసర్ సావిత్రి పీఆర్వో డాక్టర్ రజని ప్రొఫెసర్ సుజాత చేనేత మరియు జౌళీశాఖ అసిస్టెంట్ డైరక్టర్ రమేష్ ఆప్కో మండల వాణిజ్య అధికారి యన్.కోటేశ్వర రావు, విశ్వ విద్యాలయ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్ధినిలు ఆప్కో సిబ్బంది పాల్గొనగా ఆప్కో ఎగ్జిబిషన్ వేడుకగా ప్రారంభించడమైనది. ఈ సందర్భముగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమ వెన్నం గారు మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవము ఆగస్టు 7వ తేదీని పురస్కరించుకొని చేనేత అమ్మకములను మా విశ్వవిద్యాలయములో ప్రోత్సహిస్తున్నామని, విశ్వ విద్యాలయ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులందరూ ఆప్కో ఎగ్జిబిషన్ ను సందర్శించి చేనేతలను ప్రోత్సహించాలని కోరారు. చేనేత వస్త్రాలు మన సంస్కృతి సంప్రదాయములకు ప్రతీక అని, అందరూ చేనేత వస్త్రలు ధరించాలనే స్లోగన్ తో హ్యాండులూమ్ పవర్ వాక్ ను నిర్వహిస్తామని తెలిపారు. శావణ మాసము సందర్భముగా నిర్వహించు ఆప్కో వారు ఆప్కో మెగా ఎగ్జిబిషన్ డిస్కౌంట్ సేల్స్ ను తేదీ 01.08.2025 నుండి 07.08.2025 వరకు సమయము ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆప్కో మండల వాణిజ్య అధికారి యన్.కోటేశ్వరరావు తెలుపడమైనది. అమ్మకములపై 30 శాతం నుండి 50శాతం డిస్కౌంట్ వరకు యిస్తున్నట్లు తెలిపారు. ఎగ్జిబిషన్ రోజులలో ఈ డిస్కౌంట్ అవకాశం ప్రజలకు అందుబాటులో ఉంటుంది. అన్నిరకముల వస్త్రములపై 30 శాతం డిస్కౌంట్ మరియు ఎంపిక చేసిన వస్త్రాలపై 30 శాతం నుండి 50 శాతం వరకు డిస్కౌంట్ ఉంటుంది. ఆప్కోలో వివిధ రకాల పేరెన్నిక గన్న మంగళగిరి, బందరు, రాజమండ్రి, ఉప్పాడ, వెంకటగిరి, మాధవరం, చీరాల కాటన్ మరియు పట్టు చీరలు, డ్రస్ మెటీరియల్స్, రెడీమేడ్ షర్టులు, దుప్పట్లు, ధోవతులు, లుంగీలు, టవల్స్ మొదలగు అన్ని రకముల చేనేత వస్త్రములపై 30శాతం డిస్కౌంట్ యివ్వబడుచున్నది. రానున్న సెలవు దినాలలో కూడా ఆప్కో ఎగ్జిబిషన్ తెరచి ఉంటుందని, తిరుపతి నగర ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆప్కో మండల వాణిజ్య అధికారి యన్.కోటేశ్వరరావు తెలుపడమైనది. చేనేత వస్త్రాలను ధరించండి పర్యావరణాన్ని కాపాడండి. చేనేత వస్త్రాలను విరివిగా కొనండి చేనేత కళాకారులకు చేయూతనివ్వండి.

# మేనేజ్మెంట్ విభాగపు ఫలితాల్లో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల అద్భుత విజయం







**రాయచోటి ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి లోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల మేనేజ్మెంట్ విభాగం (ఎంబీఏ) విద్యార్థులు తమ ప్రతిభతో మరోసారి విశేషమైన విజయాన్ని అందుకున్నారు. ఇటీవల యూనివర్సిటీ విడుదల చేసిన ఎంబీఏ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ ఫలితాల్లో ఈ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి, అగ్ర స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో మాట్లాడుతూ,బి. అమృత 85 శాతం మార్కులతో ప్రథమ ర్యాంకు, ఎస్. రుమానా 81.62 శాతం మార్కులతో ద్వితీయ ర్యాంకు, డి. శ్రావణి 81.12 శాతం మార్కులతో తృతీయ ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రగాములుగా నిలిచారని వెల్లడించారు. ఈ ఘన విజయం విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత మరియు కళాశాల కల్పిస్తున్న విద్యా మౌలిక వసతుల ఫలితమని పేర్కొన్నారు. ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపక బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్క విద్యార్థికి నైపుణ్యాభివృద్ధికి అవసరమైన వర్క్షాప్‌లు, ఇంటర్న్షిప్‌లు, ప్లేస్మెంట్ శిక్షణలు మరియు పరిశ్రమలకు అనుగుణమైన శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అందిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులకు పఠనంలో అంకితభావం, క్రమశిక్షణ అవసరమని, ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. విజయం సాధించడానికి కృషి తప్పనిసరి అని, ఈ విజయవంతమైన విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని ఇతరులు కూడా ఉత్తమ ఫలితాల సాధనకు ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డా. వి. వెంకట రమణ, మేనేజ్మెంట్ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్, ఇతర అధ్యాపక బృందం విజయం సాధించిన విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు. వారు మేనేజ్మెంట్ విభాగ విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, కళాశాల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నతంగా తీసుకెళ్లే దిశగా కొనసాగుతామని పేర్కొన్నారు.శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎప్పటికప్పుడు విద్యా నాణ్యతను మెరుగుపరచడంలో ముందుండి, విద్యార్థుల భవిష్యత్తుకు మేలైన వేదికగా నిలుస్తోందని,ఈ విద్యా సంస్థలో విద్యను అభ్యసించడం ద్వారా విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యవృద్ధి, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన సామర్థ్యాల కలిగినవారిగా తీర్చిదిద్దబడుతున్నారని వారు తెలిపారు.

## నూతన డ్రైనేజీల నిర్మాణా నికి భూమి పూజ చేసిన గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు ఆగస్టు1 (ప్రజా జ్యోతి):**పట్టణంలోని 30 వ వార్డులో ధర్మవరం గేటు వద్ద డ్రైనేజీ కాలువ పూర్తిగా దెబ్బతిని మురికి నీరు పోవడం లేదని శుభోదయం మరియు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పర్యటించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం దృష్టికి రావడంతో శుక్రవారం పాత డ్రైనేజీ కాలువను తొలగించి నూతన డ్రైనేజీ కాలువ నిర్మాణం కొరకు 10,00,000 రూపాయలు విడుదల చేసి భూమి పూజ కార్యక్రమం చేసిన గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి.ఈ కార్యక్రమంలో బండారు ఆనంద్, గుజిరి ఖాజా,పజిలు, 30వ వార్డు ఇన్చార్జ్ అంజి, కౌన్సిలర్ చాముండేశ్వరి మరియు కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి అభిమానులను కార్యకర్తలను అడ్డుకోవడం దారుణం

**వైసీపీ నేత సింగం కృష్ణారెడ్డి**



**సిద్ధవటం ఆగస్టు 1( ప్రజా జ్యోతి న్యూస్ )** నెల్లూరు జిల్లాలో జగన్మోహన్ రెడ్డి పర్యటన లో పెద్ద ఎత్తున ప్రజలు ఘన స్వాగతం పలకడం కూటమి ప్రభుత్వానికి వణుకు పుట్టిందని అందుకే వైఎస్ఆర్సిపి కార్యకర్తలను పలు చోట్ల అడ్డగించారని వచ్చే ఎన్నికల్లో వైసిపి విజయకేతనం ఎగురవేస్తుందని వైఎస్ఆర్సిపి నాయకుడు సింగం కృష్ణారెడ్డి పేర్కొన్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని ఆయన పేదల పక్షపాతి అని ఆయన పేదరికం వలన విద్య ఆగిపోకూడదని ఫీజ్ రీయంబర్స్మెంట్ తెచ్చి ప్రతి ఇంటికి పెద్ద కొడుకు అయ్యాడని పేర్కొన్నారు పేదవాడు కూడా ఆరోగ్యంగా ఉండాలని ఉన్నత హాస్పిటల్ కి వెళ్లి వైద్యం చేయించుకోవాలని ఆరోగ్యశ్రీ పథకం అందించారనీ గుర్తు చేశారు ఒంటిమిట్ట మండలం జరగనున్న జడ్పిటిసి ఎన్నికల వైసిపి తరపున పోటీ చేస్తున్న నాయకుడు విజయం సాధించడం ఖాయమని ప్రజలు వైఎస్ఆర్సిపి రావాలని కోరుకుంటున్నారన్నారు

## ఎన్టీఆర్ సామాజిక పింఛన్ పంపిణీని

**పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ నయీామ్ అహ్మద్**





**గుంతకల్లు ఆగస్టు 1 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పురపాలక సంఘం 12 వ వార్డ్ కథలగేరి నందు ఆగస్టు ఒకటి శుక్రవారం నా ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని మునిసిపల్ కమిషనర్ నయీామ్ అహ్మద్ పర్యవేక్షించారు. కమిషనర్ వెంట టీపిఆర్ఓ మోహన్, మరియు రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్,14 వ వార్డ్ ఇన్చార్జి ఆశోక్ పాల్గొన్నారు.

## అంగనవాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**సిద్ధవటం ఆగస్టు 1 (ప్రజా జ్యోతి న్యూస్ )** సిద్ధవటం మండలం పార్వతీపురం అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడపఐసిడిఎస్ టిడిపి ఓ వాణిశ్రీ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాల వల్ల పుట్టిన శిశువు కు సరైన ఫోషన అందుతుందని... రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ..అలర్జీ ప్రమాదాలు తగ్గుతాయని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు , తల్లులు పాల్గొన్నారు

## ఏనుగు వీధి రామాలయంలో ముద్రగడ ఆరోగ్యం బాగుండాలని ప్రత్యేక పూజలు



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి, మాజీ మంత్రి,రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని మండల కేంద్రమైన కిర్లంపూడి ఏనుగు వీధి రామాలయంలో ఉన్న శ్రీ దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో రామాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు పొన్నా సుబ్రహ్మణ్య శర్మ మహిళలతో సహస్ర కుంకుమార్చన,లలిత పారాయణం,లక్ష్మి అష్టోత్తరం మొదలగు పూజలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.ఈ సందర్భంగా రామాలయ కమిటీ పెద్దలు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు,మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం క్షీణించడం మమ్మల్ని ఎంతగానో ఆందోళనకు గురి చేసిందని,అనారోగ్యం నుండి కోలుకొన్న ముద్రగడ సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.ఏనుగు వీధి పెద్దలు, మహిళలు రామాలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు చేసి,ప్రతి ఒక్కరూ కొబ్బరికాయ కొట్టి ముద్రగడ 100 ఏళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మొక్కుకొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.సాయంత్రం భజన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు రామాలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఇచ్చిన మాటను ఏనాడైనా.. నిలబెట్టుకున్నారా బాబు గారు

**మహిళలను విద్యార్థులను రైతులను మోసం చేసిన బాబు గారు**

**మా అప్పు ఎప్పుడు ఇస్తావని అడుగుతున్న మహిళలు రైతులు విద్యార్థులు**

**వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్**

**రాయచోటి ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** చంద్రబాబు గారు 8 సార్లు కుప్పం 4 సార్లు ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని మాట్లాడటం చూస్తుంటే. కన్నతల్లికి పిడికెడు అన్నం పెట్టినోడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తాని చెప్పినట్టుంది. సొంత నియోజకవర్గాన్ని ఇంతవరకు అభివృద్ధి చేయనోడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానంటున్నాడని ప్రజలు నవ్వుకుంటున్నారు అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు గారు అధికారంలో రావడానికి ఎన్నో అబద్ధాలు చెప్పి 14 నెలలు గడుస్తున్న ఇంతవరకు మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తానని చెప్పి 14 నెలలకు గాను నేటికీ మహిళలకు 21 వేల రూపాయలు బాకీపడ్డారు. అలాగే నిరుద్యోగులకు నిరుద్యోగాభృతి నెలకు 3000 రూపాయలు ఇస్తానని చెప్పారు నిరుద్యోగులకు ఇప్పటికీ 42 వేల రూపాయలు బాకీ పడ్డారు. అలాగే రైతులకు 20 వేల రూపాయలు. మహిళలకు ఉచిత బస్సు. అలాగే చేనేతలకు. రజకులు నాయి బ్రాహ్మణులకు. మత్స్యకారులకు ఏడాదికి 20,000 ఇస్తానన్నారు. బీసీలకు 50 ఏళ్లకు పింఛను. ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు ఇస్తానని చెప్పి కేవలం కొంతమందికే ఒక్క సిలిండర్ ఇచ్చి చేతులు దులుపుకొని అన్నీ చేసేసాము అని. బడాయి చెప్పుకొని తిరుగుతున్న కూటమి నాయకులు. అయ్యా మీరు సూపర్ సిక్స్ హామీలే కాకుండా మరెన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏమి చేయలేక చేతులెత్తేశారు అందుకే ప్రజలు మిమ్మల్ని తీస్కరిస్తున్నారు. అందుకే జగనన్నకు పట్టం కట్టడానికి సిద్ధమవుతున్నారు అందుకు ఉదాహరణ. మొన్న బంగారుపాలెం. నిన్న జరిగిన నెల్లూరు యాత్రలే హిందూకు ఉదాహరణనాకు. మీరు జగన్మోహన్ రెడ్డిని ప్రజలను కలవనీయకుండా ఎన్నో చెక్పోస్టులు పెట్టనా ఎన్ని లాఠీచార్జీలు చేసిన ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి కలవనీయకుండా చేయాలని చూస్తున్న ఎన్నో కష్టాలు పడి పోలీసుల దగ్గర లాఠీ దెబ్బలు తిని తిరిగి మళ్ళీ జగనన్నను చూడాలని ఆశతో వస్తున్న ప్రజలు ఇందుకు ఉదాహరణ ఎందుకంటే కూటమి నాయకులు తప్పుడు మాటలే చెబుతారు. చెప్పిన హామీలు నెరవేర్చరు అనీ ప్రజలు గ్రహించారు. అందుకే జగనన్నే మా నాయకుడు జగనన్న వెంటే నడవాలని ప్రజలు కంకణం కట్టుకొని వేలాదిగా తరలివస్తున్నారు. ఓటమి నాయకులు మీరు పోలీసుల చేత ఎన్ని లాఠీచార్జిలు చేయించిన ఎన్ని కంచెలు వేసిన ఎన్ని రోడ్లకు గుంతలో తీసి రానివ్వకన్నా చేసిన ఏదో రూపంలో వచ్చి వాళ్ళు జగనన్న చూస్తున్నారంటే మీకు ఇంకా అర్థం కావడం లేదా మిమ్మల్ని ప్రజలు తీస్కరిస్తున్నారని. ఇప్పటికైనా చంద్రబాబు గారు బుద్ధి తెచ్చుకొని తప్పుడు



కేసులు బరాయించడం జగన్మోహన్ రెడ్డి గారికి రక్షణ కల్పిస్తూ ప్రజలను కట్టుదిట్టం చేయాలని ఉద్దేశాలను పక్కనపెట్టి జగన్మోహన్ రెడ్డిని ప్రజలతో మమేకం చేసి ఆయనకు పోలీస్ రక్షణ కల్పించి మీరు చెప్పిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చి. ప్రజలను శాంతింపజేసి వారి మన్నులు పొందాలని కోరుకుంటున్నాం లేని పక్షంలో జగన్మోహన్ రెడ్డి గారు. ప్రజల తరఫున పోరాటం అక్షరసత్యం ఆయనతో కలిసి రాష్ట్రమంతా కూడా వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు అందరూ తోడై మీరు చెప్పిన హామీలు నెరవేర్చేంతవరకు మీపై యుద్ధం చేస్తూనే ఉంటారు కాబట్టి ఇకనైనా బుద్ధి తెచ్చుకొని ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరుకుంటున్నాం అని. వైఎస్సార్సీపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు..

# పరిసరాల పరి శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

**సబ్ యూనిట్ అధికారి టి. నరసింహా రెడ్డి**

**బద్వేల్ ఆగస్టు 1 (ప్రజా జ్యోతి న్యూస్)** పరిసరాలను పరి శుభ్రంగా పెట్టుకుంటే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని సబ్ యూనిట్ అధికారి టి.నరసింహారెడ్డి తెలిపారు. బద్వేల్ మండలంలోని బయనపల్లె లో శుక్రవారం, "ఫ్రైడే డ్రై డే " కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి కాలువల వల్ల అనారోగ్యం బయట తోపుడు బండ్ల పైన ఈగలు వాలిన ఆహార పదార్థాలను తినడం తగ్గించాలి కూల్డ్రింక్స్ బదులు టెంకాయ నీళ్లు, పండ్ల రసాలు,మజ్జిగ తీసుకోవడం, కాచి వడకట్టిన నీటిని త్రాగటం, వలన డై యేరియా రాకుండా కాపాడుకోవచ్చున్నారు, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించడం వలన దోమలను పూర్తిగా నివారించడం వలన, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడువాపు జ్వరం మొదలగునవి, రాకుండా ఉంటాయని ప్రజలకు అవగాహన కల్పించారు. డి ఎం ఓ (జిల్లా మలేరియా అధికారి) ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను చేయడం జరుగుతుందన్నారు. ప్రతి శుక్రవారం ఇంటిలో తొట్లు, పరిసరాలను శుభ్రం చేసుకోవాలన్నారు. జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోవాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలకు పోయి వేల రూపాయలు పోగొట్టుకోవద్దన్నారు. దోమల నివారణకు ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్ధన్ రావు, ఏఎన్ఎంలు అఖిలభాను, గంగాదేవి, హెడ్మాస్టర్ రేచల్ రాణి,



ఆశ, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# గుంతకల్లు 22వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పంపిణీ

**కార్యక్రమం లో కూటమి నాయకులు**

**గుంతకల్లు ఆగస్టు 1 (ప్రజా జ్యోతి):**గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు మరియు గుంతకల్లు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి సూచనల మేరకు పట్టణంలోని 22వ వార్డు నందు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం 4000 రూపాయలు వృద్ధులకు, వితంతువులకు పెన్షన్ పంపిణీ చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంటికి పెద్ద కొడుకులాగా ఉండి అవ్వా తాతలకు అండగా నిలిచారన్నారు.అదే విదంగా ఇంతకుముందు భర్త పెన్షన్ తీసుకుంటూ మరణించిన వారి పెన్షన్స్ వెంటనే వారి భార్యకు పెన్షన్ ఈ నెల నుంచి వారికి కొత్త పెన్షన్స్ ఇవ్వడం జరిగినది.ఇది ఎంతో ఆనందదాయకం ఎందు కంటే కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ మహిళకు చంద్రబాబు నాయుడు ఎటు వంటి ఆంక్షలు లేకుండా ఈనెల నుంచే వారికి పెన్షన్లు అందిస్తున్నందుకు వార్డు ప్రజలు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో 22వ వార్డు ఇంచార్జ్ గుజిరి మహమ్మద్ ఖాజా మరియు కూటమి నాయకులు కొలిమి రామాంజనేయులు మాజీ కౌన్సిలర్ యాస్మిన్ కే వలీ భాష, గుజిరి సురేష్,సైపుల్ల,



జయరామ్ మరియు సచివాలయం సిబ్బంది అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే కుటుంబంలో వికలాంగుల పింఛన్ 6000 వితంతువు పింఛన్ 4000

**ఆగస్టు 2 నేడు అన్నదాత సుఖీభవ మొదటి విడత 7వేల రూపాయలు నేరుగా రైతులు ఖాతాలోకి జమవుతాయి**

**గుంతకల్లు ఆగస్టు 1 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి శుక్రవారం పట్టణంలోని 24వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు పింఛన్ పొందుతూ మరణించిన భర్త స్థానంలో భార్యకు నూతన వితంతువు పింఛను నూతనంగా విడుదల చేయడం జరిగింది.గత ఐదు సంవత్సరాలు ఇలాంటి విధానాన్ని రద్దు చేసి వారి కడుపుని కొట్టారు. నేడు మరి మన ప్రభుత్వంలో తిరిగి ప్రారంభం చేశాము.వార్డులో ప్రజలు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకోవడం జరిగినంది.ప్రభుత్వం ప్రవే శపెట్టిన తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 13 వేల రూపాయలు అందుతున్నాయి అని, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు మరియు వృద్ధులకు వితంతువులకు 4000 రూపాయలు,వికలాంగులకు 6000,మంచానికే పరిమిత మైన వారికి 15 వేల రూపాయ లు ఒకటో తేదీ నెల జీతం లాగా కచ్చితంగా అందుతు న్నాయని వారి సంతోషం వ్యక్తం చేస్తున్నారు.సంక్షేమం ఒకటే కాదు అభివృద్ధి కూడా జరగాలని పట్టణంలో సిసి రోడ్లు డ్రైనేజీ నీటి సమస్యల ను



పరిష్కరిస్తున్నారని వార్డు లోని ప్రజలు సంతోషం వ్యక్తం చేయడం చాలా ఆనందంగా ఉందని గుమ్మనూరు నారాయణస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మరియు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి, బండారు ఆనంద్,తలారి మస్తానప్ప,పెంచలపాడు వెంకటేశ్వర్లు,పట్టణ అధ్యక్షులకు గుణశేఖర్,పత్తి హిమ బిందు,తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నూతనంగా మంజూరైన స్పౌజ్ (వితంతు) పెన్షన్లను పంపిణీ చేసిన సొసైటీ అధ్యక్షుడు నామా.





**తాళ్లపూడి,ఆగస్టు1, ప్రజాజ్యోతి న్యూస్** తాడిపూడి గ్రామంలో నూత నంగా స్పౌజ్ కేటగిరిలో మం జూరైన వితంతు పెన్షన్ ను లబ్ధిదారులు ఇంటికి వెళ్లి అంద జేసిన సొసైటీ అధ్యక్షుడునామా. కొండబాబు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూట మి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ముఖ్య మంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛ న్లను 3000 నుండి ఒక్క సారి గా 4000 వేలకు పెంచి లబ్ధిదారు ఇంటికి వెళ్లిఇవ్వడం జరిగిం దని అంతేకాకుండా ప్రతినెలా వికలాంగులకు 6000 దీర్ఘకాల వ్యాధిగ్ర స్తులకు 15వేల రూపా యలు ఇవ్వడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధన. రాధాకృష్ణ సచివా లయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ముమ్మరంగా మార్కెట్ యార్డ్ లో పనులు మంత్రి చొరవతో

**చైర్మన్ ఎస్ఎండి డాక్టర్ షఫీ నాయక్**



**లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 1 (ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మండలంలో రామాపురం రోడ్డు మార్గం వైపు మార్కెట్ యార్డ్ లోపల చాలా కాలం నుండి పెద్ద పెద్దా బండ రాళ్లు, కంప చెట్లు, గుంపులు గుంపులుగా అడవి లాగ ఉండడంతో చైర్మన్ షఫీ నాయక్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి. మార్కెట్ యార్డ్ లోపల ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించేలా చర్యలు తీసుకోవాలని తక్షణమే మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రోడ్డు మార్గంలో వెళ్లే ప్రజల్లో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ద్వారా లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ కు మళ్లీ నూతన వైభవం తీసుకొస్తారని. ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి మండల క్లస్టర్ కన్వీనర్ బోనాలు ధన, శీను టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యోగా రంగంలో డాక్టర్ ముంతాజ్ సేవలు వెలకట్టలేనివి




**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 01** కర్నూలు జిల్లాలో యోగ రంగంలో డాక్టర్ ముంతాజ్ బేగం చేస్తున్న సేవలు వెలకట్టలేనిదని జిల్లా ప్రిన్సిపల్ జడ్జ్ కబర్ధి అన్నారు. ఇటీవల ముంతాజ్ బేగం కు జాతీయ స్థాయిలో ఆదియోగ భూషణ్ అవార్డు వచ్చిన నేపథ్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో జ్యుడీషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ యోగా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ముంతాజ్ బేగం ఎందరికో ఆదర్శం అన్నారు. ప్రతిరోజు దైనందిక జీవితంలో ప్రతి ఒక్కరు యోగా సాధన తప్పనిసరిగా చేసుకుంటేనే ఆరోగ్యంగా జీవించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ముంతాజ్ బేగం మాట్లాడుతూ జిల్లా న్యాయమూర్తి సూచనల మేరకు ప్రతిరోజు తాను ఉచితంగా యోగ సాధన చేయించేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు

## ఉమ్మడి సీనియారిటీ ప్రకారం ఎంఈఓ- 1 నియామకాలు చేపట్టాలి

**ఏపీ యు ఎస్ నాయకులు**



**లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 1 ( ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పాఠశాల సహాయకులకు మాత్రమే ఎంఈఓ 1 గా నియమించడాన్ని వ్యతిరేకిస్తూ ఉమ్మడి సీనియారిటీ ప్రకారం ప్రమోషన్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం పి ఆర్ టియు సంయుక్తంగా కలిసి జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది . ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నరసింహులు మాట్లాడుతూ ఎంఈఓ 1 నియామకల్లో ఉమ్మడి సీనియారిటీని పరిగణలోకి తీసు కోవాలని కోరారు. పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు సూర్యుడు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం సహేతుకం కాదని అవసరమైతే ఉద్యమ కార్యచరణ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర బాధ్యులు మధుమతి జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయరెడ్డి జిల్లా మీడియా ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, రాజారత్నం, జిల్లా సహాధ్యక్షులు నాగేంద్రబాబు వివిధ మండల బాధ్యులు మల్లికార్జున, వెంకటయ్య, మనోహర్ రాజా కవిత పిఆర్టియు జిల్లా బాధ్యులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కోడూరులో బొప్పాయి రైతులు కు జరుగుతున్న అన్యాయంపై కలెక్టర్ గారికి ఫిర్యాదు



**రైల్వే కోడూరు ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా కోడూరులో ఈరోజు బొప్పాయి రైతుల పైన ఆర్టికల్చర్ కాలేజ్ దగ్గర కలెక్టర్ అదేవిధంగా సంబంధించిన అధికారులు రైతులు రైతు సంఘాలు దళారీలు సమావేశం జరిగింది ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లా రైతు సంఘం బృందం హాజరై కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది తదుపరి ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ కోడూరులో జరుగుతున్నటువంటి బొప్పాయి రైతులను మోసం చేస్తున్న దళారీల పైన ఇక్కడ ఉండబడినటువంటి తలారీలు రైతులకు దగా చేస్తూ 16000 పోతున్నటువంటి బొప్పాయి ఈరోజు కనీసం 7000 కూడా తీసుకున్న పాపాన పోవడం లేదు అయితే ఇదంతా కూడా ఈ డెలివరీ అనే వారందరూ సిండికేట్ అయి రైతులను దగా చేస్తున్నారని ఇటువంటి వారిపైన కలెక్టర్ గారు సంబంధించిన అధికారులు తగిన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని లేనియెడల మేము రైతు సంఘం రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాటాలు చేస్తామని ఈ సమావేశంలో ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ కోడూరు ఇంచార్జి జ్యోతి చిన్నయ్య గారు రైతు నాయకుడు జయరాం గారు పాల్గొన్నారు

# తల్లిపాలతో నే ఆరోగ్య వంతమైన సమాజం "

**ఆగస్ట్ 1 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లోని మహిళ అధ్యయన కేంద్రంలో డాక్టర్. కే. రాణి అసిస్టెంట్ ప్రొఫెసర్ "తల్లిపాలు తోనే ఆరోగ్య వంతమైన సమాజం "అనేఅంశం పైన1-8-2025 తేదిన ఎస్పీ డబ్ల్యూ కాలేజీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు జరుగుతాయి ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం అప్పుడే పుట్టిన పిల్లలకు పోషకాలన్నీ సమృద్ధిగా అందాలంటే తల్లిపాలకు మించిన పరిష్కారం లేదన్నారు. తల్లికి బిడ్డకు కలిగే ప్రయోజనాలు అంతేకాకుండా కంగారు మదర్ కేర్ పద్ధతి ద్వారా నెలలు నిండని బిడ్డలకు మరియు తక్కువ బరువు గల బిడ్డలకు కేఎంసి పద్ధతి ద్వారా వారిని ఏ విధంగా సంరక్షించుకోవాలో వివరిస్తూ హ్యూమన్ మిల్క్ బ్యాంక్స్ వివరములు కూడా తెలియపరిచారు.తల్లి పాలల్లో ప్రోటీన్ యాంటీ బాడీస్ ఉంటాయని తెలిపారు. తల్లిపాల ద్వారా మాత్రమే సంపూర్ణ పోషకాహారం బిడ్డలకు అందుతుందన్నారు .దీనితో శిశువులో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలియజేశారు బిడ్డ పుట్టిన మొదట మూడు రోజులు తల్లిపాలలో యాంటీ బాడీ లు ప్రోటీన్లు ఇతర పోషక పదార్థాలు ఎక్కువగా ఉంటాయని వాటితో బిడ్డకు అనేక వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కొనే శక్తి వస్తుందన్నారు తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువుకే కాదు తల్లికి అనేక లాభాలు ఉంటాయని పేర్కొన్నారు తల్లిపాలు ఇవ్వడం వలన రొమ్ము క్యాన్సర్, అండాసైయ క్యాన్సర్ లాంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని తెలిపారు. వీటిని విద్యార్థులు కాబోయే తల్లులు కనుక తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కలిగి ఉండి ఆరోగ్యవంతమైన సమాజాన్ని



నిర్దేశించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పద్మావతి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్. నారాయణమ్మ హెూమ్ సైన్స్ హెడ్ డాక్టర్ .వి.లక్ష్మి, డాక్టర్ .జి. నాగమణి, డాక్టర్ కే చెంచులక్ష్మి, డాక్టర్ శ్రీవాణి మరియు మహిళ అధ్యయన కేంద్రం సిబ్బంది వి.ప్రీతి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పథకం కింద 1.08లక్షల మందికి స్పౌస్ పెన్షన్లు పంపిణి

పాల్గొన్న మంత్రి – కలెక్టర్

**బాపట్ల, ఆగస్టు 1 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఆగస్టు మాసానికి సంబంధించిన పెన్షన్లు పంపిణీ జరుగుతున్నాయని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన బాపట్ల జిల్లాలోని రేపల్లె మండలంలోని పెనుమూడి పుష్కర ఘాట్ వద్ద కృష్ణా నదికి పూజలు నిర్వహించి, పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వృద్ధాప్య, వికలాంగ, వితంతు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి లబ్ధిదారుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల మొదటి తేదీన ఇంటి వద్దకే పెన్షన్ అందజేయాలన్న ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం ఈ సేవలు అందిస్తున్నది, అని



మంత్రి పేర్కొన్నారు.ప్రత్యేకంగా, 2019 నుండి 2023 మధ్యకాలంలో భర్తలు మరణించిన వృద్ధ మహిళలకు స్పౌస్ పెన్షన్ కల్పించేందుకు ఈ మాసం నుండి పంపిణీ ప్రారంభించామని మంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో మొత్తం 1,08,206 మందికి 43.28 కోట్ల రూపాయల విలువైన స్పౌస్ పెన్షన్లు అందిస్తున్నట్లు చెప్పారు.బాపట్ల జిల్లాలోని 6 నియోజకవర్గాల్లో 25



మండలాలు, 4 మునిసిపాలిటీల పరిధిలో మొత్తం 4,233 మందికి 1.69 కోట్ల రూపాయల మేర స్పౌస్ పెన్షన్లు పంపిణీ అవుతున్నాయని వెల్లడించారు. రేపల్లె నియోజకవర్గంలో 756 మందికి రూ.30.24 లక్షలు మంజూరయ్యాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారిణి రామలక్ష్మి, మండల రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశువులకు అమృతం తల్లి పాలు:

డాక్టర్ గంగాధర్, డాక్టర్ అరుణ

మదర్స్ మిల్క్ బ్యాంకును సద్వినియోగం చేసుకోండి

**గుంతకల్లు ఆగస్టు 1 (ప్రజా జ్యోతి):**నవజాత శిశువులకు తల్లిపాలు అమృత తుల్యమైనవి. ప్రకృతి ప్రసాదించిన అత్యత్తుమ పౌష్టికాహారం తల్లి పాలే అనడంలో అతిశయోక్తి లేదు. సంపూర్ణ ఆరోగ్యం పిల్లలు పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం తప్పనిసరి. పిల్లలకు తల్లిపాలు పట్టడం వల్ల రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని గుంతకల్లు ఏరియా ఆసుపత్రి పీపీ యూనిట్ వైద్యులు డాక్టర్ గంగాధర్,డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత,లక్ష్మీదేవి గర్భవతులకు,బాలింతలకు తెలియజేశారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఆగష్టు 1 నుంచి 7వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శు క్రవారం పిపి యూనిట్ వైద్యులు గర్భవతులు బాలింతలకు తల్లి పాలలో ఉన్న పోషకాలు విలువలను మరియు బిడ్డకు ఏ వయసు వచ్చే వరకు తల్లిపాలు ఇవ్వాలి? రోజుకు ఎన్నిసార్లు ఇవ్వాలి? ముర్రుపాలు ఎప్పుడు ఇవ్వాలి? తదితర అంశాలపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కోసమే ఈ తల్లిపాల



వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అలాగే జిల్లా సర్వజన ఆస్పత్రిలో ప్రతిష్టాత్మకంగా మదర్స్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని, అవసరమైన వారు ఉపయోగించుకోవాలని తెలిపారు. మరియు బెస్ట్ ఫీడింగ్ ప్రమోషన్ చేస్తామని ఆరోగ్య సిబ్బంది మరియు ఆశ కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వారు తల్లిపాలు వారోత్సవ గోడపత్రాలను విడుదల చేశారు.

# జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

ఆగస్టు 5న జర్నలిస్టుల డిమాండ్స్ డే –జయప్రదం

చేయాలని ఏపీయూడబ్ల్యూజే పిలుపు

**ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు.01 కర్నూలు** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా అర్హులైన జర్నలిస్టులకు నేటికి కొత్త అక్రిడేషన్లు ఇవ్వలేదని మూడు నెలలకు ఒక్క సారి పొడిగిస్తూ వస్తూనే ఉందని, ఈ సారి పొడిగించకుండా కొత్త అక్రిడేషన్లు ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోరంట్ల కొండప్ప, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్వీ సుబ్బయ్య, జిల్లా సలహాదారులు వైవీ క్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ.ఎన్.రాజు, కే శ్రీనివాస్ గౌడ్, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర సమితి సభ్యులు మధుసుధన్ గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న, కోశాధికారి అంజి, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సహాయ కార్యదర్శులు శివ రాజ్ కుమార్, అవినాష్ శెట్టి, వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు డిమాండ్ చేశారు శు క్రవారం వారు మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తుందని ఆశించామున్నారు. అయితే ఆశించిన స్థాయిలో లేదన్నారు. ముఖ్యంగా కొత్త అక్రిడేషన్లు ఇవ్వడంలో వాయిదాల మీద వాయిదాలు వేస్తూ పోతుందన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల ఎంతో మంది అర్హులైన జర్నలిస్టులు అక్రిడేషన్ సౌకర్యం కోల్పోయారని, ఈ ప్రభుత్వం రాకతో అందరికీ కొత్త అక్రిడేషన్లు వస్తాయని ఆశించారన్నారు. అయితే ఏడాది పూర్తి అయినా కొత్త అక్రిడేషన్లు ఇవ్వకుండా పొడిగిస్తూ వస్తోందన్నారు. దీంతో అర్హత ఉండి కూడా చాలా మంది అక్రిడేషన్లకు నోచుకోలేక పోతున్నారన్నారు. ప్రధానంగా హెల్త్ కార్డు కు దరఖాస్తు చేసుకోవాలి అంటే అక్రిడేషన్ కావాల్సి వస్తోందన్నారు. కనుక ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంకా పొడిగించకుండా కొత్త అక్రిడేషన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టులకు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని, యాంటీ అటాక్ కమిటీలు వెంటనే



వేయాలని కోరారు. అలాగే జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు అందని ద్రాక్షగా మారాయన్నారు. గతంలోని ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తామని జీవో లు విడుదల చేయడం, తీరా ఎన్నికల కోడ్ రావడం తో ఇళ్ల స్థలాల అంశం మరుగున పడుతూ వస్తోందన్నారు. ఈ సారి అలా కాకుండా కూటమి ప్రభుత్వం మానిఫెస్టో లో పేర్కొన్న విధంగా జర్నలిస్టులకు ఎన్నికల సమయంలో కాకుండా తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణానికి కూడా సహకరించాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ.. ఆగస్టు 5న జర్నలిస్టు డిమాండ్స్ డే నిర్వహించాలని రాష్ట్ర కమిటీ ఆదేశించిందన్నారు. కనుక జర్నలిస్టులు అన్ని కేంద్రాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం

ఎంవీ రాజుపాలెంలో లబ్ధిదారులకు నూతన పెన్షన్లు అందజేసిన

లఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల ఆగస్టు 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు కర్లపాలెం మండలం ఎం.వి. రాజుపాలెం గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హత సాధించిన లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన పెన్షన్లు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీవో గ్లోరియా, కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏపూరి భూపతిరావు, జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్, వసంత రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు శ్రీకృష్ణ, అలాగే తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు, ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా సామాన్యులకు భరోసా కలుగుతోందని, ప్రతి అర్హుడి దాకా పథకం ప్రయోజనాలు చేరేలా శ్రమిస్తున్నామని తెలిపారు. పేదలకు సహాయంగా నిలిచే విధంగా సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

## వెల్దుర్తి ప్రాజెక్ట్ వెల్దుర్తి 2వ అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల వారోత్సవం




**ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు.01** వెల్దుర్తి ప్రాజెక్ట్ సిడిపిఓ లుక్ సార్ సూపర్వైజర్ పద్మావతి మేడం ఆధ్వర్యంలో తల్లిపాల వార్షికోత్సవం జరిగింది సూపర్వైజర్ పద్మావతి మేడం గర్భవతులతో బాలింతలతో చిన్నపిల్లలకి పుట్టినప్పటినుంచి తల్లిపాలు ఇవ్వాలని డబ్బా పాలు వద్దని బాలింతలకు తెలియజేసింది చిన్నపిల్లలకి తల్లిపాలలో ఉండే పోషక విలువల గురించి తెలియజేసింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ఆశా వర్కర్లు బాలింతలు గర్భవతులు పిల్లలు పాల్గొన్నారు


## వృద్ధాశ్రమం నిర్వాహకులు జోగాడ కు మదర్ థెరిస్సా జాతీయ పురస్కారం



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు 1.** పాలకొల్లు లోని రాహుల్ సామాజిక సేవా సంస్థ వృద్ధాశ్రమం నిర్వాహకులు జోగాడ ఉమామహేశ్వరరావు కు " మధర్ థెరిస్సా జాతీయ పురస్కారం " లభించింది. కోనసీమ జిల్లా రావులపాలెం కు చెందిన మధర్ థెరిస్సా ఎడ్యుకేషన్ సొసైటీ 17 వ వార్షికోత్సవం సందర్భంగా రాహుల్ సామాజిక సేవా సంస్థ వృద్ధాశ్రమం ద్వారా పేద వృద్దులకు చేస్తున్న సేవలకు గుర్తింపుగా జోగాడ ఉమామహేశ్వరరావు కు మధర్ థెరిస్సా జాతీయ పురస్కారం –2025 ఇచ్చి సత్కరిస్తామని ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ దిండ్ల కిషోర్ పేర్కొన్నారు. ఈమేరకు మధర్ థెరిస్సా ఎడ్యుకేషన్ సొసైటీ ఆహ్వానం కమిటీ ప్రతినిధులు జోగాడకు ఆహ్వానం పంపించారు. తన సేవలను గుర్తించి తనను జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినందుకు మదర్ థెరీసా ఎడ్యుకేషన్ సొసైటీ కు జోగాడ ఉమామహేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా జోగాడను పలువురు మిత్రులు, ఆశ్రమంలోని వృద్దులు అభినందించారు.

## లలితా దేవి ఆలయంలో శ్రావణ మాస పూజలు

– కదంబ పుష్పాలతో అష్టోత్తర శతనామార్చన



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** శ్రావణ మాసం పురస్కరించుకుని పొందూరు మండల కేంద్రంలో ఆచంటి వీధిలో వెలసియున్న శ్రీ లలితా దేవి ఆలయంలో శ్రావణ మాస పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కూన పులి రామకృష్ణ శర్మ వేద మంత్రోర్చనలతో ప్రత్యేక పూజలు , అభిషేకాలు , కుంకుమ పూజలు నిర్వహించారు. వీటితో పాటు అమ్మవారికి కదంబ పుష్పాలతో అష్టోత్తర శతనామార్చన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రెండవ శుక్రవారం కావడంతో మహిళలు అధిక సంఖ్యలో ఆలయ ప్రాంగణం చేరుకుని కుంకుమ పూజలో పాల్గొన్నారు. ఓం లలితా దేవియే నమః , ఓం శ్రీ మాత్రే నమః నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.

# వాడ వాడల కొత్త పెన్షన్ల పండుగ

**సచివాలయ సిబ్బందితో అందజేత**
**లబ్ధిదారుల మొహాల్లో చిరునవ్వు**
**ఆర్థిక చేయూతనిచ్చిన నూతన పెన్షన్లు**
**తెదేపా మండల కన్వీనర్ టి.బలరాం గౌడ్**





**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు.01 వెల్దుర్తి** వాడవాడలా పింఛన్ల పండుగతో పింఛనుదారుల ఇంట ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం పండుగ వాతావరణంతెచ్చింది. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీమేరకు ఎన్డీయే ప్రభుత్వం చరిత్రలో ఎన్నడూలేనివిధంగా పింఛన్లు లబ్ధిదారులకు అందిస్తుంది. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ల ద్వారా లబ్ధిదారుల మోముల్లో చిరునవ్వులు పూయించింది .వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు,చేనేత కార్మికులు, మత్స్యకారులు తదితర వర్గాలవారు పింఛను సొమ్మును చూసి మురిసిపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పత్తికొండ నియోజకవర్గం శాసనసభ్యులు కె. ఈ శ్యాంకుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ టి బలరాం గౌడ్ పాల్గొన్నారు. ముందుగా సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా నూతన వితంతు పెన్షన్ల లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి వారి కుటుంబ సభ్యులతో సంభాషించి పెన్షన్ మొత్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో ఇంత పెద్ద ఎత్తున సామాజిక భద్రతా పెన్షన్లు అందిస్తున్న కూటమి ప్రభుత్వం,వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని అన్నారు. గత వైసిపి పాలనలో నూతన పెన్షన్లు మంజూరు చేయకుండా ఎంతోమంది లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేసిందని తెలిపారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా ప్రభుత్వం అర్హులైన వారికి ఆర్థిక చేయూత అందిస్తోందని, ముఖ్యంగా భర్తను కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వితంతు మహిళలకు ఈ పింఛన్లు ఒక ఆసరాగా నిలుస్తుందని తెలిపారు. ఇది వారి దైనందిన జీవితానికి భరోసా కల్పించి, మెరుగైన జీవనాన్ని సాగించడానికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. నూతన పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాంకుమార్ కు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇచ్చారు రాంబాబు బూతు ఇంచార్జ్ టిడిపి కార్యకర్తలు దేవదానం, రాఘవేంద్ర గౌడ్, సూరిబాబు,నరేష్ బాబురావు, చిట్టిబాబు, సింహాద్రి, శ్రీరాములు ,భాష, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీ సుపరిపాలన తొలి అడుగు

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి**





**తాళ్లపూడి,ఆగస్టు1, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం గజ్జరం, పెద్దేవం, రావూరుపాడు , మల కపల్లి గ్రామాలలో పెన్షన్ మరి యు సుపరిపాలనా తొలి అడుగుకార్యక్రమంలో పాల్గొ న్న ముప్పిడి వెంకటేశ్వరరావు నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు 6000 రూపాయల వికలాం గుల పెన్షన్ నుండి పూర్తి అంగ వైకల్యం గా గుర్తించడం కార ణంగా 15000 రూపాయ లు అందచేయడంజరిగిందని. భర్త చనిపోయిన వారికి అండ గా ఉండాలని ఉద్దేశంతో ప్రభు త్వం వారికి స్పౌజ్ కేటగిరి లో ఏమాత్రం ఆలస్యం చేయకుం డా వెంటనే ఆ పెన్షన్ ను భార్య కు బదిలీ చేసి 4000 రూపా యలులబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు వివరిం చారు. గ్రామాల్లో డోర్ టు డోర్ తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకుని సమస్యలను సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తక్షణమే పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. అనంతరం ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కుల ను లబ్ధిదారులకు అందజేశారు అనంతరం టూమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరా య చౌదరి ఆర్థిక సాయంతో నిర్మించిన నూతన అపర కర్మల భవనాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ద్విస భ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరా య చౌదరి ,ఏఎంసి వైస్ చైర్మన్ రేఖపల్లి. మంగా మణి, రేఖపల్లి. ముత్యాలరావు, సిద్దా. దుర్గారావు, కాకర్ల వంశీ, దండమూడి శేషు, తిగిరిపల్లి గోపి, మరియు కూటమి నాయకులు సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలి

**అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతగా పూర్తి చేయాలి**
**అభివృద్ధి కార్యక్రమాలపై ఆకట్టుకునేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలి**
**జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్**




**రాయచోటి, ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** ఈ నెల 15న స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జరిగే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో కన్నుల పండుగగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సంయుక్త కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వేడుకలలో అధికారులకు కేటాయించిన విధులు సమన్వయంతో పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని, వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సూచించారు. ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు అందరికీ పంపించాలన్నారు. పెరేడ్ మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండుగ సాగేలా సంసిద్ధం చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రభుత్వ అభివృద్ధి పథకాల కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ వివిధ శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అలాగే ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ పెరేడ్ మైదానంలో షామియానా, కుర్చీలు, బారికేడింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని ఆర్డిఓ, తహసీల్దార్, మునిసిపల్ కమీషనర్ లకు సూచించారు. జాతీయ జెండా ఎగరవేయుట, వేదిక అలంకరణ, సీటింగ్ ఏర్పాట్లు, త్రాగునీటి ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఉద్యోగులకు ప్రశంసా పత్రాల జారీ, ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు పంపిణీ తదితర అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్ ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పి వెంకట రత్నం, డిఆర్ఓ మధుసూదనరావు, ఆర్డిఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికి అరుదైన గుర్తింపు

**- అమెరికా దేశంలో జరగబోయే ప్రపంచ ప్రఖ్యాత సదస్సుకి ఎంపికైన రవికుమార్**



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** ఆమదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ కు అరుదైన గుర్తింపు లభించింది. అమెరికా లో బోస్టన్ నగరంలో చారిత్రాత్మక ప్రపంచ శాసనసభా సదస్సుకు ఆయన ఎంపికయ్యారు.ప్రపంచ శాసనసభా నిబద్ధత వైపు ఒక ముఖ్యమైన అడుగును సూచించే ఒక మైలురాయిగా నిలిచే సదస్సులో ఆముదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆగస్టు 46, 2025 వరకు యు.ఎస్. ఏ లోని బోస్టన్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక జాతీయ రాష్ట్ర శాసనసభల సమావేశం ( ఎన్.సి.ఎస్.ఎల్) శాసనసభా సదస్సులో పాల్గొనున్నారు.ఎన్.సి.ఎస్.ఎల్ సమావేశంలో పాల్గొనడానికి భారతీయ శాసనసభ్యుల ప్రతినిధి బృందాన్ని నేషనల్ శాసనసభ్యుల కాన్ఫరెన్స్ భారత్ (ఎన్.ఎల్.సి భారత్) సులభతరం చేస్తోంది, ఇది భారతీయ శాసనసభ్యుల సామర్థ్యాన్ని పెంపొందించడానికి , జాతీయ , అంతర్జాతీయ ప్రజాస్వామ్య సహకారాన్ని పెంపొందించడానికి అంకితమైన మార్గదర్శక , పక్షపాతరహిత వేదిక.భారతదేశంలోని 28 రాష్ట్రాల నుండి ఎంపిక కాబడిన గౌరవ శాసనసభ్యులు , 21 రాజకీయ పార్టీల నుండి 130 మందికి పైగా ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్సీలతో కూడిన చారిత్రాత్మక ప్రతినిధి బృందంలో భాగం కావడం .ఇది ప్రపంచ ప్రజాస్వామ్య వేదికలోనూ అతిపెద్ద భారతీయ శాసనసభ ఉనికిని కలిగి ఉంది. సరిహద్దుల వెంబడి సహకారం, సంభాషణ మరియు జ్ఞాన భాగస్వామ్యం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి భారత్ నిబద్ధతను ఈ చొరవ నొక్కి చెబుతుంది.ఈ భాగస్వామ్యం గురించి ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ, ఎం.సి.ఎస్.ఎల్ వంటి ప్రపంచ వేదికలో నా రాష్ట్రం , నా నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించడం గర్వకారణం. ఇది కేవలం అంతర్జాతీయ గుర్తింపు గురించి మాత్రమే కాదు , ఇది పాలనలో ప్రపంచ ఉత్తమ పద్ధతుల నుండి నేర్చుకోవడం మరియు మన ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవ చేయడానికి అధునాతన పాలన పద్ధతులను అవలంబించడం కోసం శాసనసభ్యులకు ఇంత సుసంపన్నమైన అవకాశాన్ని కల్పించినందుకు ఎన్.ఎల్.సి భారత్ దాని వ్యవస్థాపకుడు డాక్టర్ రాహుల్ వి. కరాడ్ లకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.ఈ శిఖరాగ్ర సమావేశంలో ప్రతినిధి బృందం ప్రపంచవ్యాప్తంగా 7,000 మందికి పైగా శాసనసభ్యులతో పాలనలో ఏ. ఐ, డిజిటల్ ప్రజాస్వామ్యం, సైబర్ భద్రత, ఓటరు నమ్మకం మరియు విధాన ఆవిష్కరణ వంటి కీలకమైన సమకాలీన అంశాలపై సెషన్లలో పాల్గొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యు.ఎస్ శాసన పద్ధతులపై విద్యా ధోరణి , ప్రజా సేవ, వ్యాపారం, విద్యారంగంలో భారతీయ సంతతికి చెందిన నాయకులతో పరస్పర చర్యలు కూడా ఉన్నాయన్నారు.ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశమైనటువంటి భారత్ దేశం యొక్క గొప్ప విశిష్టత, ప్రజాస్వామ్య నాయకత్వం నిరంతరం అభివృద్ధి చెందడానికి ప్రపంచ వేదికపై సగర్వంగా, గొప్ప ఉద్దేశంతో దేశానికి ప్రాతినిధ్యం వహించాలనే పెరుగుతున్న ఆకాంక్షలను ఇలాంటి సదస్సులు ప్రతిభంబిస్తాయని తెలియజేశారు.

## ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించిన:గుంతకల్లు పిపి యూనిట్ వైద్యులు



**గుంతకల్లు ఆగస్టు 1 (ప్రజా జ్యోతి)**:తల్లి పాలే బిడ్డకు మొదటి టీకా అని డాక్టర్ గంగాధర్ పేర్కొన్నారు.ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవా లలో భాగంగా శుక్రవారం పిపి యూనిట్ గుంతకల్లు వైద్యులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ అరుణ,హరిత లక్ష్మీదేవి భాగ్యనగర్ ప్రాంతంలో ర్యాలీ నిర్వహించా రు.ఈ సందర్భం గా వైద్యులు మాట్లాడుతూ ప్రతి తల్లి కాన్పు అయినా గంటలోపు తల్లి యొక్క పసుపు పాలు (ముర్రుపాలు) తన బిడ్డకు తాగించాలని, ఇవి బిడ్డకు అమృతం లాంటివి అని తెలిపారు.దీనివల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎలాంటి అంటూ వ్యాధులు రాకుండా తోడ్పడుతాయన్నా రు.ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే శిశువుకు సంపూర్ణ ఆహారమని,పాలు ఇవ్వడం వల్ల తల్లి బిడ్డల ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందని చెప్పారు. అనంతరం సిబ్బందితో తల్లిపాలపై ప్రజలలో అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సెల్ఫ్ సూపర్వైజర్లు పద్మలత, భాగ్యనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు,గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## బైక్ దొంగతనాలపై సీసీఎస్ పోలీసుల సత్తా

**ఒంగోలు యువకుడిని అరెస్ట్ చేసిన బాపట్ల పోలీసులు 5 లక్షల విలువైన 7 ద్విచక్ర వాహనాలు, కరెంట్ మోటర్ స్వాధీనం**



**బాపట్ల ఆగస్టు 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు బైక్ దొంగతనాల కేసులపై దృష్టిసారించిన బాపట్ల సీసీఎస్ పోలీసులు, చీరాల రూరల్ పోలీసులు సంయుక్తంగా ఒక యువకుడిని అరెస్ట్ చేశారు. ఆరు కేసుల్లో సంబంధితంగా దర్యాప్తు నిర్వహించిన పోలీసులు, సుమారు 5,00,000 లక్షల రూపాయలు విలువైన 7 ద్విచక్ర వాహనాలు, ఒక కరెంట్ మోటర్‌ను స్వాధీనం చేసుకున్నారు.చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తోటవారిపాలెం బైపాస్ రోడ్ వద్ద శుక్రవారం ఉదయం అరెస్ట్ జరగగా, ఈ కేసులపై వివరాలను సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్ వెదుళ్లపల్లిలోని సీసీఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.సీసీఎస్, చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి, గతంలో జువెనైల్ హోంలో ఉన్న నిందితుడిని తిరిగి గుర్తించి అరెస్ట్ చేయడం ముఖ్య విజయంగా ఎస్పీ కార్యాలయం పేర్కొంది.ఇటువంటి దొంగతనాలపై నిఘా మరింత పటిష్టంగా కొనసాగుతుందని, ప్రజలు తమ వాహనాలను భద్రంగా ఉంచాలన్న సూచనలతో పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం చేదించిన కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి వివరాలు :డీఎస్పీ పి. జగదీష్ నాయక్ సీసీఎస్ బాపట్ల, సీఐ పి. శేషగిరి రావు చీరాల రూరల్, సీఐ పి. ప్రేమయ్య సీసీఎస్ బాపట్ల, ఎస్ఐ చంద్రశేఖర్ రావు చీరాల రూరల్, ఎస్ఐ బి. రాంబాబు సీసీఎస్ బాపట్ల, ఎస్ఐ ఎస్. రవి ప్రకాష్ సీసీఎస్ బాపట్ల, పోలీసు కానిస్టేబుల్ 3993 ఎస్. కోటేశ్వరరెడ్డి, పీసీ 4328 డి.వై. దాసు, పీసీ 4227 కె. చిరంజీవి, పీసీ 3575 వై. సురేష్, హెడ్ కానిస్టేబుల్ 350 రామరాజు చీరాల రూరల్.


## నిరంతరాయంగా ప్రజా దర్బార్ కార్యక్రమం తో ప్రజల మధ్యలోనే మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు

**ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన అర్జీలు అక్కడికక్కడే పరిష్కారం**



**రాయచోటి ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** శుక్రవారం రోజు సాయంత్రం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి , వాటికి సంబంధించిన అధికారులకు ప్రజలకు సకాలంలో సమస్యలను తొందరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి పుష్పగుచ్ఛంతో సత్కరించి సన్మానించారు..

## ప్రోటోకాల్ పాటించలేని పంచా యితీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి సర్పంచ్ గంగాభవాని





**తాళ్లపూడి, ఆగస్టు1, ప్రజాజ్యోతి న్యూస్** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూ రునియోజకవర్గంతాళ్లపూడి మండలం తిరుగుడుమెట్ట గ్రామంలో కొత్తగా మంజూరైన పింఛన్లను తెలుగు దేశంపార్టీ నాయకులతో పంచాయతీ కార్యదర్శి కలిసి గ్రామ పంచా యతీ కార్యాల యంలో పెన్షన్లు పంచడం సరికాదు అని గ్రామ సర్పంచ్ వల్లభ శెట్టి గంగాభ వాని ఆరోపించారు. తెలుగుదే శం పార్టీ అధికారంలో గ్రామ సర్పంచ్ వైకాపా కావడంతో కనీసం ప్రోటోకాల్ పాటించ లేదని సెక్రెటరీ పై ఆరోపణ చేశారు. గ్రామంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న తరుణంలో గ్రామ సర్పంచ్ కు తెలియ జేయాలనే రూల్స్ కూడా తెలియవా అని ప్రోటోకాల్ పాటించని సెక్రటరీ పై ఉన్నతా ధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు



## పింఛన్ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ పాల్గొన్నారు..



**గోపవరం ఆగస్టు 1 ( ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ లోని దూదేకుల వీధి సచివాలయం పరిధిలో పెన్షన్ కార్యక్రమంలో ఉదయాన్నే బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి గారు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క పింఛన్ దారునికి పింఛన్ అందాలని . ఎటువంటి ఇబ్బంది కలగకుండా సరైన సమయానికి నిర్లక్ష్యం వహించకుండా సచివాలయం సిబ్బంది పింఛన్ అందించాలని. ఆయన కోరారు. ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్ దారులకు ఇబ్బంది కలగకుండా ప్రతి ఒక్కరికి అనుకూలంగా పింఛన్ పంపిణీ కార్యక్రమం. చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు

# జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేకాతర్

**పెద్ద చెరువు కబ్జాపై పట్టించుకోని అధికారులు**
**ప్రభుత్వ పాఠశాల స్థలం ఆక్రమించినా చర్యలు శూన్యం**
**వీధి రస్తాకు అడ్డంగా గోడ కట్టినా పట్టించుకోని రెవెన్యూ అధికారులు**
**ఆక్రమణ దారులను వెంటబెట్టుకొని విచారణకు వచ్చిన రెవెన్యూ అధికారులు**

**సుండుపల్లె ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట నియోజకవర్గం టి సుండుపల్లె మండలం చిన్న గొల్లపల్లె గ్రామపంచాయతీలోని పూజారి వాండ్లపల్లెకు సమీపంలో గల పెద్ద చెరువును ఆక్రమించడంతో పాటు అందులో అక్రమంగా బోరు వేసి చెరువు స్థలాన్ని చదును చేసి పంటలు సాగు చేస్తున్నా రెవెన్యూ అధికారులు ఆక్రమణదారులకే కొమ్ముకాస్తున్నారని అదే గ్రామానికి చెందిన పూజారి పెద్ద సుబ్బరాయుడు కుమారుడు రామాంజలు,పూజారి చిన్న సుబ్బరాయుడు కుమారుడు శ్రీనివాసులు 15 రోజులకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ కు ఫిర్యాదు చేసినప్పటికీ కలెక్టర్ ఆదేశాలను సైతం ఇరిగేషన్ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు విద్యాశాఖ అధికారులు బేకాతర్ చేస్తూ కొంతమంది ఆక్రమణదారులనే వెంటబెట్టుకొని విచారణకు వెళ్లడం విచిత్రంగా ఉంది.వివరాల్లోకి వెళితే టి.సుండుపల్లి మండలంలోని చిన్నగొల్లపల్లె గ్రామం పూజారి వాండ్లపల్లి కు సమీపంలో గల పెద్ద చెరువు కింద సుమారు 200 ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది.ఒకసారి చెరువు నిండితే ఆయకట్టదారులు రెండు పర్యాయాలు పంటలు సాగు చేసుకునేవారు. అయితే గత కొంతకాలంగా చెరువు ఆక్రమణకు గురవుతోందని మూడు దపాలుగా జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు.అయితే పూజారి వాండ్లపల్లెకు చెందిన ముద్దం సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు చెరువు స్థలాన్ని సుమారు ఎకరాకు పైగా ఆక్రమించి చెరువులోనే అక్రమంగా బోరు వేసి దర్జాగా పంటలు సాగు చేసుకుంటున్నా ఇటు ఇరిగేషన్ అధికారులు గానీ,అటు రెవెన్యూ అధికారులు గానీ పట్టించుకున్న పాపాన పోలేదు.వీరికి తోడు చెరువు చుట్టుపక్కల పలువురు ఆక్రమణదారులు చెరువు స్థలాన్ని ఆక్రమించడంతో చెరువు నీటి స్టోరేజీ తగ్గిపోయి పూర్తిస్థాయి ఆయికట్టుకు నీరు అందడం లేదని కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదులో వివరించారు.అంతేగాక పూజారివాండ్లపల్లెకు చెందిన ముద్ధం సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు గ్రామానికి పక్కనే ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలాన్ని సైతం ఆక్రమించి మామిడి చెట్లు,టెంకాయ చెట్లు నాటి పంటలు సాగు చేస్తుండడంతో పిల్లలకు ఆటస్థలం లేక అల్లాడుతున్నారని ఫిర్యాదులో తెలిపారు.ఈ విషయంపైన విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోకపోగా ఆక్రమణదారులకు కొమ్ముకాస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు .దీనికి తోడు గ్రామంలో తాతల కాలం నుండి ఎద్దుల బండ్లు,మనుషులు నడిచే వీధి రస్తాను సైతం ముద్ధం సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు ఆక్రమించి దారికి రెండు వైపులా అడ్డంగా గోడలు కట్టి దారి లేకుండా చేసినప్పటికీ రెవెన్యూ అధికారులు వారు ఇచ్చే ముడుపులకు ఆశపడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు.ఆక్రమణలను తొలగించాల్సిన రెవెన్యూ అధికారులు,విద్యాశాఖ అధికారులు వాటిని పక్కన పెట్టేసి ఆక్రమణదారులు అండగా నిలుస్తూ పట్టా స్థలంలో దారి ఇవ్వాలంటూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని పూజారి రామాంజలు,పూజారి శ్రీనివాసులు మూడు పర్యాయాలుగా జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో వివరించారు.కావున జిల్లా ఉన్నతాధికారులు ముద్దం సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు చేస్తున్న ఆక్రమణలపైన, దౌర్జన్యాలపైన వారికి అండగా నిలుస్తున్న అధికారులపైన విచారణ చేపట్టి పెద్ద చెరువు ఆక్రమణలను,ప్రభుత్వ ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలం ఆక్రమణలను,వీధి రస్తా ఆక్రమణలు తొలగించి గ్రామస్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు. అయితే ఫిర్యాదుకు స్పందించిన జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ పాఠశాల స్థలం ఆక్రమణ వీధుల ఆక్రమణ విషయంపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులతో పాటు సుండుపల్లి మండల రెవెన్యూ అధికారులకు విద్యాశాఖ అధికారులకు ఆదేశించినప్పటికీ జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం ఆ అధికారులు లెక్కచేయడం లేదు.

# వైభవంగా సంతోషి మాత ఆలయ 40 వ వార్షికోత్సవం



- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కోలాట బృందం
- రెండవ శుక్రవారం కావడంతో ఆలయానికి పోటెత్తిన భక్తులు
- అమ్మవారికి వేకువజాము నుండి ప్రత్యేక పూజలు,అభిషేకాలు





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్** పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న సంతోషి మాత ఆలయ 40 వ వార్షికోత్సవం వేడుకలు శుక్రవారం నాడు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ ఉమారామాలింగేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి శేఖర్ శర్మ వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు,అభిషేకాలు ,కుంకుమపూజలు ,అష్టోత్తర శతనామార్చన కుంకుమ పూజలు నిర్వహించారు . వార్షికోత్సవం తో పాటు శ్రావణమాసం పురస్కరించుకుని రెండవ శుక్రవారం కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వేకువజామున నుండి మహిళలు ఆలయం వద్ద బారులు తీరారు. భక్తుల తాకిడితో ఆలయంలో శ్రావణ మాస శోభ నెలకొంది. కుంకుమ పూజలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సంతోషి మాతను దర్శించుకున్నారు. వీటితో పాటు మండల కేంద్రంలో ఉన్న పలు ఆలయాలకు భక్తులు పోటెత్తారు. అనంతరం ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం వద్ద చిన్నారులచే కోలాటం నిర్వహించారు. విజయనగరం జిల్లా సాతాం వలస గ్రామానికి చెందిన కోలాటం టీచర్ బొత్స అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి దిశగా ముందడుగు

**ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలో ఏపీకి అధిక ప్రాధాన్యత: అన్నం సతీష్**



**బాపట్ల ఆగస్టు 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బీజేపీ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ప్రధాని నరేంద్ర మోదీ భారీ నిధులు కేటాయించి రాష్ట్రానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం బాపట్లలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, యువ నాయకుడు పివిఎన్ మాధవ్‌ను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక చేయడం శుభపరిణామంగా అభివర్ణిస్తూ, ఆయన నాయకత్వంలో పార్టీకి నూతన దిశ, ఉత్తేజం లభిస్తోందన్నారు. సారథ్యం కార్యక్రమం ద్వారా మాధవ్ ప్రజల మధ్యకి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుంటూ, పార్టీ మద్దతును బలోపేతం చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ నెల 6వ తేదీన రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ బాపట్ల జిల్లాకు వస్తున్న సందర్భంగా సైనికుల కుటుంబాలను, ప్రముఖుల కుటుంబాలను పరామర్శించనున్నారని ఎమ్మెల్సీ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. భారతదేశాన్ని మూడు సార్లు కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అగ్రరాజ్యాల సరసన నిలబెట్టిన నేత నరేంద్ర మోదీ మాత్రమే దేశాభివృద్ధికి మార్గదర్శకుడని, ప్రజలందరూ బీజేపీలో చేరి దేశ హితానికి తోడ్పడాలని తెలిపారు . కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి కేంద్రం నుంచి భారీ స్థాయిలో సహాయ సహకారాలు లభించాయని, ఇది అభివృద్ధికి నిదర్శనమని తెలియజేశారు .ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బంగారు బాబు, ఇస్క సునీల్, మాజీ జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, కొ్ట్ర రామకృష్ణ, జగన్నాథ శాస్త్రి, కాట్రగడ్డ శ్రీనివాసరావు, మణి యాదవ్, కొండారెడ్డి అనిల్, బాబు నాగేంద్ర, తిలక్, బి.కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మడితాటి మధుసూదన్ రెడ్డిని పరామర్శించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** రాయచోటి పట్టణం ఎస్ కాలని లో నివాసం ఉండే కీర్తిశేషులు టిడిపి నాయకులు,మాజీ ఎంపీపీ మడితాటి రాజారెడ్డి కుమారుడు డాక్టర్ మడితాటి మధుసూదన్ రెడ్డి ఇటీవలే అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని వారి నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారిని పరామర్శించడం జరిగింది.అదే నేపథ్యంలో వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.వారి ఆరోగ్యం కుదుట పడి త్వరలోనే జనస్రవంతిలోకి రావాలని ఆకాక్షించారు.వారి వెంట టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ వెంకట్రామి రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,ఆంజనేయులు రెడ్డి, రెడ్డి శేఖర్ రెడ్డి లు కలరు.



## కోచింగ్ లేకుండా కానిస్టేబుల్ గా ఉద్యోగం సంపాదించిన హెడ్ కానిస్టేబుల్ కుమారుడు

**తను పనిచేసే శాఖలో కుమారుడు ఎంపిక పట్ల తండ్రి కళ్ళల్లో అవధులు లేని ఆనందం**




**తాళ్లపూడి, ఆగస్టు1, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి పోలీస్ స్టేషన్ లో రైటర్ గా పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ కంకిపాటి ముద్ధె తనయుడు కానిస్టేబుల్ గా ఎంపికైనట్లుతెలిపారు.శుక్రవారంవిడుదలైన పోలీస్ రిక్రూ ట్మెంట్ ఫలితాల్లో తన కుమారుడు అభిషిక్త్ సెలెక్ట్ అయిన ట్లు తండ్రి ముద్ధె తెలిపారు. అభిషిక్త్ కొవ్వూరు ఏబీఎన్ కాలేజీలో బీఎస్సీ చదివి, హోట ల్ మానేజ్మెంట్ చేశారని ఏ కోచింగ్ లేకుండా స్వయం కృషితో కొవ్వూరు లైబ్రరీ లో చదివి తండ్రి చెప్పిన సూచన లు పాటిస్తూ పరీక్షకు హాజరై ప్రతిభ కనబరిచి ఉద్యోగం సంపాదించినట్లు తెలిపారు. కుమారుడు ఎంపిక పట్ల తండ్రి ఆనందానికి అవధులు లేవు ఈ సందర్భంగా తాళ్లపూడి స్టేషన్ లో విధులు నిర్వహిస్తు న్న ఉద్యోగి కుమారుడు కానిస్టేబుల్ ఉద్యోగంలో నియామకం కావడం చేత తాళ్లపూడి ఎస్సై. టి.రామ కృష్ణ, మరియు తోటి సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## సంచలనాత్మక సైబర్ కేసు ఛేదించిన బాపట్ల జిల్లా పోలీసులు

**అధికారిక వెబ్‌సైట్‌ను పోలిన నకిలీ వెబ్‌సైట్ లను రూపొందించిన నేరగాళ్ళు**
**రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్**
**దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో మొత్తం 127 ఫిర్యాదులు**
**సుమారు రూ.50 లక్షలు కొల్లగొట్టిన నిందితులు**
**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి**




**బాపట్ల ఆగస్టు 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సంచలనాత్మకమైన సైబర్ కేసును బాపట్ల జిల్లా పోలీసులు ఛేదించారు. పర్యాటక ప్రాంతాలు, దేవస్థానాల పేరుతో అధికారిక వెబ్‌సైట్‌ను పోలిన నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి పర్యాటకులను మోసం చేస్తున్న సైబర్ నేరస్థుల ముఠాను బాపట్ల జిల్లా పోలీసులు రాజస్థాన్ రాష్టంలో అరెస్ట్ చేసినారు. నిందితుల అరెస్ట్ కు సంబందించిన వివరాలను జిల్లా ఎస్పీ తుషార్ డూడి శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. హరిత బీచ్ రిసార్ట్స్ అనే నకిలీ వెబ్‌సైట్ ద్వారా పర్యాటకులను మోసం చేస్తున్నట్టు బాపట్ల సూర్యలంక హరిత రిసార్ట్స్ మేనేజర్ జి. అశోక్ చేసిన పిర్యాదు మేరకు జూన్ 16, 2024న బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చెయ్యడం జరిగిందన్నారు. సంచలనాత్మకమైన కేసును ఛేదించేందుకు రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఒక బృందంలో బాపట్ల రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ ఉన్నారాని, మరొక బృందానికి ఐటీ కోర్ టీం ఎస్సై నయాబ్ రసూల్ నాయకత్వం వహించారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న పలు పర్యాటక, దేవస్థానాల పేరుతో సైబర్ ముఠా నకిలీ వెబ్‌సైట్లు రూపొందించి ప్రజలను మోసం చేస్తునట్లు గుర్తించడం జరిగిందన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్ పోర్టల్, సమన్వయా పోర్టల్ల సహాయంతో వారి బ్యాంకు వివరాలు పరిశీలించగా, మొత్తం 127 సైబర్ క్రైమ్ ఫిర్యాదులు దాఖలయ్యాయని, మొత్తం రూ.46 లక్షల వరకు మోసం చేశారని తెలిపారు. సాంకేతి పరిజ్ఞాన్ని వినియోగించుకొని నిందితులు రాజస్థాన్ రాష్ట్రంలో ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. రాజస్థాన్‌లోని దిగ్ జిల్లాలోని సహసన్ ప్రాంతానికి వెళ్లిన ప్రత్యేక బృందం జూలై 23, 2025, సాయంత్రం 7:30 గంటలకు పరంజీత్ (20), బిట్టు (21) అను నిందితులను అరెస్టు చేశారన్నారు. పరంజీత్ వద్ద నుండి ఒప్పో 27 పి ఆర్ ఓ 5 మొబైల్ ఫోన్ రెండు సిమ్ కార్డులతో స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అనంతరం వారిని కామన్ నందు ఏసీ,జె,యం – కోర్ట్ లో హాజరు పరిచి ట్రాన్సిట్ రిమాండ్ ద్వారా స్థానిక జైలుకు తరలించడం జరిగిందన్నారు. నిందితులను ఆగస్టు 1, 2 తేదీల్లో పోలీసు కస్టడీలోకి తీసుకుని విచారణ చేయనున్నామన్నారు. వీరు హరిత రిసార్ట్స్ పేరుతో 49, తిరుమల, శ్రీశైలం, త్రయంబకేశ్వర్ దేవస్థానాల పేరుతొ 11, మేరు మహాదేవ్ రిసార్ట్ పేరుతో 2, ఇతర హోటల్ గదుల బుకింగ్‌ల మోసాల పై 12, ఓఎల్ఎక్స్, స్కామ్‌లు, ఫేక్ ఐడెంటిటీలు, యూపీఐ, మోసాలు తదితర ఇతర ఆన్‌లైన్ మోసాలకు సంబంధించి 52 మొత్తం 127 పిర్యాదులు నమోదయ్యాయి అన్నారు. దేశంలోని 18 రాష్టాల నుంచి ఈ పిర్యాదులు నమోదయ్యాయని తెలిపారు. నకిలీ వెబ్‌సైట్లు, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని, ఆన్‌లైన్‌లో బుకింగ్‌లు చేసే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు జిల్లా ఎస్పీ సూచించారు. సైబర్ మోసాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు పోలీస్ శాఖ ద్వారా నిర్వహించబడుతున్నాయని, సైబర్ మోసాలకు గురైన వారు టోల్ ఫ్రీ నంబర్ 1930 లేదా లో ఫిర్యాదు చెయ్యాలని ఎస్పీ తెలిపారు. అత్యంత క్లిష్టమైన కేసును చాకచక్యంగా ఛేదించిన బాపట్ల రూరల్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు, ఆర్ఐ టి.శ్రీకాంత్, ఐటి కోర్ ఎస్ఐ నాయబ్ రసూల్ ఇతర పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు ప్రోత్సాహకాలు, ప్రశంసా పత్రాలు అందజేసినారు.

## కూటమి ప్రభుత్వంలో పేదల జీవితాలు వెలుగులు

**పేదలకు భరోసా ఇస్తున్న ఎన్టీఆర్ పెన్షన్ నల్లగుట్టపల్లి సుద్ద మల్ల గ్రామంలో పెన్షన్ పంచుతున్న గంప సుబ్బరాయుడు వెంకటరామిరెడ్డి**




**రామాపురం ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అదేశాల మేరకు రాయచోటి నియోజకవర్గం, నల్లగుట్టపల్లి గ్రామం నందు కూటమి నాయకులు కొత్తగా ఎంపికైన వితంతు పెన్షన్ కార్యక్రమం లో పాల్గొని ఎంపికైన వారికి పెన్షన్ అందిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కన్వీనర్ గంప సుబ్బరాయుడు డీలర్ గంప వెంకటరమణ ఐటీడీపీ గ్రామద్యక్షుడు దేవపట్ల శివ, తిరుపతి ఆది నారాయణ గంప చిన్న సుబ్బరాయుడు తురక సురేష్, కదిరి రామానుజులు సచివాలయసిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఆలాగే సుద్దమల్ల గ్రామం నందు టీడీపీ నాయకులు 43 వ బూత్ కన్వీనర్ వెంకట్రామి రెడ్డి గారు కొత్తగా ఎంపికైన వితంతు పెన్షన్ కార్యక్రమం లో పాల్గొని ఎంపికైన వారికి పెన్షన్ అందిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రసాదరెడ్డి, సచివాలయసిబ్బంది,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో వెల్లువిరుస్తున్న సంక్షేమం

- ప్రజల అవసరాలను గుర్తించి వారి కష్టాలను తీర్చే దిశగా సుపరిపాలన
- ప్రతీ ఒక్క అంశంపై ప్రత్యేక శ్రద్ధ
- వితంతువుల ఫించన్లకు న్యాయం చేసిన కూటమి ప్రభుత్వం
- విజయనగరం పార్లమెంట్ బీసీ కమిటీ అధికార ప్రతినిధి కంచరాన సూరన్న నాయుడు

**జి సిగడాం,ప్రజా జ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో సంక్షేమం వెల్లువిరిస్తుందని విజయనగరం పార్లమెంట్ బీసీ కమిటీ అధికార ప్రతినిధి ,మాజీ సర్పంచ్ కంచరాన సూరన్న నాయుడు అన్నారు. జి సిగడాం మండలం దవలపేట గ్రామంలో తన నివాసం వద్ద పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టక ఫించన్లలో తెచ్చిన నూతన మార్పుకు అనుగుణంగా ఒకటవ తేదీ నాటికి లబ్ధిదారుల గడప వద్దకే పెంచిన ఫించన్లు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత జగన్మోహన్ రెడ్డి హయాంలో పెన్షన్ దారులకు పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. భర్త చనిపోయిన వితంతువులకు స్పౌజ్ కోటాలో పెన్షన్ మంజూరు చేయకుండా ఆ డబ్బులని పక్క త్రోవ పట్టించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగనే స్పౌజ్ కోటాలో వితంతువులకు ఫించన్ అందజేసి వారికి భరోసా కల్పించిందన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష ఇరవై ఐదు వేల వితంతు ఫించన్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తూ ప్రజల అవసరాలను గుర్తిస్తుందన్నారు. వారి అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను వర్తింప జేస్తూ ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం పై ప్రజల్లో వచ్చిన అభిమానాన్ని ఓర్వలేక వైసిపి నేతలు గ్రామంలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఎన్ని కుయుక్తులు పన్నిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం



చేశారు.

# మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్












- కొత్తగా 1.09 లక్షల స్పౌజ్ పింఛన్లకు రూ.520 కోట్లు
- త్వరలో కడప స్టీల్‌ప్లాంట్ పనులు చేపడతాం...2029 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తాం
- ఘరానా మోసగాడు జగన్
- మహిళను బూతులు తిడితే మందలించాల్సింది పోయి ఇంకా తిట్టమని ప్రోత్సహిస్తున్నాడు
- చెడగొట్టడానికి, పడగొట్టడానికే వైసీపీ ఉంది
- సొంత టీవీ, పత్రికలో తప్పుడు ప్రచారాలు
- -జమ్మలమడుగు ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన సీఎం
- ప్రజావేదికకు ఆటోలో వెళ్లిన చంద్రబాబు

**జమ్మలమడుగు, ఆగస్టు 1 (ప్రజా జ్యోతి)** చేనేతలకు చేయూతనిచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు నిర్ణయాన్ని వెల్లడించారు. శుక్రవారం కడప జిల్లా జమ్మలమడుగులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో సీఎం ఈ ప్రకటన చేశారు. పవర్ లూమ్స్ ఉన్నవారికి 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్ ఉన్నవారికి 200 యూనిట్ల మేర విద్యుత్‌ను ఉచితంగా అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈనెల 7వ తేదీన అంతర్జాతీయ చేనేత దినోత్సవం రోజు నుంచి ఈ పథకం అమల్లోకి రానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించడంతో పాటు పెట్టుబడుల కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తన సింగపూర్ పర్యటన విశేషాలను చెప్పారు. ఇదే సమయంలో వైసీపీ విధానాలను ఎండగట్టారు. చంద్రబాబు మాట్లాడుతూ... "రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు, రాష్ట్ర బ్రాండ్ పెంచేందుకు సింగపూర్ వెళ్లొచ్చాను. నేను ఎక్కడ ఉన్నా ఒకటో తేదీన పేదల సేవలో పాల్గొనేలా చూసుకుంటున్నాను. అవసరమైతే నా కార్యక్రమాలు వాయిదా వేసుకుంటాను. ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏదో మొక్కుబడిగా కాకుండా ఒక బాధ్యతగా చేస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి రూ.33 వేలకోట్లు వెచ్చిస్తున్నాం. దేశవ్యాప్తంగా పెన్షన్ల కోసం ఇంతపెద్ద మొత్తంలో ఖర్చు చేసేది ఏపీనే. మన రాష్ట్రం తర్వాత తెలంగాణ రూ. 8,170 కోట్లు, కేరళ రూ. 7,295 కోట్లు, హర్యానా రూ.7,194 కోట్లు, వెస్ట్ బెంగాల్, 5,460 కోట్లు, రాజస్థాన్, రూ.5,160 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నారు. 1,08,499 మందికి కొత్తగా వితంతు పెన్షన్లు ఇచ్చేందుకు రూ.43.40 కోట్లు విడుదల చేశాం. రెండు నెలల పాటు పింఛన్లు తీసుకోకపోయినా మూడు నెలలో కలిపి ఒకేసారి ఇస్తున్నాం. ఆస్పత్రుల్లో ఉన్న 14,703 మందికి, వృద్ధాశ్రమాల్లో ఉన్న 20,587 మందికి, ఒక సచివాలయ పరిధి నుంచి మరో సచివాలయ పరిధికి వెళ్లిన 31,496 మందికి, హాస్టళ్లలో ఉంటున్న దివ్యాంగ విద్యార్థులకు 3,683 మందికి ఇస్తున్నాం. ఇవి కాకుండా ఈ నెల నుంచి కొత్తగా 1.09 లక్షల మందికి స్పౌజ్ ఫించన్లు అందిస్తున్నాం. దీనికోసం రూ.520 కోట్లు ఖర్చు పెడుతున్నాం' అని సీఎం వివరించారు.

### చెడగొట్టడం తేలిక..నిలబెట్టడమే కష్టం

'దేన్నైనా చెడగొట్టడం, పడగొట్టడం చాలా తేలిక...నిలబెట్టడమే చాలా కష్టం. విధ్వంసం చేయడం నిమిషం పని. గత ఐదేళ్లు అదే జరిగింది. కేంద్రం ప్రాయోజిత పథకాలు నిలిపేశారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. మే నెలలో జరిగిన మహానాడు వేదికగా కడప స్టీల్ ప్లాంట్ పనులు మొదలు పెడతామని చెప్పాం. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు జిందాల్ సంస్థ ముందుకొచ్చింది. రూ.4,500 కోట్లతో తొలి దశ, రూ.11,850 కోట్లతో రెండో దశ పనులు చేపడుతుంది. 2029 కల్లా ఉత్పత్తి ప్రారంభిస్తుంది. ఈ ప్రాజెక్టు వస్తే జమ్మలమడుగుతో పాటు పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాం. సాస్కి పథకం కింద రూ.80 కోట్లతో కేంద్ర పర్యాటకశాఖ పనులు చేపడుతోంది. అందమైన లోయలున్న గండికోటను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతాం. 100 అడుగుల ఎత్తులో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం ఏర్పాటు చేస్తాం. ఓవైపు గండికోట, మరోవైపు ఒంటిమిట్ట మధ్యలో కడప దుర్గా...ఈ మూడింటిని అనుసంధానం చేస్తే పర్యాటకంగా సీమ అభివృద్ధి చెందుతుంది' అని సీఎం వివరించారు.

### నాలుగు ఉమ్మడి జిల్లాలకు సాగునీరు

రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటున్నాం. నాడు హంద్రీనీవా, గాలేరి నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. తెలుగుగంగ ద్వారా సీమకు నీళ్లిచ్చాకే చెన్నైకి వెళతాయని చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్. హంద్రీనీవా పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందించే ఈ ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాం. హంద్రీనీవా ప్రాజెక్టుకు ఒక్క ఏడాదినే రూ.3,890 కోట్లు ఖర్చు చేశాం. జూలైలోనే మల్యాల ఎత్తిపోతల నుంచి సీమ జిల్లాలకు నీరు విడుదల చేశాం. ఫేజ్ 2 పనులు త్వరలో పూర్తిచేసి కడప జిల్లాలో 37,500 ఎకరాలకు సాగునీరు అందిస్తాం. గండికోట ప్రాజెక్టు ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తి చేశాను.' అని ముఖ్యమంత్రి అన్నారు.

### జగన్ ఘరానా మోసగాడు

'వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘరానా మోసగాడు. సొంత పత్రిక, టీవీని అడ్డంపెట్టుకుని తప్పుడు ప్రచారాలతో ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. సాక్షి మీడియాను అనుసరిస్తే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్టే. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడిన మందలించాల్సిందిపోయి...ఇంకా నోటికొచ్చినట్టు మాట్లాడాలని ప్రోత్సహించడాన్ని ఏమనాలి.? పార్టీ అధినేతగా ఉన్న వ్యక్తి తన పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలను క్రమశిక్షణలో ఉంచాలి. వైసీపీ వాళ్లు దుష్ప్రచారం చేస్తుంటారు. ఆనాడు వివేకానందరెడ్డికి గుండెపోటు అని సాక్షిలో వేశారు. తర్వాత గొడ్డలిపోటు అని తేలింది. నా చేతిలో కత్తిపెట్టి నేను చంపించానని రాశారు. బంగారుపాళ్యం పర్యటన దృశ్యాలను నెల్లూరు పర్యటన దృశ్యాలతో కలిపి భారీగా జనం వచ్చినట్లు చూపించారు. జిమ్మిక్కులతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు. ప్రజలను మభ్య పెట్టి, మోసం చేసి అసౌర్యం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోం' అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

### సీమ పారిశ్రామికాభివృద్ధికి రోడ్ మ్యాప్

'పారిశ్రామికంగా సీమ అభివృద్ధి కోసం పూర్తిస్థాయి రోడ్ మ్యాప్ తయారుచేశాం. సాగుకు ప్రాధాన్యం ఇస్తూనే పరిశ్రమల రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. ఆటోమొబైల్, స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్, డ్రోన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ఈ ప్రాంతంలో నెలకొల్పేలా అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఓర్వకల్లు-లేపాక్షి మధ్య ఎలక్ట్రానిక్, డిఫెన్స్, ఏరో స్పేస్ పరిశ్రమలను తెస్తాం. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్‌ల కోసం రూ.5,000 కోట్లు ఖర్చు చేస్తున్నాం. కర్నూలు, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ వస్తే దేశానికి కావాల్సిన డ్రోన్స్ అన్నీ ఇక్కడే తయారవుతాయి. ఆర్ అండ్ బీ రోడ్లన్నీ బాగుచేస్తాం. కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ మాత్రమే కాకుండా రూ.43,604 కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. గ్రీన్ ఎనర్జీలో రూ.44 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం రూ.12,441 కోట్లకు పైగా ఖర్చు చేయగా గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. అవుకు, జీడిపల్లి, మారాల, చెర్లోపల్లి, గండికోట, బ్రహ్మంసాగర్, మైలవరం ప్రాజెక్టులు పూర్తి చేసింది టీడీపీనే. సముద్రంలోకి పోయే నీటిని మనం వాడుకుంటే ఏపీ, తెలంగాణలో కరువు ఉండదు. అదృష్టవశాత్తు రాష్ట్రంలో రిజర్వాయర్లు ఉన్నాయి. వాటిలో నీరు నిల్వ పెట్టుకుంటే సాగుకు ఇబ్బంది ఉండదు. సీమను హార్టికల్చర్ హబ్ గా తయారుచేసే కార్యక్రమానికి టీడీపీనే శ్రీకారం చుట్టింది. దీని వల్ల రైతుల ఆదాయం పెరుగుతోంది' అని సీఎం తెలిపారు.

### రేపే అన్నదాత సుఖీభవ

'2024 ఎన్నికల్లో ప్రజలు అద్భుత విజయం అందించారు. సుపరిపాలనలో తొలిఅడుగు వేశాం. కేంద్ర సాయంతో కలిపి ఒక్కో రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని చెప్పాం. చెప్పినట్టే రేపు అన్నదాత సుఖీభవ కింద రైతులందరికీ డబ్బు జమ చేస్తాం. కేంద్రం ఇచ్చే రూ.2 వేలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కో రైతుకు రూ.5 వేలు చొప్పున బ్యాంకు ఖాతాలో జమ చేస్తాం. గత ప్రభుత్వం రూ.12,500 ఇస్తామని రూ.7,500 ఇచ్చింది. మన ప్రభుత్వం దాన్ని రూ. 14,000 వేలకు పెంచింది. ఏది రైతు ప్రభుత్వమో, ఏది రైతు వ్యతిరేక ప్రభుత్వమో ప్రజలే నిర్ణయించుకోవాలి. అలాగే 90 శాతం సబ్సీడీతో డ్రిప్ ఇరిగేషన్ ఇస్తే గత ఐదేళ్లలో దాన్ని నిలిపేశారు. ఈనెల 15వ తేదీ నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం' అని సీఎం ప్రకటించారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో 12 చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ కోసం రూ.30 కోట్లు విడుదల చేస్తాం. జమ్మలమడుగు, ఎర్రగుంట్ల మున్సిపాలిటీల అభివృద్ధికి రూ.30 కోట్లు మంజూరు చేస్తాం. గండికోట రిజర్వాయర్ ముంపు బాధితులను ఆదుకుంటాం' అని భరోసా ఇచ్చారు.

### లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన సీఎం

జమ్మలమడుగు మండలం, గూడెంచెరువు గ్రామంలో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సీఎం ప్రజావేదిక కార్యక్రమానికి హాజరయ్యే ముందు పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. ఉల్సాల అలివేలమ్మ అనే లబ్ధిదారు ఇంటికెళ్లి వితంతు పెన్షన్ అందించారు. కాసేపు వారితో ముచ్చటించారు. అలివేలమ్మ ఇంట్లో ఉన్న చేనేత మగ్గాన్ని పరిశీలించారు. ఆమెకు పింఛను అందజేసి ఇంటినుంచి బయటకు వస్తున్న సమయంలో పక్షవాతంతో బాధపడుతున్న వెలిగండ్ల మునీంద్ర తనకు పింఛను మంజూరు చేయాలని అభ్యర్థించారు. అతని పరిస్థితిని చూసిన సీఎం చంద్రబాబు తక్షణమే మునీంద్రకు పింఛను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అనంతరం అక్కడి నుంచి ఆటోడ్రైవర్ జగదీష్ ఆటోలో ప్రజావేదికకు చేరుకున్నారు.

## బొప్పాయి పంట రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రైల్వే కోడూరు ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** బొప్పాయి పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రైతులు, దళారీ వ్యవస్థ, వ్యాపారస్తులతో సమన్వయం చేసి రైతుకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రైతులతో అన్నారు. శుక్రవారం రైల్వే కోడూరు మండలం హార్టికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో బొప్పాయి రైతులు, రైతు సంఘాలు, ట్రేడర్స్ వ్యాపారస్తులతో ధరలపై నిర్వహించిన అవగాహనా సదస్సు కార్యక్రమంలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కుడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ త్వరగా దెబ్బతినే బొప్పాయి పంటకు రైతులు, దళారీ వ్యవస్థ, వ్యాపారస్తులతో సమన్వయం చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దళారీ వ్యవస్థ రైతులను మోసం చేస్తున్నట్లు, తూకాల్లో తేడాలు ఉన్నట్లు పలువురు అభిప్రాయాలు వ్యక్తపరిచారని వాటన్నింటినీ బేరీజు వేసుకుని రైతుకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఇదే జిల్లాలో పీలేరులో ఒక రేటు, మదనపల్లిలో మరో రేటు ఉందని దళారులందరూ సిండికేట్ వేసి ఈ ప్రాంతంలో ధరలు తగ్గించారనే ఆరోపణల నేపథ్యంలో పూర్తిస్థాయిలో విచారించి రైతులకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మామిడి టెక్నిక్ తరహాలో బొప్పాయి పంట రైతులకు నష్టం చేకూరిస్తే సంబంధిత దళారీ వ్యవస్థపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. బొప్పాయి వ్యాపారస్తులు, సేట్లు సిండికేట్‌గా ఏర్పడి ధరలు భారీగా తగ్గిస్తున్నారన్న అంశంపై పూర్తిస్థాయిలో విచారించి దళారుల మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఢిల్లీ నుంచి పంట కొనుగోలు చేసే వ్యాపారస్తులు దళారులకు కిలో 12 రూపాయలు చొప్పున చెల్లిస్తున్నామని అయితే రైతుకు ఏడు రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారన్నారు. అనధికారిక దళారులు ఉండటం, ఆ దళారులకు సబ్ దళారులు ఉండడం, రవాణా, సూటులో తేడాలు, హమాలీ ఇతర ఖర్చులు తదితర కారణాలు వెల్లడైనట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు, దళారులు, కొనుగోలు చేసే వ్యాపారస్తుల బృందాలతో సమస్యలు తెలుసుకొని రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. తూకాల్లో మోసాలు జరగకుండా చూడడంతో పాటు కోడూరు చుట్టుపక్కల ప్రాంతాల్లో చెక్పోస్టులు చెక్పోస్టులు ఏర్పాటు చేయించి ఏ లారీ ఎలా వెళ్తుంది అనే విషయాలను కూడా వెలికి తీస్తామన్నారు. రైతులకు నష్టం కలిగించే వ్యవస్థపై దృష్టి సారించి ఆ మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రైతులకు వివరించారు. ప్రభుత్వం కూడా ఈ అంశంపై దృష్టి సారించిందని వచ్చే వారంలోగా బొప్పాయి పంటకు కనీస గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రైతులకు వివరించారు. మామిడి టెక్నిక్ తరహాలో రైతులను మోసం చేసే వ్యవస్థను ఎలాంటి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. బొప్పాయి పంట పక్వ దశకు రాకముందే కోతలు కోయవద్దని రైతులకు సూచించారు. ఈ సదస్సులో జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి, ఎడీలు, కోడూరు తాసిల్దారు ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

## నేను తప్పు చేయలేదు...

**హైదరాబాద్ :** తాను ఎలాంటి తప్పు చేయలేదని, త్వరలో అన్ని విషయాలను బయటపెడతానని సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత అన్నారు. ఆమెను పోలీసులు తమ కస్టడీకి తీసుకున్నారు. అంతకుముందు గాంధీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆమెను నార్త్ జోన్ డీసీపీ కార్యాలయానికి విచారణ నిమిత్తం తరలించారు. గోపాలపురం పోలీసులు ఆమెను ప్రశ్నించనున్నారు. కోర్టు ఆమెను 5 రోజుల పోలీసు కస్టడీకి అనుమతించింది.గాంధీ ఆసుపత్రి వద్ద ఆమె మాట్లాడుతూ, తాను ఎలాంటి తప్పు చేయలేదని అన్నారు. ఒక ఆర్మీ వ్యక్తి తనపై తప్పుడు ఆరోపణలు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. త్వరలో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని ఆమె అన్నారు.సృష్టి సరోగసి అక్రమాల కేసులో డాక్టర్ నమ్రత ఏ1గా ఉన్నారు. సరోగసి పేరుతో ఆమె పలువురు దంపతులను మోసం చేసినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఏజెంట్ల సాయంతో అసోంకు చెందిన మహిళల నుంచి పిల్లలను కొనుగోలు చేసి తీసుకువచ్చి, ఆయా దంపతులకు వారి బిడ్డలుగా అప్పగించే వారని ఆరోపణలు వున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వీర్యం, అండాలు సేకరించి ఇతర రాష్ట్రాల్లో విక్రయించారు.

## కంటోన్మెంట్‌లో రేషన్ కార్డుల పంపిణీ
## పాల్గోన్న మంత్రి పొన్నం

**కంటోన్మెంట్ :** తెలంగాణ లో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ అంశంపై సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో అర్హులైన పేద ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, కలెక్టర్ హరిచందన చేతుల మీదుగా రేషన్ కార్డులను పంపిణీ చేశారు.అర్హులైన ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డులను అందచేస్తు చేయుత అందిస్తున్నట్లు వెల్లడించారు.కంటోన్మెంట్ లోని 1150 మందికి రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని అన్నారు.గత ప్రభుత్వంలో ఉప ఎన్నికలు, ఎన్నికల సమయంలోనే ప్రభుత్వ పథకాలకు ప్రాధాన్యత ఉండేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడమే మా ధ్యేయమని అన్నారు.ఆషాడ మాసంలో బోనాల పండుగ సంబరాలు జరిగితే శ్రావణమాసంలో రేషన్ కార్డుల సంబరాలు జరుగుతున్నాయన్నారు.ఎమ్మెల్యే అనర్హత పిటిషన్ అంశంపై సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని,తెలంగాణ శాసనసభ స్పీకర్ తుది నిర్ణయం తీసుకుంటారన్నారు. సారధి పోర్టల్ విషయంపై ఇప్పటివరకు ఫిర్యాదులు లేవని ప్రారంభ దశలో కొన్ని సాంకేతిక సమస్యలు ఎదురైతే వాటిని పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని తెలిపారు.

## పారమిత ఉన్నత పాఠశాలలో ఘనంగా
## ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ :** స్థానిక నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో ఈరోజు ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత సమన్వయకర్తలు స్కార్ఫ్ లు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ అనేది ప్రపంచంలోనే అతి పెద్ద సేవా సంస్థ. సమాజ సేవ కొరకు సిద్ధంగా ఉంటాము అనే నినాదంతో ప్రజలకు సేవ చేస్తుంది, కావున ప్రతీ విద్యార్థి ఈ కార్యక్రమంలో పాల్గొని 4 సంవత్సరాల శిక్షణ తీసుకుని గవర్నర్ రాష్ట్రపతి అవార్డులు పొంది క్రమశిక్షణ విలువలతో కూడిన జీవితాన్ని గడుపుతూ దేశసేవ చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com